
ANDHRA SACHITRA
VAARA PATRIKA

ఆంధ్ర సచిత్ర వారపత్రిక



24-8-6



గిర్ అటవిలో మృగరాజులు

ఫోటో— శ్రీ ఎస్. ఆర్. కె. మూర్తి (న్యూఢిల్లీ)


ఈ నేరం చేసినవారు
ఎవరో?... తెలిస్తే!
శిక్షించి ఉండేవాడిని
మేము కాంగో వాసులం
కాదని చెప్పేదెవరు?
అస్సాంలోని అల్పసంఖ్యాక వర్గాలు
అస్సాం కాంగ్రెసు
స్వతంత్ర పార్టీ

ఉత్తరాలు

...మాట ఎంతవరకు యథార్థంకాదు? మున్ముందటికి ...

ఎస్. రామారావు (విలాదు)

* * *

తెలుగు వెలుగులు శీర్షిక ఉన్నతస్థాయి నందు కొంటున్న దనడానికి నిదర్శనం—

శ్రీ శ్రీ ని గురించి వ్రాయటమే! ఆలస్యం చేసినా శ్రీ శ్రీ ని గురించి చాలా చక్కగా వ్రాశారు. వ్యాసం చదువుతున్నంతసేపు "మరో ప్రపంచం"లో ఉన్నట్లే అనిపించింది. రచయితకు ధన్యవాదాలు.

కోలేటి ఎస్. ప్రసాద్ (సోంపేట)

కథ కాని కథ

10-8-60 ఆంధ్ర సచిత్ర వారపత్రికలో

మరచిపోదువు సుమా!

పి. గణపతిశాస్త్రి

అడవి పూలకై వెడలితి మామా!
తోడుగురాల మీ కారు!
వాడవాడలా నిలిచి చూచి నా
నాడు నీ పాలుమారు!
మరచిపోదువు సుమా!
మరువకో ప్రియతమా!
తెరచి యుంచితి నిదే
చిరమీ గవాక్షమ్ము.
రాగా కుచ్చుల జరీ కొంగులో
జిగేలు మన్నవి హారాలు!
మూగవోలె కనుగొంటి నవుడు నీ
దోగ కనుల హాసాలు.
మరచి పోదువు సుమా!
మరువకో ప్రియతమా!
మరలి వచ్చిన దాక
పరికింతు నీ దారి.
తిరిగి తిరిగి వనమొల్ల హాయిగా
పరచితి నా పైట
మరచినాము తొలి వలపు దారిలో
తరలిపోవు బాట.
మరచి పోదువు సుమా!
మరువకో ప్రియతమా!
మరణమ్ములో నయిన
పరికింతు నీ దారి.

ప్రచురించబడిన "కాఫీ ఒక టీ" కథ కాని కథ చదివాను. కథ కానికథలు జరిగి ఉంటాయనుకున్నాను. కాని, ఇది సుమారు నాలుగుఏళ్ళ క్రితం 'బాల'లో చదివినట్లు బాగా జ్ఞాపకం. అది జరగలేదని, అది ఇంగ్లీషు పత్రికలో పడిందని అది చూచి వ్రాయడమైందని వ్రాయటానికి విచారిస్తున్నాను.

శాస్త్రేపు బుచ్చిబాబు (పసలపూడి)

* * *

జూన్ 1-వ తేదీ చిత్రగుప్త పత్రికలో "స్త్రీలకు మాత్రమే" అనే కార్డు కథ ప్రకటిత మయినది. ఆ కథనే కొలది మార్పులతో అగస్టు 10-వ తేదీ ఆంధ్ర సచిత్ర వారపత్రికలో కథకానికథలో ప్రకటించారు. అయితే మున్ముందుకూడా అలాంటివి ప్రచురిస్తారా!

'క్రిష్ణప్రియ' (రూర్కేలా)

కార్టూనులు

ఊమెన్‌గారి కార్టూనులు చాలా బాగుంటున్నాయి. 10-8-60 వారపత్రికలో అడుగు కార్టూన్ చాలాబాగుంది. నిజంగా ఈ రోజులలో ఎడ్యుకేషన్ ఇలా ఉందనడంలో సంశయం లేదు.

సి.హెచ్. వి. వి. సుబ్బారావు,
సి.హెచ్. కేశవరావు
(యలమంచిలి)

* * *

10-8-60 తేదీ ఆంధ్ర సచిత్రవారపత్రికలోని వ్యంగ్యచిత్రాలు చాలాబాగున్నాయి. సంపాదకులు తమ పత్రికలో "కెన్‌వార్" ప్రచురించి పాఠకలోకానికి మరింత ఉత్సాహాన్ని కల్పించారు.

కె. వి. యస్. చిరంజీవి
(నాగార్జునసాగర్)

బాపు చిత్రాలు

గడచిన రెండు సంచికలలో "బాపు" బొమ్మలు వేయలేదు.

టి. హెచ్. కృష్ణ (తోటపల్లి)

* బాపుచిత్రాలు ప్రచురించని సంచిక ఇంతవరకు వెలువరించలేదు. గమనించ మని కోరిక.

* * *

జీవనగంగ

జీవనగంగ అంతకంతకు చాలా బాగుంది. పాత్రల విభిన్న మనస్తత్వాలు రచయిత బాగా వ్రాశారు.

రచయితకు నా అభినందనలు.

కె. పార్థసారధి (సాలూరు)

పరంధామయ్య

ఆంధ్రప్రదేశ్‌లో గత ఇరువది సంవత్సరములనుంచి సంచారము చేయుచున్నను ఇంతవరకు నేనెక్కడా పరంధామయ్య పేరుగల మనిషిని ఒక్కరినైనను చూడలేదు. కాని **ఈమధ్య ఆంధ్రసచిత్రవారపత్రిక పఠి**ంచుచుండగా పరంధామ నామం సర్వోపగతమై కన్పించుచున్నది. రచయిత మహాశయుల ఊహాశక్తి తమ (స్వంత) పేర్ల తికమకలతోనే అఖరవుతోందని చింతించుచున్నాము. కథల ఇతివృత్తాలు మారకపోయినా పేర్లయిననూ మార్చిన బాగుండునని మా విశ్వాసము.

* * *

విశ్వేశ్వరపురాణ (బెంగుళూరు)

మీ(మా) వారపత్రిక చాలా బాగుంటున్నది. ముఖ్యముగా ఉత్తరాల శీర్షిక చాలా బాగుంటున్నది. పత్రిక కొన్న వెంటనే ఉత్తరాలశీర్షిక చదివితేనేగాని ఇంకో కథ చదువుటకు మనస్కరించుటలేదు. శ్రీ ఊమెన్ గారి చిత్రములు తెలుగువెలుగులు చాలా బాగుంటున్నవి. శ్రీ పకాశం మూర్తి ప్రకాశరావుగారు పాఠకులను మంచి సస్పెన్సులో పడవేస్తున్నారు. సరళ గారి నవలలు సరళముగానే ఉంటున్నవి. దినదినాభివృద్ధి చెందుచున్న మీపత్రికకు నా ఆశీస్సులు. సెలవు.

పి. జి. కె. పంతులు (సీసలి)

ఉగాది కానుక

దర్భా వెంకటరత్నంగారు రచించిన 'ఉగాదికానుక' కథలో కృష్ణఇంటిలో అదివరకే ఒకరేడియో ఉన్నట్లు ఉంది. మళ్ళీ ఉగాదికానుకగా మామగార్ని రేడియో కోరడము అసమంజసముగా ఉంది. ఇదితప్ప మిగిలిన కథ చాలా బాగుంది. రచయితకు నా ధన్యవాదాలు.

సూర్యం (కాకినాడ)

ఉత్తరాలు

10-8-60 సంచికలో [illegible]

[illegible]

ప్రజెంట్ చేయలేదని అడిగా [illegible] ఉద్యోగులు!

శ్రీ ఎ. పద్మనాభరావు (హైదరాబాద్)

ఈవారం (10-8-60) పత్రికలోని కథలలో "నరకలోకం" అత్యద్భుతంగా ఉన్నది. రచయితకు నా ధన్యవాదములు. ఈవారం [illegible] పత్రికకు నిండుగాలేదు.

ఎం. [illegible] (పాలకొల్లు) ★



ఆంధ్ర సచిత్ర వారపత్రిక

ఆంధ్ర సచిత్ర వారపత్రిక 1960 అక్టోబరు 19వ తేదీ సంచిక దీపావళి ప్రత్యేక సంచికగా వెలువడుతుంది. ఈ సంచికలో ప్రత్యేక ఆకర్షణగా కథల పోటీ నిర్వహిస్తున్నాము. రచయితల సహకారం అర్థిస్తున్నాము.

పోటీ నిబంధనలు:

1. ప్రవేశరుసుము లేదు. ఎవరు అయినా పాల్గొనవచ్చు. 2. కథ అచ్చులో ఆంధ్ర సచిత్ర వారపత్రికలో అయిదు పుటలకు మించరాదు. వ్రాత ప్రతులు ఫుల్‌స్కేప్ సైజు 10–12 కాగితాలకు మించరాదు. 3. కాగితాలకు ఒక ప్రక్కనే వ్రాయవలసి ఉన్నది. 4. ఇతివృత్తం ఏదైనా కావచ్చు. 5. కథలు పంపేవారు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయవలసి ఉన్నది. 6. బహుమతి పొందని కథలను త్రిప్పి పంపగోరువారు తగుమాత్రం పోస్టేజి వాటితోపాటు పంపవలసి ఉన్నది. 7. బహుమతి పొందని కథలలో యోగ్యమైన వాటిని ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఇతర సంచికలలో ప్రచురించగలము. 8. 1960 సెప్టెంబరు 21వ తేదీ తరువాత చేరే కథలను పరిశీలించడం జరుగదు.

మొదటి బహుమతి రు. 75లు :
రెండవ బహుమతి రు. 50లు

కథలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ సెప్టెంబరు 21, 1960.

వనితాలోకం వ్యాస రచన పోటీ

స్త్రీలకు యోగ్యమైనవిద్య ఏలాంటిది?

దీపావళి ప్రత్యేక సంచిక (1960 అక్టోబరు 19వ తేదీ) లో వనితాలోకానికి ఒక ప్రత్యేక ఆకర్షణగా 'స్త్రీలకు యోగ్యమైన విద్య ఏలాంటిది?' అన్న విషయమై వ్యాసరచన పోటీ నిర్వహిస్తున్నాము. మహిళామణుల సహకారం అర్థిస్తున్నాము.

విద్యావంతులు అయిన స్త్రీలలో అధిక సంఖ్యాకులు గార్హస్థ్య జీవనంలో అడుగుపెట్టుతున్నారు. ఆ తరువాత వారి జీవితాలకు చదువుకు లంగరు లేకుండా పోతున్నది. దీనివల్ల వారి జీవితాలలోను సామాజిక వ్యవస్థలోను వచ్చే పరిణామాలు ఏలాంటివి? అన్న దృక్కోణం నుంచి ఈ చర్చ సాగించవలసి ఉంటుంది.

పోటీ నిబంధనలు:

1. ప్రవేశరుసుము లేదు. మహిళలు మాత్రమే పాల్గొనవలెను. 2. కాగితానికి ఒక ప్రక్కనే వ్రాయవలసి ఉన్నది. 3. వ్యాసం అచ్చులో ఆంధ్ర సచిత్ర వార పత్రికలో రెండు పుటలకు మించరాదు. (వ్రాత ప్రతి ఫుల్‌స్కేప్ సైజులో నాలుగు పుటలకు మించరాదు.) 4. 1960 సెప్టెంబరు 21వ తేది తరువాత చేరే రచనలను పరిశీలించడం జరుగదు. 5. రచనలు పంపేటప్పుడు కవరు మీద 'వనితా లోకం వ్యాస రచన పోటీ'కి అని స్పష్టంగా వ్రాయవలసి ఉన్నది. 6. బహుమతి పొందని రచనలు యోగ్యమైన వాటిని ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఇతర సంచికలలో ప్రచురించ గలము. 7. రచనలు త్రిప్పి పంపగోరు వారు వాటితోపాటు తగుమాత్రం పోస్టేజి పంపవలసి ఉన్నది.

మొదటి బహుమతి రు. 60లు :
రెండవ బహుమతి రు. 40లు

రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది 1960 సెప్టెంబరు 21.



పరిష్కారం

కాశీనాథ విశ్వం

దేవుని ప్రభను తీసికొనివెళ్ళటంలోనే కలతలు రేగినాయి. మంచి విషయంలో కూడా రావాలి? అలవాటుగా ఉత్సవం జరుపుతారా గ్రామంలో. మూడు వీధులు. పెద్దవీధి తూర్పువెనుక ఒక వంక వుంది చిన్నది. ఈవంకలో ఆ వీధివాళ్లు చెత్త చెదారం, మలం విడిచేవాళ్లు. వంకనుండి నేరుగావెళ్తే మైదానంవుంటుంది. ఆ మైదానంలో ప్రభనుంచి ఎద్దుల్ని తరిమేవాళ్లు. మూడురోజులు వుత్సవం కోలాహలంగా జరిగేది. అనూచానంగా వస్తున్న ఆచారమిది. అయినా ఇక్కడ ఒక్కవిషయం చెప్పకతప్పదు. వంక అపరిశుభ్రంగా వుందని చెప్పుకున్నాం. ఇపుడు పెద్దవీధిగుండా ట్రంక్ రోడ్డుకు బండిబాట గవర్నమెంటు వాళ్లు వేయించారు. వేసిన దోవలోనే మైదానం వుంది. నేరుగా వంకగుండా పోడానికన్నా శుభ్రంగా వీధివైపు వెళ్తే? బాగుంటుంది రెడ్డి – అంటే ఆ గ్రామమునసబు వున్న పెద్దలకి చెప్పాడు. ముఖ్యంగా పెద్దవీధి మోటిరైతు రంగానాయునికి. 'రంగయ్యా వంక శుభ్రంగాలేదు. వీధిగుండా పోవాలని నావుద్దేశ్యం. నీకేమని తోస్తుంది?" అని అడిగాడు.

"అలవాటుగా వెళ్లేది వదలిపెట్టిపోడానికి వీల్లేదు వెంకట్రెడ్డీ?"

"రోడ్డుకి బాట పోతుంది. బాగా ఆలోచించు. గుల్లలో, ఇసుకలో మలంలో పోడానికన్నా ఇది చాలా బాగుంటుంది" మరలా చెప్పాడు రెడ్డి.

రంగానాయని కది నచ్చిందో లేక మంచి కైపులో వున్నాడేమొ తెలియదు ఒప్పేసుకున్నాడు. అవునవును వీధిగుండా పోనీ అంటూ జోరుగా వెళ్లిపోయాడు. రెడ్డికి సందేహమైంది. వ్యంగ్యంగా చెప్తున్నాడేమొ అనుకున్నాడు.

మర్రోజు పిలిపించి నిక్కచ్చిగా అడిగాడు. నవ్వుతూనే "సరే మీ ఇష్టం అని ఒప్పుకున్నాడు. తిరునాళ్లు వైభవంగా జరిగింది. మామూలువంక విడిచి వీధిలోనే వెళ్ళింది. రంగానాయకునికి పెద్దవీధి హావల్ అతనెట్లాచెప్తే అంతే! ఆ సంవత్సరం వుత్సవం యథాప్రకారం జరిగిపోయింది.

తర్వాత సంవత్సరం...

బండిబాటనుండి వెళ్ళనీ అని చెప్పిన రంగానాయకుడే వంకంటే వెళ్లాలని పట్టుపట్టి కూర్చున్నాడు. ఆ వీధి పంచాయతీవాళ్లూ అదే మొండిగా మాట్లాడేరు. మిగిలిన రెండువీధులవాళ్లు ఒకటయ్యారు. వీధినుండే వెళ్లాలన్నారు. వంకనుండే పోవాలన్నారు వారు.

రెడ్డికి కోప మొచ్చినా అణచుకున్నాడు.

"ఏంటయ్యా! ఆనాడు వీధంటే పోదామని నే చెప్తే సరే అన్నావే?"

"ఆ సంవత్సరం మాత్రానికి ఒప్పుకున్నాం. అంతేకాని మా తాత తండ్రుల ఆచారాన్ని వదులుకోమంటావా?"

"మలమూత్రంలో దేవుణ్ని వెళ్ళనీనా?"

"అదేమొ మాకు తెల్దు. మామూలుగా పోవాల్సిందే"

"మామూలా? ఆ సంవత్సరం బాటవెంబడి పోవాలంటే ఒప్పుకున్నావ్ కదా! లేదూ ఇందులో మాకు లాభంవుండి పొమ్మంటున్నామా? శుభ్రంగా వుండే దోవగుండా పోదామంటున్నాం. ఇందులోతప్పంటే ఎవరన్నా తప్పనండి."

"ఏం రెడ్డీ మాపై కసికొద్దీ అనేమాట లేనా ఇవి?"

"లేదు రంగయ్యా నువ్వే చెప్పు."

"ఆ పప్పులేవీ మాదగ్గర పనికిరావు. వంకలో దేవుడు పోవాల్సిందే.

రెడ్డి నిదానంగా చెప్పినా నాయకులు మాట వినకుండా తీవ్ర ధోరణిలో పోతున్నాడు. చిన్న విషయాన్ని పట్టుకుని కొండంత చేసుకుంటే బాగుంటుందా అని లేదు.

"అలా అయితే నే నడుగుతున్నా దనుకో

ఉండా విను. పోయిన సంవత్సరం మామూలుకు వ్యతిరేకంగా జరుపుకున్నాం. అది మామూలనుకుందాం."

అదంతా మా కవసరంలేదు. వంకలో పోవాల్సిందే. మా వీథి ఒప్పుకుంది. మీకేం? మా ఇష్టం."

"కోడ్డంట వెళ్ళాల్సిందే" రెడ్డివీథిలోని ఒకాయన గట్టిగా అరిచాడు.

"వంకంట పోవాల్సిందే" పెద్దవీథి పెద్దాయన గట్టిగా అన్నాడు.

"ఉత్సవం మీరే జరుపుకోండి"

"కాగు. కాదు. మీరే జరిపించండి."

"మీ వీసుల వాళేం చేస్తారో చూస్తాం"

"మీరేం చేస్తారో చూస్తాం మేం"

ఇక్కడే పార్టీ పడింది. రెడ్డిపార్టీ వాళ్ళని విడిచి పెదవీథి పార్టీ వాళ్లు వెళ్ళిపోయారు. "రండ్రా" అని రెడ్డి తనవారిని తీసికొని వచ్చేసాడు.

రెడ్డిపార్టీ, నాయకుని పార్టీ వుమ్మరమైంది.

పెద్దవీథిలో రంగానాయకుని యాజమాన్యాన పంచాయతీ జరిపించి తగవులు తీర్చుకునేవాళ్ళు.

రెడ్డివాళ్ళు ఈ రెండు వీథుల సమస్యల్ని తీర్చుకునేవాళ్ళు.

రంగానాయకుడు పార్టీ డబ్బు ఎక్కువగా వసూలుచేసి ఉత్సవం ఇంతకుముందు జరగనంతటి ఉత్సాహంగా జరిపించాడు. ఆ ఒక్క వీథే వచ్చి వెళ్ళింది ప్రభ.

అంతా సంయ్! అంటూ రెడ్డి పార్టీ దానికి ఒకటిన్నర రెట్లు పెద్ద ప్రభగా కట్టించి జిగేల్ మనిపించేటట్లు, రెండు వాయిద్యాలొకవైపు ముందు మాలపలకలతో భజనలతో దేవుణ్ని పూలతో ముంచెత్తి పట్టు వస్త్రాలు కప్పి రెండు వీథుల్లోనే బాణా సంచాలు పేల్పించి పెద్దగా జరిపించారు. ముసిముసిగా నవ్వుకున్నారు.

సంక్రాంతి సమీపించింది. ఉమ్మడిగా చేయాల్సిన తతంగం అట్టే నిలిచిపోయినయ్. ప్రత్యేకంగా జరిపిస్తున్నారు. తోరణాలు వేరు, చాకలి, మంగలి, కడకు కూలీలు కూడా వేరే. ఎంతవున్నా గ్రామం. పరస్పర సహాయం లేకపోతే సాగదు. పైర్లు నాశనమయినా సరే పౌరుషంమాత్రం గొప్పగా భావిస్తున్నారు.

రెడ్డి కొంచెం నిదానసుడు. జరగని ఎలా జరుగుతుందో అనుకుంటున్నాడు.

పశువుల్ని వారివారి వీథుల్లో వుంచే వదులుతున్నారు. ఎద్దుల వేగంలో కుస్తీలు పడ్డాయి. వాటితోపులకి మనుషులు కలియబడ్డారు. వారికీ వీరికీ దొడ్డ వాగ్యుద్ధంతో బాదయ్యింది. ఏ పుణ్యంవలననో ఆనాడు ఎవరికి దెబ్బ తగల్లేదు.

మర్రోజు కొటవరాజుల గుడివద్ద పొంగళ్లు విటలు, కొట్టుకొని ఏ దెబ్బాలేకుండా వచ్చారు. రెడ్డి పార్టీ వాళ్ళు అనుకునే వాళ్ళారు; ఏదైనా తగవ తేపారంటే చూసుకుందామని.

గ్రామంలో కూలీవాళ్ళకి గిరాకీ. పైరు చేయడానికి మనుషులు దొరకడంలేదు. ఏం చేస్తారు! బయట పల్లెల్లోంచి పిలుచుకొన్నారు. ఇరు పార్టీలవాళ్ళు ఒకర్ని మించి ఒకరున్నారు.

వర్షంపడి చెరువులు నిండినవి. తూము నుండి నీరు పూరికంతా పారించుకుంటారు. అడుసు దున్నటంలో మునిగిపోయారు అందరున్నూ.

పనివస్తే వీపుకు గుడ్డకట్టి పనిచేసే అలవాటు రెడ్డికుంది. వర్షం నీళ్లతో మడి దున్నించేశారు. వరి పూడ్చు కొవించేశారు. రెడ్డి సేద్యగాడు చిన్నసామి చెరువునుండి నీళ్ళు తిప్పుకొస్తున్నాడు. కాలువగుండా నీళ్ళు వస్తున్నాయి. వచ్చే నీళ్ళను మడికి పెట్టి నీళ్ళొస్తుందా లేదా అని ముందుకు పోయాడు. కాలువలో నీరు పూర్తిగా నిలిచిపోయింది. ఆదరాబాదరాగా చెఱువు వరకు పరిగెత్తాడు కోపంగా. తూము ఎత్తిన నీళ్లంతా నాయకుని పార్టీ వాళ్ల చేనకు తిప్పుకుని వున్నారు. నాయకుని అల్లుడు నీళ్ళు కట్టుకుని పోతున్నాడు. చిన్నసామి పూర్తిగా నీటిని కట్టుకున్నాడు. అక్కడే నిలబడ్డాను ఎవడొస్తాడో చూస్తానని.

అంగలేసుకుంటూ నీలయ్య వచ్చీరావటంతోనే 'రెడ్డయితే మీ వీథికే. మా దగ్గర చెలామణీ కాదు."

"ఆఁ ఏమన్నావురా కుంకా?" చిన్నసామికి కోపం వచ్చింది.

"కుంకా అనవయ్యా అను. నీళ్ళు పారించుకోడం తప్పు. చెరువు నీదే సొంతమయినట్టు"

"వాగకుండా విను మరి. నీళ్ళు ముందు తిప్పింది నేను. నువ్విప్పుడొచ్చావ్. వచ్చీ రాకుండానే పూర్తిగా కట్టుకుని పోయేందుకు చూస్తున్నావ్."

> ఉపాధ్యాయుడు— భూమికి ఆకర్షణ శక్తి కలదని రుజువు చేయడానికి ఒక ఉదాహరణ ఇవ్వరా, గోపీ.
>
> గోపీ— చంద్ర మండలానికి అమెరికా వారు పంపిన రాకెట్లు అన్నీ భూమి ఆకర్షణ శక్తివల్లనే తిరిగి వస్తున్నవండీ.
>
> —ఎల్. వి. కె. శర్మ (గుంటూరు)

నీలయ్య ఏం చెప్పకుండా నీళ్లు పూర్తిగా కట్టేశాడు. చిన్నసామికి నాయకుని అల్లుడేంది గమనించలేదు. ఎవరైతేనేం! నీళ్లు పూర్తిగా కట్టుకున్నాడు. ఎవరికి వారే కట్టుకుంటున్నారు.

చిన్నసామిక ఊరుకోలేకపోయాడు. పారకొడతో ఒకటిచ్చుకున్నాడు. నీలయ్య చేత్తో ఒకటిచ్చాడు. ఇద్దరూ కొట్టుకున్నారు తీవ్రంగా.

రెడ్డి ఆ సమయాని కొచ్చాడక్కడికి. చిన్నసామి వుత్సాహం అధికమైంది. కొట్టడం ఎక్కువ చేశాడు.

"చిన్నసామీ! ఆపు"

"ఆపేదెందుకూ? నీళ్ళంతా మహా పీడిపోతయినట్టు. ఎవడబ్బదని పూర్తిగా నీళ్ళు కడ్తాడో చూస్తా" గసపోసుకుంటూ అన్నాడు.

"చాలు, ఒకణ్ణి అన్యాయంగా చావకొట్టడమే."

"పాపంరాదు కనీతీర కొడ్తా."

రెడ్డి పట్టుకున్నాడు చిన్నసామిని. నీలయ్య పరిగెత్తాడు. జరిగిన సంగతి తెల్సుకున్నాడు రెడ్డి.

నీలయ్య బాధగా ఇల్లు చేరుకున్నాడు. నిగుచేటు ఎవరికైనా చెప్పే. చిన్నసామి కట్టిన నీళ్ళు కట్టడం తప్పే. అదికూడా పూర్తిగా.

"ఆఁ ఎంత తిమురు" అని రంగానాయకుడంతా విన్నాడు. "సరి" అని చెప్పాడు. "ఇది ఎవరికీ చెప్పకూడదు. ఇప్పుడు కాదు. దీనికి తగిన తరుణం వస్తుంది అప్పుడు చూసుకుందాం."

అంతటితో ఆ విషయాన్ని ముగించేశాడు. మరచిపోయిన వానిలా వుండిపోయాడు.

రెండు నెలలు పనుల్లో నిమగ్నులైపోయారు. ఈవీధి కా రెండు వీథులకి ఎడాపెడంగానే వుంది.

ఆదినం రెడ్డి వరికోసి కళ్ళంలోనే వుంచి రాత్రికి చిన్నసామిని కాపలగా వుంచాడు. చిన్నసామి ఒక్కడే పడుకున్నాడు. మునుపు ఏ వస్తువును ఎవరూ ఎత్తుకునిపోరు. కావలికి సరిగా వెళ్ళరు. రోజులు మారింది. మనుష్యులతరహాలు పూర్తిగామారిపోతున్నాయి. పనికిరాని వస్తువు పెద్దదౌతున్నది. పెద్దవస్తువు కొరగాకుండా పోతున్నది.

చిన్నసామి కంబళీఈడ్చి కప్పుకున్నాడు. గాలి, చలిగాలి. గజగజలాడిస్తుంది. పగలంతా కష్టపడటం హాయిగా నిద్రొచ్చింది. గుర్రుపెట్టి నిద్రపోయాడు.

వెన్నెల పుట్టింది. పుచ్చపువ్వులా కాస్తోంది వెన్నెల. రంగానాయకుని వెన్నంటి కొందరొచ్చారు. చీమ చిటుకుమనకుండా కిరసనాయిలు కుమ్మరించారు వడ్లలో. అగ్గి

పుల్ల గీచి ముట్టించారు ఒక మూల పరుగు లంఘించుకున్నారు.

రగిలి పొగ లేసింది. అంటుకుంది కళ్ళం మంతా. మంట లేసింది పైకి. చిన్నసామికి చటుక్కున మెలకువ వచ్చింది. కాలుతున్న కళ్ళాన్ని తేరిపారచూచి కొరివికట్టె దయ్య మేమో బెదరి పారిపోయాడు. ఆ ప్రాంతంలో దయ్యాలు ఎక్కువ. తర్వాత నిదానించి ముందు చూసి వడ్లు కాలుతున్నదని నిర్ధారించుకున్నాడు. రెండు ఫర్లాంగు లుంటుంది ఊరు. వెళ్ళివచ్చేలోగా కళ్ళం పూర్తిగా కాలిపోతుంది. ప్రయోజనం శూన్యం - వెళ్ళినా గాని, అరచినా గాని ఫలితం వుండ దనుకుని దగ్గరకు వెళ్ళాడు. ఆలోచించిన కొద్దిక్షణాలకే స్ఫురించింది ఒక యుక్తి. పరిగెత్తి వచ్చి వరిపోగల్ని మంటపై క్రుమ్మరించాడు. వడ్లు పటపటలాడుతున్నాయి దగ్గరకు రానివ్వకుండా. సాహసించి పది మోపుల్ని వేసాడు. తగ్గింది అగ్గిపొగరు. ఇదే మంచి సమయ మనుకుని ఎక్కువగా వేస్తున్నాడు. కంబళి పొడుగ్గా వుంటే కప్పేడు దాన్ని. సగం బూడిదైంది. సగమైనా మిగిలినందుకు సంతోషించాడు.

కిరసనాయిలు వాసన చూచి ఇది కావాలని చేసిన పనే అని నిర్ధారించాడు.

ఇంటికెళ్ళి రెడ్డిని లేపాడు.

"ఏమైంది. ఏమైంది" అంటూ నిద్ర మత్తులోనే అడిగాడు రెడ్డి.

"వాళ్ళు మన కళ్ళానికి కిరసనాయిలు పోసి అగ్గి పెట్టేశారు."

"అగ్గి పెట్టేశారా. పద పద." పరుగు లంఘించుకున్నాడు. చిన్నసామి వెనకే వచ్చినా రెడ్డి పరుగు పట్టలేకపోయాడు.

కళ్ళంపై కంబళి వుంది. కిరసన్ వాసన గుప్పుమంది. నిర్ఘాంతపోయాడు రెడ్డి.

"ఎలా. ఆర్పేయగల్గావ్ చిన్నా?"

"సగం మంట వచ్చింది. మెలకువ వచ్చింది నాకు. నిద్రనుండి చూస్తూ. అన్న. అంతెత్తు మంట. దయ్యమని పారిపోయి కాదనుకుని తిరుగుపడి వచ్చి పోగలు దబదబా వేశాను. కంబళి కప్పేశాను. దేవుని దయ. లేకపోతే ఇదయినా దూచేవాళ్ళం కాదు."

రెడ్డి చిన్నని కేసి, అతని ముఖాన్ని చూస్తున్నాడు. అటు కళ్ళాన్ని మరోసారి చూశాడు.

"దమ్మిడీలేని దద్దమ్మలు. కావాల్సి న్యాయానికి పిలవకపోతే కూడరగదో ఏమో. మనుష్యలపైన చూపించేది కసి. అచేతన వస్తువులపై నాయకుని కసి చూపించాడు. పరే తను ముందు జాగ్రత్తగా వుండడం మేలు. అనుకుని రెడ్డి అక్కడే రాత్రంతా ఉన్నాడు చిన్నసామితో.

పరిష్కారం

మర్నాడు రెడ్డి పార్టీవాళ్ళ ముఖాలు వెలవెలపోతుంటే పెద్దవీధివాళ్ళు లోలోపల నవ్వుకున్నారు.

నాయకుడు ఏమీ ఎరగనట్టు చింతతోపు నుంచి వస్తున్నాడు. నాయకుని వెన్నంటి వెళ్ళే ఆప్తమిత్ర హనుమంతుడు వెంగడు పడి పడి నవ్వుకుంటూ పోతున్నాడు. మీసం మెలేస్తున్నాడు నాయకుడు.

రంగానాయకుని అహంకారాన్ని రచ్చపైనుండి గమనిస్తున్నాడు రెడ్డి.

రెడ్డికళ్ళంలో జనం చేరిపోయారు. చిన్నసామి ముఖం చిన్నపోయింది.

"రెడ్డీ! నీ శాంతమే ఇంతకి తెచ్చింది. మా మాట విను. రాత్రికి నాయకుని చెరుకుతోట ధ్వంసం చేసేస్తాం. ఊఁ అను. నరికినవాణ్ణి నరకడాం. దీన్లో తప్పేముంది......నువ్వెంతయినా చెప్పు. రాత్రికి ఖాయంగా జరగాల్సిందే..."

"జరగాల్సింది జరిపించండి. నాకు చెప్పటమెందుకు. వాళ్లు చేశారని మనమూ చెయ్యాల్సిందేనా? వాళ్ళకి తెలివిలేదు. మన తెలివిని వదులుకుని మనమూ చేసేద్దామా? మనకి కోపం వచ్చేదే. కోపంలో ఏదో అనెయ్యొచ్చు. తర్వాత ఆలోచిస్తే కోపం రాదు. మదనపడుతుంటాం. సుఖంగా లేదంటాం. ఆనాడు నీలయ్యని కొట్టింది చూస్తే గుండె తరుక్కుపోతుంది. వాళ్ళు పని చూపించారు. నాకూ కోపంగా వుంది రాత్రి వాళ్ల పని. కాని గ్రామమని ఓర్చుకోవాల్సి వస్తుంది.

"మరి నీ ఉద్దేశ్యం?"

"ఒదలి. కళ్ళంకాల్చారని చెరుకుతోటను నిప్పు పెడదామా? చెప్పండి."

"రెడ్డీ... మన దూరుకుంటుంటే వాళ్ళే మొనగాళ్ళలా మనల్ని చెత్తచేసి పారేస్తున్నారు. రాత్రికి మన పని మనం చూపిద్దాం. అప్పటికైనా తెల్సుకుంటారో లేదో. ఇంకా చేస్తారో?"

"ఈ పని నా కిష్టంలేదు." లేచాడు రెడ్డి.

రెడ్డి కిష్టంలేంది జరిపి ప్రయోజనం లేదు. రెడ్డి అసమ్మతంగా జరిపితే కోపిస్తాడని వాళ్ళకందరికీ తెల్సు. అంతటితో వాళ్ళు లేచొచ్చారు.

ఈ పార్టీ గొడవలో ఎందరికో హాని కల్గింది. ఏదో సర్దుకొనక కక్షకచ్చలతో కాలుస్తున్నారు ప్రతి పనిని. మంచివాళ్ళు ఇందులో చేరకూడదు. చేరక తప్పలేదు. రెడ్డికి గ్రామకక్ష బాగా తోచలేదు. ప్రక్క గ్రామాల్లో తన గ్రామమంటే చులకన. ఆఖరు కూడా తనపై అభాండాన్ని వేస్తున్నారు. తన మూలంగానే పార్టీలవుతున్నాయని పుకారు తనదాకా వచ్చింది. గ్రామం ఏకం చెయ్యాలనే ఉద్దేశ్యం ఉంది. వాళ్ళు వీధిగుండా వెళ్ళేందుకు ఒప్పుకోరు. తన పార్టీవాళ్లు వంకగుండా వెళ్ళేందుకు సమ్మతించలేదు. తమ పట్టు గట్టిగా నెరవేరాలనే పట్టుదల ఇరుపక్షాల్లో తీవ్రంగా వుంది.

పది రోజులు ఆలోచించాడు రెడ్డి తీవ్రంగాను, అదేపనిగా కూడా.

ఏడూర్ల పెద్దమనుష్యుల్ని సమావేశపరచి ఊరిని ఏకం చెయ్యమని అడుక్కున్నాడు. పెద్ద మనుషులు అవతలి పార్టీని పిలిపించారు. వాళ్ళు రావడానికి వెనకేశారు. ఒకాయన వెళ్లి వాళ్ళని సముదాయించి తీసికొచ్చాడు. రాత్రి పది గంటలకు రంగానాయకుడు పదిమందితో వచ్చి నిశ్శబ్దంగా కూచున్నాడు.

ఎంత చెప్పినా రంగానాయకుడు ఒప్పుకోకుండా ఉన్నాడు. రెడ్డి పార్టీవాళ్ళు ఒప్పడంలేదు. వచ్చిన పెద్దలు కచ్చితమైన మాటలో వున్నా ఈ [illegible] మున్నంత తారతమ్యంలో వుంటున్నారు ఇరు పార్టీలు.

వంకవైపు వెళ్ళమంటే రెడ్డిపార్టీకి, వొద్దు వీధిగుండా పోనీ ప్రభని అంటే నాయకుని పార్టీకి కోపం. ససేమిరా అంటున్నారు. శతవిధాల పోరాడినా వచ్చిన పెద్దలకి వీలు కాకుండా పోయింది. అప్పటికే తెల్లవారి రెండవపోతున్నది. మర్నాడే ఒక త్రోవ కన్పిస్తున్నది. ఉత్సవం ఆపేస్తే అది జరిగే విధ యమేనా? దేవుని ఉత్సవాన్ని అపటమా? ఇది మరీ బాగుందన్నాడు నవ్వుతూ రెడ్డి.

మొదట నాయకుడు సందిచ్చాడు. గత సంవత్సరంలో పోనిచ్చాడు. దాన్ని ఆసరాగా చేసుకుని రెడ్డివాళ్ళు అడగటంలో తప్పులేదని అన్నాడొకాయన. అక్కడొచ్చిన వాళ్ళు అవునవునని తలూచారు. నాయకుని కిదేమీ నచ్చలేదు. తన్న అవమానం చెయ్యాలని కాకపోతే రెడ్డి ఈ పంచాయతీని ఏర్పాటు చేస్తాడా? వంకంటి పోతే తప్పేమొస్తుందని ఖచ్చితంగా చెప్పేసి వచ్చిన వాళ్ళతో వెళ్ళిపోయాడు.

ఇంకేం చెయ్యడం? పెద్దలు కూడా రెడ్డికి చెప్పి వెళ్ళిపోయారు. అప్పటికే తొలికోడి కూసే వేళ.

రచ్చపైన రెడ్డి కూలబడి పోయాడు. ఏడూర్ల పెద్దలకి తమ ఊరంటే చులకన. పార్టీ గ్రామం పనికిరాని కక్షలనుకుంటారు. చుట్టుప్రక్క ఊర్లకి తలొంపులేనా? దీనికి వేరే గత్యంతరం లేదా? తన త్యాగంతోనైనా ఏకం చెయ్యలేడా? మూడవటి పార్టీలంతరించి ఐకమత్యాన నడిపిస్తాను. మిగలిన

(66-వ పేజీ చూడండి)



రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ గౌరవార్థం మద్రాసు గవర్నరు శ్రీ విష్ణురామ్ మేధి ఇటీవల రాజభవన్‌లో చేసిన విందులో వరుసగా శ్రీమతి మేధి, రాష్ట్రపతి, భరతనాట్యం ప్రదర్శించిన బేబీ రేణుక చౌదరి, శ్రీ మేధి

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

బెంగాలీ - అస్సామీస్ బెడదల్లో బెంగపడిన బలహీనుల ఎడదలు!

సామాన్యంగా పార్లమెంటు సమావేశాలు జరుగుతుంటే ఢిల్లీ అంతా అదేగొడవ. ఈవారం పార్లమెంటు చర్చలలో అస్సాం వ్యవహారం, కేంద్రప్రభుత్వోద్యోగుల సమ్మె ప్రధాన చర్చనీయాంశాలు.

అస్సాం రాష్ట్రీయుల వాదం సహేతుకం కాదని ఎవరూ అనలేరు. 1924 సంవత్సరం నుంచే ఆడిట్, అక్కౌంట్సు సర్వీసువంటి వాటిలో తమకు ప్రాతినిధ్యం లేకుండా పోయిందని అస్సామీయులు చెబుతున్నారు. అప్పట్లో సర్ భూపేంద్రనాథ మిత్రా ఆ శాఖకు అధికారిగా ఉన్నారు. ఆనాటి అస్సామీయులను తృప్తిపరచేందుకుగాను శ్రీ అశోక్ చాందాను నియమించారు. శ్రీ చాందా ఇప్పుడు ఆడిటర్ జనరల్. అయితే ఒక్క దెబ్బకు మూడుపిట్టలను కొట్టినారు శ్రీ మిత్రా. అస్సాంలో ప్రముఖ కాంగ్రెసునాయకుడుగా ఉన్న శ్రీ [illegible] చాందాకు తన కుమారుడికి ప్రాతినిధ్యం లభించినట్లే ఫలితం కలిగింది. అస్సామీయులంతా అంగీకరించారు. కాని శ్రీ అశోక్ చాందా అస్సాంకు వలసవచ్చిన బెంగాలీ అని అంతా విస్మరించారు.

ఇంకా చెప్పవలసింటే చాలా గమ్మత్తు అస్సాం అధికారరంగంలో. న్యాయశాఖామంత్రిగా బెంగాలీ ఉంటే న్యాయశాఖలో ప్రవేశానికి కేవలం బెంగాలీలే యోగ్యులని అతడు భావిస్తాడు. ఇటీవలనే న్యాయశాఖ కార్యదర్శిగా ఒక బెంగాలీ నియమితు లయినారు. న్యాయశాఖామంత్రి కేసరి—భర్త బెంగాలీ. బెంగాల్‌లో వర్తకరంగంలోని విలువగల సామగ్రి చాలా నాశనమైపోయింది. ఎంత అసమర్థులయినా బెంగాలీలు తప్ప మరొకరు వర్తకరంగానికి బాధ్యత వహించలేరు. బెంగాల్‌లో ఉన్న ఇతర భారతీయసంస్థలన్నీ కూడా కేవలం బెంగాలీలనే ఉద్యోగాలకు నియమించుకోవాలని రాష్ట్రప్రభుత్వం శాసించి కూడా పంపింది. విభజనకు ముందు కూడా ఈ బెంగాలీ—అస్సామీ తగాయిదా ముమ్మరంగా ఉంది. అస్సాంను వలసవారిగా ఆక్రమించాలని బెంగాలీలు చిరకాలంగా కలగంటున్నారు. అస్సాం ప్రజలను కాపాడటానికిగాను, లోగడ బ్రిటిష్ ప్రభుత్వం 'లైన్‌సిస్టమ్'ను ప్రవేశపెట్టారు. ఇటీవలి అల్లర్లలో బెంగాలీ హిందువుల ఇళ్లు మాత్రమే అస్సామీయులు తగులబెట్టారు. ముసల్మానులు ఇద్దరి మధ్య చిక్కు చెదరకుండా ఉన్నారు. అయితే హిందూ ముసల్మాన్ వ్యత్యాసాలు కూడా యిందులో మరోవిధంగా ప్రస్ఫుటమయినాయన్నమాట.

నిరుద్యోగసమస్య డాక్టర్ బి. సి. రాయ్ ఒక్కరికే కాదు. ఇతర ముఖ్యమంత్రులకూ ఉన్నదే. అందుకే బెంగాలీపై ద్వేషం ధరించవలె కుంటున్నారు అస్సాం ప్రజలు. తమ రాష్ట్రంలో ఉద్యోగాలు తమకే కావాలంటున్నారు ఇది తప్పు కాదు

అస్సాంలో ప్రధానమంత్రి [illegible] వారి [illegible] ఏ సేఠ్ గోవిందదాస్ వంటి హిందీ సామ్రాజ్యవాదులతో శ్రీ [illegible] పంటి పుండవలసింది అప్పుడు తమ మాతృభాషలు విడి హిందీని స్వీకరించమని ఆయన బెంగాలీలను అస్సామీయులను బోధించి ఉండేవారు. హిందీ స్వీకరణవల్ల కలిగే ఆర్థికవ్యవహార పరిణామాలు కేవలం దానికి ఇంగ్లీషునుహిందీకి తర్జుమా చేయడానికి అదనంగా 10000 మంది గుమాస్తాలను భారతప్రభుత్వం పోషిస్తోంది. సన్నుకాలించే ప్రజలు, అందులో హిందీ మాట్లాడని ప్రాంతాలప్రజలు కూడా కలిసి ఈభారం భరిస్తున్నారు. హిందీసామ్రాజ్య వాదులు హిందీదురభిమాన ప్రజలను [illegible]

(61-వ పేజీచూడండి)

బెన్-హూర్

ఆంటోనియో దుర్గంలో ఒక గదిలోనికి బెన్-హూర్‌ను త్రోసివేసి తలుపు బంధించి వెళ్లినారు రోమన్ సైనికులు...

ఆ తరువాత ఎంతకాలం గడిచినది బెన్-హూర్‌కు తెలియదు. కాలగతి తెలుసుకొనడానికి అతనికి ఉపాయమేమీ లేదు.

అనంతమైన వ్యథకు గురి అవుతున్నాడు బెన్-హూర్. క్షోభిస్తున్నది అతనిమనసు. చిన్నవాడై తండ్రిని కోల్పోయిన బెన్-హూర్‌కు తల్లి అయినా తండ్రి అయినా మిరియమే. తల్లి, ప్రాణానికి ప్రాణమైన చెల్లెలు ఆకస్మికంగా మహావిపత్తుకు గురి కావడం అతనికి దిగ్భ్రమ కలిగించినది. వారికిగతి ఏమికానున్నదో! అనుమానం, అంతులేని భయం అతనిని ఆవహించినవి. [illegible] అయినా నిబ్బరం లేకుండా పోయినది. ఆ ఇరుకైన గదిలో కాలుకాలిన పిల్లిలా పచార్లు సాగించాడు బెన్-హూర్.

అంతవరకు నడిచినది దుర్భరమే అయినా అతని హృదయాంతరాలలో ఎక్కడో సన్నగిల్లని ఆశాభావం ఇంకా మిగిలి ఉన్నది. మెస్సాలా అతని చిన్ననాటి స్నేహితుడు. ఈ ఆపత్సమయంలో ఆదుకొనకపోడని అతని ఆశ. జరిగినదానికి ప్రాయశ్చిత్తమే విధించవలసివస్తే తనతల్లిని చెల్లెలిని విడిచి తనను-కేవలం తననుమాత్రమే-దండించమని బాల్యస్నేహితునికి విజ్ఞప్తి చేయాలని సంకల్పించాడు బెన్-హూర్.

మెస్సాలా తన ప్రార్థన ఆలకించకుండా ఉండడని ఆశించాడు.

ఎట్టకేలకు ఎవరో తలుపు తాళం తీస్తున్న చప్పుడు అయింది. బెన్-హూర్ గుమ్మం వంకకు తిరిగాడు. తలుపు తెరచుకొన్నది. ద్వారంలో రోమన్ సైన్యాధికారి ఒకడు ప్రత్యక్షమైనాడు. ఇద్దరు అంగరక్షకులు అతనిని పరివేష్టించి ఉన్నారు. ఆ అధికారి బయటికి రమ్మన్నట్లుగా తలపంకించి నిర్దేశిస్తూ "రా" అని బెన్-హూర్‌ను ఆజ్ఞాపించాడు.

"ఎక్కడికి నన్ను ఎక్కడికి తీసుకొని వెళ్తారు" అని ప్రశ్నించాడు బెన్-హూర్.

"తిరియస్‌కు" అన్నాడు ఆ అధికారి. అతని గొంతులో రవంత విసుగు ధ్వనించినది.

తాను విన్న మాటను నమ్మలేకపోయాడు బెన్-హూర్. ఇది నిజమేనా! లేక కలయా! నేరాలు చేసినవారిని 'గాలీ'ల (తెడ్లతో నడిచే ప్రాతకాలం పడవలు) బానిసలుగా శిక్ష అనుభవించవలసిన వారిని పంపే ప్రదేశం తిరియస్. అవి పడవలు కావు. సముద్రంలో తేలియాడే ప్రత్యక్ష నరకాలు. వాటిలో నేరస్థులైన బానిసలను గొలుసులతో బల్లలకు బంధించి ఉంచుతారు. వారు అహర్నిశం తెడ్డు వేయవలసినదే. కూర్చున్న చోటనే ప్రాణమంతా హరించి పోయేటంతవరకు తెడ్డు వేస్తూ ఉండవలసినదే. ప్రాణం పోతే కాని వారికి ఆ నరకయాతననుంచి విముక్తి లభించదు....

బెన్-హూర్ ఆవేశం అణచుకోలేక పోయాడు. "నా నేరానికి విచారణ జరుగనే లేదే! ఇదేనా రోమనుల న్యాయం! నా మొర ఆలకించి తీరాలి! ఆలకించి తీరాలని కోరుతున్నాను. పైగా నా తల్లి, చెల్లెలు ఏమయ్యారు! ఎక్కడున్నారు!" అని గొంతెత్తి అరిచాడు.


రోమన్ సైన్యాధికారి నిర్లక్ష్యంగా భుజాలు ఎగురవేశాడు. "నీతో ఈ సంగతి మాట్లాడవలసిన అవసరం ఏమీ నాకు లేదు. నీకు చెప్పగలిగేది లేదు. రా ఇంక" అని గద్దించాడు అతడు.


అంగరక్షకుల వంక తిరిగి సైగచేశాడు ఆ అధికారి. వారు బెన్-హూర్ చేతులు పట్టుకొని బలవంతంగా త్రాడుతో బంధించి వేశారు. కాని ఆక్షణంలో వారి ఖైదీకి మతి చాంచల్యం సంభవించినట్లు, పదిమనుగుల బలం ఆవహించినట్లు అయినది.

బెన్-హూర్ విజృంభించాడు. ఆ ఇద్దరు సైనికులమీద విరుచుకుపడ్డాడు. వారిని విదిలించుకొన్నాడు. ఒకనిని బలంగా తన్నాడు. ఆ తాపుకు సైనికుడు గోడమీద పడి పోయాడు. గాటమైన దెబ్బతగిలినది. బెన్-హూర్ రెండవ సైనికుని అంతే బలంగా

జరిగిన కథ

క్రీస్తు ఉద్భవించిన తరువాత రెండు దశాబ్దాలకు...రోమన్ సామ్రాజ్యంలో చేరిన జెరూసలెమ్‌లో ఆంటోనియో దుర్గం సైన్యాధిపతి పదవి స్వీకరించాడు మెస్సాలా. బాల్య మిత్రుడు, యూదు రాకుమారుడు అయిన బెన్-హూర్ అతనిని కలుసుకొన్నాడు. జూడా ప్రజలను అణచి ఉంచడంలో అతని సహాయం అర్థించాడు మెస్సాలా. నిరాకరిస్తూ స్వాతంత్ర్యం దత్తం చేయమని కోరినాడు బెన్-హూర్. మెస్సాలాకు కోపం వచ్చింది. కొత్త గవర్నరు సైన్యంతో నగరంలో ప్రవేశించిన సమయంలో బెన్-హూర్ చెల్లెలు తిర్జా పొరపాటువల్ల అతనితలమీద పెంకుపడింది. రోమన్ సైనికులు బెన్-హూర్‌ను, మిరియమ్ తిర్జాలను నిర్బంధంలో ఉంచారు.





నిశ్చలంగా ఉన్న మెస్సాలా గుండెకు సూటిగా బల్లెం పెట్టి నిలిచిన జూడా బెన్-హర్

రోమన్ సైన్యాధికారిమీదికి త్రోసివేశాడు. ఆ ఇద్దరు క్రింద పడ్డారు.

బెన్-హర్ ఆకస్మికంగా విరుచుకు పడడంతో దిగ్భ్రమచెందారు రోమన్ సైనికులు, అధికారి

ఒకరిమీద ఒకరుపడి లేచి లేక తన్నుకొంటు న్నారు. ఆ ఖైదీని అలాగే విడిచి వారి మీదుగా ఆ గదిలోనుంచి అవతలికి లంఘించాడు బెన్-హర్ క్షణమాత్రం అక్కడ నిలిచి తలుపు బంధించాడు.

బెన్-హర్‌కు ఎదురుగా పొడుగాటి వసారా కనపించినది తీవ్ర వేగంతో దానిని అధిగమించాడు ప్రక్కకు తిరిగాడు. రోమన్ సైనికులు తనకేసి ఉరుకుతున్న త్రోవల్లో వస్తున్నారు. తిరిగి మహావేగంతో బాణంలా దూసుకు పోతూ ఎదురువచ్చిన రోమన్ రక్షకభటుని ఒక్క దెబ్బతో స్పృహతప్పి పడిపోయేలా కొట్టినాడు ఎదురుగా కానవచ్చిన మెట్ల వరుస ఎక్కినాడు.

పునస్సమాగమం

ఆఖరిమెట్టు ఎక్కేసరికి కోట సింహద్వారం కనుపించినది తొలుత మెస్సాలాను కలుసుకోవడానికి వచ్చినప్పుడు చూచాడేమో అతనికి ఆద్వారం బాగా గుర్తు ఉన్నది.

ఒక్క అంగలో మెస్సాలాను చేరు కొన్నాడు బెన్-హర్. విసురుగా తలుపు త్రోసినాడు లోపలికి అడుగుపెట్టాడు. అందుబాటులో బల్లాలుంచే కొక్కెలు ఉన్నవి. వాటిలోనుంచి ఒకబల్లెం తటాలునతీసి చేత ధరించాడు. సూటిగా మెస్సాలా కూర్చొని ఉన్న సోఫాల వంక నడిచాడు.

సోఫామీద ఏదో వ్రాస్తూకూర్చుని ఉన్నాడు మెస్సాలా బెన్ హర్ ఆకస్మిక ప్రవేశంతో తలపైకి ఎత్తాడు.

ఉభయులు దీర్ఘ కాలం రెప్ప వేయకుండా ఒండొరులవంక నిదానంగా ఏకాగ్రంగా చూస్తూ అలాగే ఉండిపోయారు మెస్సాలా ముఖ కవళికలలో అణుమాత్రమైన మార్పు కూడా రాలేదు

బెన్-హర్ బల్లెం పైకెత్తి సూటిగా మెస్సాలా గుండెమీద పెట్టి నిలబడి ఉన్నాడు. అంతలో అడుగులసవ్వడి వినవచ్చి సైనికులు హుటాహుటి ఆగదిలో చొరబడ్డారు

"వాళ్ళను బయటికి పొమ్మని ఆదేశించు, మెస్సాలా." బొంగురు పోయిన స్వరంతో అన్నాడు బెన్-హర్

మెస్సాలా అలాగే నిశ్చలంగా బెన్-హర్ వంక చూస్తూనే ఉన్నాడు. అయినా బెన్-హర్ కోరిన విధంగా తన సైనికులను ఆదేశించాడు.

"మీరంతా బయటికి పోవచ్చు. కంచూరి యన్, ఈ సైనికులను బయటికి తీసుకొని పొమ్మని ఆజ్ఞాపిస్తున్నాను" అన్నాడు అతడు.

క్షణమాత్రం ఆ గదిని నిశ్శబ్దం ఆవరించి నది కవచధారులు అయిన రోమన్ సైనికులు గదిని బయటికి పోయిన చప్పుడి వినబడింది. తలుపు మూసివేసిన చప్పుడుకూడా అయింది.

"ఇప్పుడు చెప్పు, మెస్సాలా" అన్నాడు బెన్ హర్

"ఇంక చెబుతాను, జూడా రాకుమారుడా, బెన్-హర్! బల్లెం విసురు! చంపు నన్ను! చావంటే నాకు భయం ఏమీలేదు. కాని బల్లెం విసిరేటప్పుడు ఒకసంగతిమాత్రం గుర్తుంచుకోమని చెబుతున్నాను. నన్ను చంపుతావు అనుకో. దానితో కథ అంతం కాదు నీతల్లి, నీ చెల్లెలుకూడా మరణిస్తారు. నీ కళ్ళకు ఎదురుగానే వారిని శిరచ్ఛేదం జరుగుతుంది ఆ తరువాత నీకూ అదే గతి పట్టుతుంది" అన్నాడు మెస్సాలా.

* * *

త్రాళ్ళతో ఒండొరులకు దృఢంగా బంధించబడి ఉన్న ఖైదీల వరుస. సంస్కారం లేకుండా కుక్కించి అతి దీనంగా ఉన్నారు ఆ ఖైదీలు. నాజరెత్ గ్రామం చేరుకొనే సరికి ఎండి కూడిన వారి హృదయాలలో నూతనోత్సాహం వెల్లివిరిసినట్లు, వారిలో క్రొత్తబలం అంకురించినట్లు, నిరాశా నిస్పృ

ణం హృదయాన్ని ఆశాపాశం ఆక్రమించినట్లు అయినది.

నాజరెత్ గ్రామంలో ఉన్న దొరనూయి. కొందరుయింటి స్త్రీలు నీళ్ళు తోడి కడవలు నింపుకొంటున్నారు. ఖైదీలు ఒక్కుమ్మడిగా ఆ నూయివద్దకు పరుగెత్తారు.

దప్పిక ఓర్వలేక నీటికోసం అలమటిస్తూ నీరు కనుపించేసరికి కట్లు త్రెంచుకొన్న పిపాసతో వారు పరుగెత్తి వచ్చినారు ఆ ఖైదీలు. ఆ వేగానికి తట్టుకోలేక పలువురు క్రింద పడిపోయారు. వారిని కూడా లెక్కచేయక తొక్కుతూ అలాగే ముందుకు పరుగు తీస్తున్నారు.

ఈ ఖైదీల దాడికి భీతిచెంది నీరు తోడే స్త్రీలు కేకలువేస్తూ నూయి విడిచి దూరంగా పారిపోయారు. రోమన్ రక్షకభటులు భీకరంగా అరుస్తూ కొరడాలతో కొట్టుతూ ఖైదీలను నూయివద్ద నుంచి దూరంగా తరిమినారు. దానితో విపరీతమయిన గగ్గోలు చెలరేగినది ఆ ప్రదేశంలో.

ముఖంమీద తగిలిన కొరడా దెబ్బకు తల క్రిందు అయినాడు పాపం బెన్-హర్. నీరుమాత్రం కళ్ళు కనిపించలేదు. క్రింద పడిపోయాడు. నిస్సత్తువ ఆవహించి జీవచ్ఛవంలా అలాగే ఉండిపోయాడు.

బెన్-హర్

జూడాలో కెల్లా భాగ్యవంతుడు అయిన రాకుమారుడుగా కొలది రోజుల క్రిందటి వరకు జీవించిన సుకుమారుడు అతడు. విధి వైపరీత్యం వల్ల నేడు అసత్యమయిన ఆరోపణకై శిక్షించిన జీవితమంతా 'గాలీ' బానిసగా గడపవలసిన దుర్గతి పట్టినది అతనికి. ఆ ఎడారి భూములలోనుంచి ఇతర ఖైదీలతో పాటుగా తిరియస్ రేవు నగరానికి నిర్బంధంగా కొరడా దెబ్బలే ఊతగా పాదయాత్ర సాగిస్తున్న నిర్భాగ్యుడు.

పిపాసను తాళలేక ప్రాణమే పోగొట్టుకొనవలసి వచ్చే దుర్గమది. ఇంతటి బాధను ఓర్చి ప్రాణం నిలబెట్టుకొనే అదృష్టవిహీనులకు ఆ తరువాత ప్రత్యక్ష నరకమే గతి. గాలీనౌకలో తెడ్లకు శాశ్వతంగా బంధించబడి ఉండే దురవస్థ అచిరకాలంలోనే ప్రాణాంతకం కాగలదు.

మండుటెండలో నిప్పుల్లా కాగుతున్న ఇసుకలో కూలబడి ఉన్న బెన్-హర్ కు మృత్యువు ఆసన్నమైనట్లే తోచింది. అయినా అతని ప్రాణం హరించిపోకుండా, బెన్-హర్ ఇహలోకం విడిచి పోకుండా బంధించి ఉంచిన సూత్రం ఒక్కటి ఉన్నది. ఏమయినా జీవించి ఉండాలనే నిశ్చయం అతనిలో కరడు కట్టడానికి అదే కారణమైనది. అదే ద్వేషం. అతని చిచ్చు రగుల్కొల్పిన దాతని హృదయంలో ఆ ద్వేషం. బాల్యం నుంచి మైత్రి నెరపి, సజ్జనునివలె కనుపించి కడకు శత్రువుగా పరిణమించిన మెస్సాలా, మిత్రుడుగా కనుపించి చివరికి తనకు యావజ్జీవ బానిసత్వ నరకం శిక్షగా విధించిన రోమన్ సేనాధిపతి మెస్సాలా పట్ల ద్వేషం అతని హృదయాన్ని ఆక్రమించినది.

అంతేకాదు. అసంభవాన్ని సంభవం చేసి ఈ నరకం తప్పించుకొని బయట పడాలనే కోరిక బలంగా అతనిలో తిష్ఠ వేసుకొన్నది. కేవలం పగ తీర్చుకొనడానికి మాత్రమే కాదు. తనతోపాటుగా బందీలు అయి కారాగారవాసానికి పాత్రులు అయిన తల్లిని చెల్లెలిని రక్షించాలని బెన్-హర్ కోరిక.

(ఇంకా వుంది)

(ఎమ్ జి ఎమ్ సౌజన్యంతో)



ఎడారి దారిలో ఘోరంగా ఉన్న బానిస ఖైదీల నడుమ బెన్-హర్



తెలుగు వెలుగులు 48

తెనుగుతనం తొణికిసలాడుతూ 'చిన్ని బంగారుపూసల చెంపసరంటి చొన్న కంకులు పండిన చేలు' సొగసు సవదరించుకొని, అలనాటి ఆంధ్ర వైభవానికి మణిదీపిక అయి, ఆంధ్రజాతికి మహోత్కర్ష్యాచరణలో ప్రబోధకమవుతూ సాగింది శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారి సాహిత్య జీవితం.

ఆజీవితం తరుణారుణరాగంలో 'తృణకంకణం'లాగ మిలమిలలాడి 'ఆంధ్రావళి'కి ముత్యాల సరువు కలిగిస్తూ, 'స్నేహలతాదేవి' 'జడకుచ్చులు'లాగ 'లలిత'ంగా చిందులు తొక్కుతూ, కోయిల మాటల 'కన్నె పాటల'తో ఆడుతూ, 'మధుకలశ'లో 'రమ్యాలోకం' ఆలోకిస్తూ చాలకాలం సంబరాలు పోయింది. డెబ్బది ఏండ్లు పైబడినా మనసు పటి 'సౌబంధు'లను సంతరించుకోవడం మానలేదు. [illegible] కొన్ని ముమ్మరాభాగ్యంలో 'మూర్త మత్తేభాలు' వంటివి బయలుదేరి 'తెనుగు తోట'ను తొక్కి చేయడం, దానితో 'కష్ట కమల' పుట్టుకురావడం, 'స్వప్నకుమారం' చెదరిపోవడం జరుగక పోలేదు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆంధ్రాచార్య పీఠం, వరంగల్ కళాశాల ప్రధానాచార్య పదవి అధిష్ఠించిన శ్రీ సుబ్బారావు గారు మొదటి చూపులోనే — లా ఎట్ ఫస్ట్ సైట్ లాగ — చూపరులను ఆకట్టివేసి కొంటారు తమ వినయంతో, బెట్టుతో, కవితో, వరిచాటుల ఒయ్యారంతో, చెక్కు చెదరని [illegible] పాటితో. 'ఏ దేశ మేగినా ఎందు కాలిడినా......తెలుగా మనవంటి ధీర లింకెందరు!' అన్న ధీమాతో అనగలిగిన వారు వీరు; 'కాదేది ఆంధ్రుల మహోజ్వల చరిత్ర కావ్యదర్శనములు చెప్ప నడుపుతో నడయాలారా!' అని హితవు చెప్పగలవారు వీరే అనే విద్యార్థుల మనస్సులు దోచారు.

రవీంద్రుని సాన్నిధ్యంలో పుణికి పుచ్చుకున్న సభ్యత, కమ్మని పదాలతో సుస్వరంగా పాడిగే పనితనమూ ఉండనే ఉన్నాయి. వీటికి తోడు జన్మాంతర వాసనలతో తమ మనస్సు లోక కల్యాణం కోసం ఎంత తపించిపోతున్నదీ కాళిదాసాదుల శ్లోకాలు పదే పదే పఠించి ఎదుటివారిలో ఉక్తికల్పులనే భక్తి 'పాలు పొంగిన గతి' పొంగింప చేస్తారు.

రెండు మూడుసార్లు సందర్శించి సంభాషించిన మీదట పై భావాలు కొన్ని తారుమారవుతాయి. తియ్యని పదాలు ఏరి, తీరుగా పాడి, కవితను కమనీయంగా నడిపే వీరి ప్రతిభ వ్యుత్పత్తి మరికొంత తోడయి వుంటే అపూర్వంగా ఉండేది కదా అని; వీరు "రమ్యాణి వీక్ష్య మధురాంశ్చ నిశమ్య శబ్దాన్ పర్యుత్సుకీ భవతి యత్ సుఖితోపి జంతుః!" (రమ్యాణి వీక్ష్యమధురాంశ్చ నిశమ్యశబ్దాన్) అని వింతగా, ముక్కు ఏసతో శ్లోకాలు పాడడం; 'అకృత మధురైః అంబానాం మే పరితాపాల మంగళైః' అనే భవభూతి భాషితంలోని క్రియాపద మయిన అకృతను అకృత్రిమం, అతిలోకం అని మధుర పదానికి విశేషణంగా అపవ్యాఖ్యానం చేయడంవంటి పనులు మానివేయడం మంచిదనీ అనిపిస్తుంది.

"ముత్యాల సరాలు మొదట వ్రాసినవారు వీరే. ఇలాంటి ఛందఃప్రక్రియకు వీరిదే నాంది" అని వీరి అనుయాయులు చేసే వాదమూ పలువురికి ఏకీభావం కలిగించింది. నిజానికి ముత్యాల సరాలు వీరివి కావు; మరొకరివి కావు; కన్నడ భామినీ షట్పదిలోని చక్కదనమూ, సుమ్మడు పాటల సుబాళింపూను.

సాహిత్యంలో కట్టలు తెంచుకొని మరల పారిన వీరి దేశభక్తి నిత్య జీవితాన్ని ముట్టకయినా ముట్టలేదు. 'అవమాన మేలరా అనుమానమేల, భరతపుత్రుడనంచు భక్తితో పలుక' అని ప్రశ్నించి, 'కంకణ విసర్జన కిది కాలము గదా' అని హెచ్చరించిన వీరు జాతీయోద్యమం ముమ్మరమై నిజాంనవాబు తబ్బిబ్బుదులు ఊగిసలాడే వేళను, దీక్షాకంకణం తృణకంకణంలాగ విదిల్చివేసి, మ. ఘ. వ. శ్రీ నిజాం ప్రభువరేణ్యులను పొగడుతూ పెద్దగా రగడ రచించారు. 'రాయప్రోలు వారి రగడ' అని అది తెలంగాణ్య మంతటా రాజభక్తుల నోళ్ళ రాణించింది. వీరు పదవికి, పలుకుబడికి తగినంతగా ప్రజాహిత మేమీ చేయలేదనే ప్రవాదమూ ఉంది. 'ఇందులకు దైవ మొక్కడే యదృష్ట సాక్షి.'

ఏమైనా, ఆనాడు ఆంధ్రోద్యమాన్ని ఎంతో ముందుకు కొనిపోయి భవ్యశక్త్యావేశాలు వెల్లుబుకచేసిన వీరి 'ఆంధ్రావళి' ఆంధ్రుల అంతరంగంనుంచి చెదిరిపోదనడం నిజం. దానిని తలచుకొని "సంతోషమున తల యూచి గర్వమూని, ఆంధ్రపుత్రీ పుత్రు లందురుగాక." ★



ఇనప తలకాయ

(మొదటి బహుమతి రు 10 లు)

అది మా 'మెటలర్జీ' క్లాసు. శేఖరరావు గారు ఆరోజునుంచే ఇనుమునుగురించి చెప్పటం ఆరంభించారు. ముందుగా మనదేశంలో ఏ రాష్ట్రంలో ఇనుపఖనిజం ఎంత శాతం దొరుకుతుందో ఇలా చెప్పుతు పోతున్నారు. "బీహార్ 60%; మైసూరు 20%; మద్రాసు 5%; ఆంధ్ర 4%............" (కరెక్టు అంకెలు వెయ్యలేదు). ఆరోజు పాఠ పాటున పాఠం వింటున్న శర్మకో బుల్లి ఐడియా వచ్చి "ఒరే, రమణా, నా శరీరంలో 80% ఇనుమురా. కావాలంటే చూసుకో నా దెబ్బ" అని ప్రక్కన ఉన్న రమణను మోచేతో పొడిచాడు. శర్మ మా క్లాసులో అందరికన్నా బలంగా ఉంటాడు.

దెబ్బతిన్న రమణ చిన్నగా నవ్వి "నిజమే కాని, ఏం లాభం, ఉన్న ఇనుమంతా నీకు ఇక్కడ ఉండిపోయింది" అన్నాడు తల వంక వేలుపెట్టి చూపుతూ.

విజయ (చింతలపూడి)

* * *

అల్లరి ఫలితం

(రెండవ బహుమతి రు 5 లు)

ఆరోజు గురువారం......

స్కూలు తెరిచి కొద్ది రోజులే అయినందున క్లాసులకు టీచర్లు సరిగా రావటము లేదు. అందువల్ల మా క్లాసువారంతయూ ఏదో ఒకటి మాట్లాడుతున్నారు. మేము కూడా మాట్లాడుతూనే ఉన్నాము. ఇంతలో క్లాసులోనికి టీచరు వచ్చి 'సైలెన్సు, సైలెన్సు' అన్నాడు. కాని టీచరు మాటను లెక్కచేయక అలాగే మాట్లాడుతున్నాము. ఇంతలో మాతోటివాడు క్యాప్ గట్టిగా బల్లపై కొట్టాడు. క్లాసులోని పిల్లలందరూ క్యాప్‌వైపు తిరిగారు. క్లాసు అల్లరిగా ఉన్నదని క్యాప్ క్లాసును సైలెన్సుగా ఉంచుటకు బల్లమీద కొట్టాడని టీచర్ వాడిని మా క్లాస్ లీడర్ గా చేశాడు. స్కూల్ వదిలిన తరువాత వానిని కలుసుకొని ఎందుకురా బల్లమీద గట్టిగా కొట్టావని అడుగగా వాడు "మీరు 'సెల్ఫ్ కానుక'లో లేలంగినిగురించి మాట్లాడుతూండగా నాకు పట్టరానినవ్వు వచ్చి నవ్వాపుకోలేక బల్ల గుద్దా"నని చెప్పాడు. మేమంతా 'అల్లరికి ఫలితం' లభించినదని భొల్లున నవ్వుకొన్నాము.

కె. వేణుగోపాల్ రెడ్డి (కర్నూలు)

* * *

అశోకుడు చేసిన గొప్ప పనులు

(రెండవ బహుమతి రు 5 లు)

నా చెల్లెళ్ళిద్దరూ మా ఇంటికి దగ్గర వీధిలో ఉన్న చిన్న ఎలిమెంటరీ స్కూల్లో 4-వ తరగతి చదువుతూండేవారు. మామూలుగానే ఏప్రిల్ పరీక్షలు అయిపోయాయి. సెలవులుగూడా ఇచ్చేశారు. నాలుగురోజులు పోయినతరువాత వాళ్ళ పంతులుగారు (ముందరవీధిలోనే ఉండేవారులెండి) మా వాళ్ళు రాసిన పరీక్ష పేపర్లు తీసుకొని మా ఇంటికి వచ్చారు. అవి మా కందరికీ చూపెట్టారు.

"అశోకుడు చేసిన గొప్పపనులు కొన్నింటిని వ్రాయుము" అన్న ప్రశ్నకు వీరి జవాబు, "పులిహోర, బొబ్బట్లు చేసి అందరికీ పంచిపెట్టెను"—అని.

తరువాత మెల్లిగా బుజ్జగించి అడిగితే తేలిన దేమిటంటే, అసలు వాళ్ళిద్దరికీ కూడా ఆప్రశ్నకు జవాబు తెలియలేదుట (పక్కపక్కనే కూర్చున్నారుకూడా). అందుకని ముందర కూర్చున్న కుర్రాణ్ణి బాధించడం మొదలెట్టారుట. ఆకుర్రాడు తెలీక చెప్పేడో, లేకపోతే ఏడిపించడానికి అన్నాడోగాని అతను చెప్పిన జవాబు అది.

పి. కామేశ్వరి (రాజమండ్రి)

* * *

అమ్మ, బాబూ సర్వీస్

(రెండవ బహుమతి రు 5 లు)

మా ఇంటిప్రక్కవారికి ఇదివరకు లారీలు ఉండేవి. అవి మొట్టమొదటగా కొన్నప్పుడు వాటిమీద పేరుకోరకు ఒక పెయింటరును పిలిపించారు. లారీమీద "అమరబాబూ లారీ సర్వీస్" అని వ్రాయమని చెప్పి వారు వెళ్ళిపోయారు. పెయింటరు లారీమీద నలుపు రంగు వేసి దానిమీద తెలుపురంగుతో "అమ్మ, బాబూ లారీ సర్వీస్" అని వ్రాశాడు. ఆ తరువాత లారీవాళ్లు వచ్చి పెయింటర్ ను కొప్పడి ఆ రంగుమీదే మళ్లీ "అమర బాబూ లారీ సర్వీస్" అని వ్రాయించారు. ఇప్పుడు కూడా జాగ్రత్తగా చూస్తే కొంచెంగా ఉబికినట్లుగా "అమ్మ బాబూ లారీసర్వీస్" అని కనపడుతుంది.

ఇ. శైరాజ్ (వైజాగ్)

* * *

సన్మానపత్రం

(రెండవ బహుమతి రు 5 లు)

ఒకసారి ఒకమంత్రి ఒక ప్రాంతంలో పర్యటించటానికి వచ్చారు. మంత్రిగారికి అఖండసత్కారాలు జరుపబడ్డాయి. తరువాత ఒక పురపాలకసంఘం అతనికి సన్మానసభనుకూడ ఏర్పాటుచేసింది. సభకు కావలసిన ఏర్పాట్లు ఘనంగా ఉన్నాయి. సన్మానపత్రాన్ని చక్కని కాగితంపై అచ్చువేయించి నగిషా పనులను పంచారు. ఒకదానిని చక్కని వెండిఫ్రేములో కట్టి వేదికపైఉన్న బల్లపై ఉంచారు.

సన్మానసభ ప్రారంభమయింది. పురపాలకసంఘ అధ్యక్షుడు ఆవెండి ఫ్రేమ్‌లో ఉన్న సన్మానపత్రాన్ని చదివి మంత్రిగారికి సమర్పించవలసిఉంది.


ఆఅధ్యక్షుడు పాపం చిన్నతనంలో అట్టే చదువుకోలేదు. రాజకీయాలలో ప్రవేశించినాక వ్రాయటం-చదవటం ఘట్టిగా నేర్చుకోవటం ప్రారంభించాడు. ఈ దినం ఈ సన్మానపత్రాన్ని చదువవలసి ఉన్నందున జాగ్రత్తగా దానిని తప్పులులేకుండా చదవటం ఇంటివద్ద బాగా ప్రాక్టీస చేశాడు.

సభఅంతా నిశ్శబ్దంగాఉంది. పురపాలకసంఘ అధ్యక్షుడు ఠీవిగా నిలబడి (అందుకు లోటులేదు...!) వెండిఫ్రేమ్‌లో ఉన్న ఆ సన్మానపత్రాన్ని చదవటం ప్రారంభించాడు.

"గౌరవమయిన మంత్రివర్యునకు..." మొదలు ఆఖరివరకు బాగానే సాగింది. ఆఖరిని "ఇట్లు తమ విధేయులు పురపాలకసంఘం అధ్యక్షుడు-పురపాలకసంఘ కార్యవర్గము" అన్నదికూడా శుభ్రంగా చదివాడు. తరువాత "శ్రీ కృష్ణా పవర్ ప్రెస్-వెయ్యి కాపీలు" అని కూడ ఆయన పాఠం చదివేశాడు...!

బొహారా భాస్కరరావు.

(ఆముదాలవలస)



బ్రతుక నేర్చినవాడు

సీతాపతి అడ్వొకేటుగా పట్టా పుచ్చుకొనే సరికి అయిదువేలరూపాయల అప్పుతో బయటపడ్డాడు. పట్టా తీసికొని జిల్లాకోర్టుకు వచ్చిన మొదటిరోజు అతని ఊహలకు అంతు లేదు. క్రొత్త నల్లకోటు, క్రొత్త గౌను, క్రొత్త కాలరు, బాండ్సు... క్రొత్త దుస్తులలో పదకొండుగంటలకు ఒక పావుగంట ముందుగానే వచ్చి జిల్లాకోర్టు హాలులో కూర్చున్నాడు. ఆ హాల్లో పెద్ద క్రిమినల్ అడ్వొకేటు, సివిల్ అడ్వొకేట్లు, గవర్నమెంటు ప్లీడరు, పబ్లిక్ ప్రాసిక్యూటరు... వీళ్ళందరిమధ్యా తానూ, తనంత గొప్పవాడు ఇక లే డన్నట్లుగా ఊహించుకొన్నాడు. ప్రస్తుతం ప్రముఖస్థానాలు ఆక్రమించుకొన్న జస్టిస్‌లు, విశ్వవిఖ్యాతిని గాంచిన అడ్వొకేట్లు అతనిఊహాప్రపంచంలో ఒక్కసారిగా కనుపించారు. తననుగురించికూడా కొన్నాళ్ళ తర్వాత వచ్చిన కొత్తలాయర్లు అలాగే అనుకొంటారనీ, అనతికాలంలోనే తానొక

పేరాబత్తిని ఈశ్వరరావు

లీడింగ్ అడ్వొకేటు కాగలనని... ఇలాంటి ఆలోచనలతో సీతాపతి కారంతరి కుర్చీ కూర్చొని ఎంతగానో సంబరపడిపోయాడు.

ఇంతలోనే జిల్లాజడ్జీగారు వచ్చి కూర్చొన్నారు. వారిని చూడగానే సీతాపతి ఊహా పథం వెంటనే ఇంకొకవిధంగా మళ్లించి కాసంతగా ప్రాక్టీసులో విజయాన్ని సాధించలేకపోతే ఏ జిల్లా మునసబుగానైనా సెలెక్టుకావా అని ధైర్యంగా అనుకొన్నాడు.

* * *

ఇలాంటి ఆలోచనలు ఆలోచించుకొంటూనే సీతాపతి కోర్టుఆవరణలో తిరుగుతూ ఉండేవాడు. అందుకే ఎప్పుడూ ఠీవిగా, ఇస్త్రీమడతలు నలగని దుస్తులతో, మితభాషిగా... పెద్ద సీనియర్ పోజుపెట్టి తిరుగుతూ ఉండేవాడు. చిల్లరమల్లర కేసులు వింటూకూర్చొంటే అనుభవం లభించదని, సీతాపతి ఎప్పుడూ పెద్దపెద్ద కేసులూ, పెద్ద పెద్ద దావాలూ వింటూవచ్చేవాడు. ఇలాగే సీతాపతికి తెలియకుండానే మూడు సంవత్సరాలు దొర్లిపోయాయి.

బ్రతుకనేర్చినవాడు

సీతాపతి వాళ్ళ సీనియర్ అడ్వొకేటు గారి రికార్డులు మోయడం, డ్రాఫ్టింగు పని చేసిపెట్టడం, నకళ్ళు వ్రాసిపెట్టడం, వాళ్ళ పిల్లలకు ట్యూషను చెప్పడంతప్ప ఈ మూడుసంవత్సరాల్లో అతడు సంపాదించిన అనుభవమూ లేదు, ప్రాక్టీసూ లేదు.

సీతాపతిని గట్టిగా మధ్యతరగతి మనిషి అనడానికి కూడా వీలు లేదు. అటువంటివాడు ఆ పెద్ద క్వార్టర్సులో సంసారం పెట్టి అద్దెయింటిలో కాపురం చేయడం అంటే తేలికగా అయ్యే పని కాదు. అందుచేత సీతాపతికి ఈ మూడుసంవత్సరాలలో అప్పులు చేయక తప్పలేదు. [illegible]

ఈ పరిస్థితుల్లో సీతాపతికి ఏమి చేయాలో అర్థం కాలేదు. ఏదీ పాలుపోక ఒకరోజు లాయర్ మిత్రుల్లో పార్ట్నర్ [illegible] ప్రశ్న వేశాడు. ఆ [illegible] సీతాపతికి ఆయన ఇలా అన్నారు: "ఈ పెద్దకోర్టుల్లో జూనియర్ అడ్వొకేట్లకు చాలాకాలందాకా ప్రాక్టీసు ప్రారంభం కాదు. ఇలా మీరుంటే ప్రయోజనం లేదు. క్రొత్తగా వచ్చిన అడ్వొకేట్లు చాలాకాలం మేజిస్ట్రేటు కోర్టులను చాలాకాలంపాటు శ్రద్ధగా అంటిపెట్టుకొనివుంటే ఏ ఒకటో రెండో... అంటూ కళ్ళకు కనిపిస్తయ్."

సీతాపతికి ఆ సలహా మంచి సలహాగానే తోచింది. ఇంతవరకూ తాను సివిల్ లాయరు అవ్వాలనిగాని, క్రిమినల్ లాయరు అవ్వాలనిగాని ఆలోచించి నిర్ణయించుకోలేదు. అందుచేత ఆయన చెప్పినట్లూ ప్రయత్నించి చూద్దామని మరునాటినుంచే సీతాపతి ఒకరిద్దరు మేజిస్ట్రేటు కోర్టులకు వెళ్ళడం ప్రారంభించాడు.

పట్టణాలకు ఎక్కడనుంచి వచ్చినా ఒకే విధంగా వుంటుంది. సీతాపతి రెండు నెలలు మేజిస్ట్రేటు కోర్టుల్లో కొంతకాలం సంపాదించింది [illegible] మాత్రమే.

సీతాపతి తనకు ప్రాక్టీసు రాకపోవడానికి కారణమేమిటా అని ఎన్నివిధాలుగా ఆలోచించినా అదొక తీరనిప్రశ్న అయిపోయింది. విద్యానికి అతను చాలా తెలివిగలవాడే. ఎఫ్. ఎల్. లో ఫస్టుక్లాసు, బి. ఎల్. లో సెకండుక్లాసు, బార్ కౌన్సిల్ పరీక్షల్లో రాంక్ లోనూ పాస్ అయ్యాడు. క్రొత్త "కేస్ లా" అతని మునివేళ్ళమీద వుంటుంది. పోనీ వృత్తిమీద శ్రద్ధలేదా అంటే ప్రతి రోజూ ఉదయం 11 గం॥ లకు వచ్చి సాయంత్రం 5 గం॥ వరకూ కోర్టులలో కూర్చొని వస్తూవుంటాడు. అయినప్పటికీ అతనికి ప్రాక్టీసు రాలేదు. ఆ నాటికీ యీనాటికీ సీతాపతికి తనలోగల లోప మేమిటో అర్థం కాలేదు.


* * *

సీతాపతి మేజిస్ట్రేటు కోర్టులకు వచ్చిన క్రొత్తలో ఒకరిద్దరు ముగ్గురు బ్రోకర్లు (ప్రోకర్లు) సీతాపతికి నమస్కారాలు పెట్టి దగ్గరచేరారు. "మీకు కేసులు తెప్పిస్తాం. మీరు ఇచ్చే ఫీజులో సగం మాకు ఇవ్వాలి" అని అడిగారు. వారి కోరిక ప్రకారం ఇచ్చి పట్టుబడదామనుకొని. అందుచేత సీతాపతి వారిని ఒప్పుకోలేదు. దానితో వాళ్ళు సీతాపతిని అదోలాగా చూచి వ్యంగ్యంగా నవ్వి వెళ్ళిపోయారు. ఆతర్వాత చాలరోజులకు సీతాపతికి తెలిసింది. పెద్దపెద్దలాయర్లలో చాలా మందికి అలాంటి బ్రోకర్లు ఏదో ఒకరూపంలో వుంటూ వుంటారని.

సీతాపతి అయిదుసంవత్సరాల ప్రాక్టీసులో అర్జించింది — [illegible] వెలిసిపోయిన కోటు, చినిగిపోయిన [illegible] అప్పు, (దండాలు పెట్టారు చేసేటప్పుడు) సీనియర్ అడ్వొకేటు అనేపేరు... వీటితో పాటు ఆకలిజీవితం, తిరుగుబాటు లేనంత మాటలు. ఇవీ. అతనికి అప్పులు పుట్టడం కూడా అతికష్టమైపోయింది. పెద్దమ్మాయికి అప్పుడే ఎనిమిదేళ్ళు నిండిపోయాయి. ఈ విషయాలు సీతాపతిని మరింత పిచ్చివానిగా చేసినయ్.

ఉన్నపళంగా సీతాపతి ఎవరికీ చెప్పకుండా వూరువదలి వెళ్ళిపోయాడు.

* * *



"రెండు తీయాలిసార్. ఒకటి నా పైపన్ను, రెండోది ఇంటిపన్ను..."

-చిత్రకారుడు : శ్రీ జి. భగవాన్ (బందరు)

రంగారావుగారికి ఏలూరు అసిస్టెంటు సెకండుక్లాసు మేజిస్ట్రేటుగా బదిలీ చేసినారు. ఇల్లు వగైరాలు చూసుకొన్న తర్వాత సంసారము తీసికొని రావచ్చునని రంగారావు ఒకబోల్టాల్ తో ఏలూరు చేరుకొన్నారు. రావడం తిన్నగా కోర్టుకే వచ్చారు. అదో అధికారము. కోర్టుకి రాగానే మేజిస్ట్రేటు బెంచి అతనికి ఎదురుగావచ్చి నమస్కారం చేశాడు. రంగారావు ఆప్యాయంగా చూచి తెల్లబోయాడు. అతన్ని ఎక్కడో చూచినట్లు. కాని ఎంతప్రయత్నించినా గురుతుకు రాలేదు. కాని ఏదో తెలియని ఆవేదన రంగారావుని బాధించసాగింది. ఆ ముఖాన్ని తాను ఎప్పుడో ఎక్కడో చాలారోజులక్రిందట చూచినట్లు, అతనికి తనకూ గతిస్మృతి పరిచయం వున్నట్లు తన అంతరాత్మ చెబుతూవుంది. అందుకే రంగారావు అయిదునిమిషాలు ఆ ముఖాన్ని తేరిపారచూచి "మీపేరు" అని అడిగారు.

ముడుతలుపడిన చర్మం, కృశించిన శరీరం, అలసిపోయి నీరసించిన కళ్ళు, పాలిపోయిన ముఖం జీవితంలోని కష్టాల నన్నింటినీ కాచి వడపోసినట్లు కనబడే ఆ ముఖాన్ని చూచి మేజిస్ట్రేటు వంక చూశాడు. "మీరు నాకు బాగా తెలుసు. మీరు కొంచెం ఆలోచిస్తే తెలుస్తుంది గురుతుకు రావచ్చు. నాపేరు సీతాపతి. పూర్తి వివరాలు ఛాంబర్స్ లో విన్నవించుకొంటాను" అని తల వంచుకొని ఛాంబర్స్ వైపుకు వెళ్ళిపోయాడు.

రంగారావు తెల్లబోయాడు. ఇది కలా! నిజమా! సీతాపతిని తాను యీవిధంగా చూడాలేమిటి! సీతాపతి — నాల్గు నాళ్ళ గారి ముఖ్యస్నేహితుడు. నాల్గు నాళ్ళ

గారితో కలిసి అప్రెంటీస్ చేసి, కొన్నాళ్ళ పాటు జిల్లాకోర్టులో వాళ్ళనాన్న, సీతాపతి అడ్వొకేట్లుగా ప్రాక్టీసుచేశారు. ఇతడు మద్రాసురాష్ట్రంనుంచి ఎప్పుడు వచ్చేశాడు. ఈ వుద్యోగం ఏమిటి?...ఇలా తనకై తానే ప్రశ్నించుకొంటూ రంగారావు త్వరత్వరగా ఛాంబర్‌లోనికి వెళ్లి పోయారు.

వెళ్ళి కూర్చోగానే "సీతాపతీ! నీకు మానాన్నగారు తెలుసా?" అని ప్రశ్నించాడు; అంతకుమించి యింకేమీ అడగడం యిష్టంలేక.

సీతాపతికి కళ్ళనిండా నీళ్లు తిరిగినయ్. అతను నీరసంగా చిన్న నవ్వు నవ్వాడు: "ఇన్నాళ్ళవరకూ ఎవరూ నన్ను గుర్తించలేదు. ఈనాటికి మీచే గుర్తింపబడ్డాను. ఈనాడు యీ ఉద్యోగంలో నేను ఎంతో సుఖంగా వున్నాను. ఇలాగే ఎవరికీ తెలియకుండా యీ నాజీవితాన్ని యిలా పూర్తి చేద్దామనుకొన్నాను. మీనాన్నగారు, నేను, అప్రెంటీస్ చేసేటప్పుడు, ప్రాక్టీసు చేసే రోజుల్లో ప్రతిరోజూ మీ యింటికివచ్చే వాడిని. మీ రప్పుడు హాయ్యర్ ఫారమ్స్ చదువుతూ వుండేవారు".

"అవును. ఇప్పుడు బాగా గుర్తుకువచ్చావు. నన్ను ఎప్పుడూ వెంటబెట్టుకొని తిరుగుతూ వుండేవాడివి. మూడుసంవత్సరాలు ప్రాక్టీసు చేయగానే మా నాన్నగారు జిల్లా మునసబు అయ్యారు. మేము వూరు వదలి వెళ్ళి పోయాము."

"నిజమే! ఆ తర్వాత యింకొక మూడు సంవత్సరాలు నేను ప్రాక్టీసుచేసి మానేయ్యను. నాకు జీవితంమీద విరక్తి పుట్టింది. అలా ఎన్నాళ్లు ప్రాక్టీసుచేసినా నా బ్రతుకు దుర్భరమని తోచింది. ఇంట్లోని నగలూ, వస్తువులూ...అన్నీ అమ్మివేసి అప్పులుతీర్చాను. చివరకు 'లా' పుస్తకాలు,... గౌనుతో సహా అమ్మివేశాను. నిరర్థక చదువులకు సాక్షులైన డిగ్రీలు, ఎస్. ఎస్. ఎల్. సి సర్టిఫికెట్లు తగులబెట్టివేశాను. అడ్వొకేటు కంటే ప్రస్తుతం నేను చేసే యీ జవాను ఉద్యోగమే నాకు నాలుగు డబ్బులు తెచ్చి యిస్తోంది. కాని యీ ఉద్యోగానికి నేను మద్రాసురాష్ట్రంలో నోచుకోలేను. అక్కడ అడ్వొకేటుగా తెలిసిన వారు ఎవరూ యిలాంటి ఉద్యోగం యివ్వరు. అందుచేత అక్కడనుంచి బయలుదేరి ప్రస్తుత ఆంధ్రరాష్ట్రంలోపడ్డాను. అవకాశం దొరికిన ప్రతి ఉద్యోగంచేశాను. అలా కొన్ని సంవత్సరాలు గడిచిపోయాయి. చివరకు యీ జిల్లాలోని ఒక జడ్జీగారు ఆశ్రయంయిచ్చారు. నేను చదువుకొన్నాననిగాని, గౌరవ కుటుంబీకుడనని గాని చెప్పలేదు. అందుచేతనే యీవిళ్ళ బంట్రోతు ఉద్యోగం తేలికగా దొరికింది. నాలుగు సంవత్సరాలనుంచీ యీ ఉద్యోగంలో వున్నాను. కొట్టివేసిన




కుమారి లాకాని దోమ

పెంటలపాడు మురికిగుంటలో ఆషాఢ అమావాస్య క్రొత్త మంగళవారము నాడు అశుభ లగ్నములో జన్మించింది. చిన్నతనము నుండే దురుక్కు-మనేలా కుట్టడము మొదలుపెట్టింది మలేరియా కాలేజిలో ఉన్నత విద్యాభ్యాసమునకు వెళ్లి మలేరియాలజీలో ఫస్ట్ క్లాస్ ఆనర్స్ డిగ్రీ పొందింది. 'మానవజాతిలో తిరుగులేని విధముగా మలేరియాను ఎలా వ్యాపింపచేయవచ్చును' అనే ఘనమైన వ్యాసమునకు 'అనోఫిలిస్' ప్రైజ్ పొందింది. మానవులకు మలేరియా కలిగించుటలో ప్రపంచపు రికార్డ్ స్థాపించింది. అయినా పాపం...

ఒకనాటి రాత్రి ఫ్లిట్ ఆయుధదారుని చేతిలో ఆమె పరలోకగతురాలైంది!

ఫ్లిట్‌లో అతి శక్తివంతమైన కీటకనాశకములు కలిసి పనిచేస్తాయి కనుక ఇండ్లలో రోగములను తీసుకువచ్చే కీటకములన్నీ నాశనమవుతాయి! పేరుగాంచిన ఎరుపు, తెలుపు మరియు నీలి రంగు డబ్బా చూచి నేడే ఫ్లిట్‌ను కొనండి!



స్టాండర్డ్-వాక్యూమ్ ఆయిల్ కంపెనీ
(పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో సంస్థాపింపబడినది)

JWT-V. 72

బ్రతుకనేర్చినవాడు

ప్రతికేసులోని ముద్దాయి నాకు ఒక రూపాయి యీనాముగా యిస్తారు. ఎలా లేదన్నా యీ రూపంలో రోజుకు మూడు, నాలుగు రూపాయిలు వస్తయ్. వాయిదాలు త్వరగా వేయించుకొనడానికి, పూచీకత్తులు త్వరగా తీసికొనడానికి, వేరే పిటీషన్లు వగైరాలకు ఒకటే ... రెండు రూపాయిలు వస్తూనే వుంటయ్. జీతం ఎలాగూ వున్నదాయె. పండుగలకు అడ్వొకేట్లు యిచ్చే మామూళ్ళతోనే ఆ పండుగలు వెళ్ళిపోతున్నయి. ఇలా నా కుటుంబం లేలికగా జరిగిపోతూ వుంది. అదృష్టం వున్న వాలలో ఒక పాతికో, పరకో వెనకేసుకొంటున్నాను కూడాను. ఇలా, కాలం జారిన కాలం వెళ్ళిపోతూవున్నది. యిక్కడకు వచ్చే అధికారులు ఆంధ్రదేశంలోని వారు కావడంచేత నేనెవరైనదీ ఎవరికీ తెలియదు. మీరు యిలా ఎలా వచ్చారో... ”

“ మా అన్నగారు రిటైర్ అయ్యాక ఆంధ్రా హైకోర్టులో ప్రాక్టీసు పెట్టినారు. నేను వారిదగ్గరే ప్రాక్టీసు చేస్తూ యీ ఉద్యోగానికి సెలెక్టు అయ్యాను. ”

యింతలో క్రొత్త మేజిస్ట్రేటుగారిని కలసికోడానికి గుమాస్తాలు అందరూ రావడంతో వాళ్ళమాటలు ఆగిపోయినయ్.

* * *

సీతాపతి యీ నాటికీ బిళ్ళ బంట్రోతుగానే బ్రతుకుతున్నాడు. రంగారావు కూడా తానున్నంతకాలం సీతాపతి విషయం ఎవరికీ చెప్పలేదు.

* * *

సీతాపతి కోర్టుకు వచ్చే అడ్వొకేట్లను ప్రతిరోజూ చూస్తూనే వుంటాడు. కేసులు జరుగుచున్నప్పుడు ఓప్రక్క ఓరగా కూర్చొన్న సీతాపతి ఆ అడ్వొకేట్లనందర్నీ అర్ధనిమీలిత నేత్రాలతో చూస్తూ, అదోక విధంగా ఆలోచిస్తూ పరధ్యాన్నంగా కూర్చొంటాడు. అతన్ని చూచి అడ్వొకేట్లు ‘సీతాపతి కునిపాట్లు పడుచున్నాడు.’ అని అనుకొంటారే గాని అతని ఆలోచనల లోని లోతులు ఎవరికి తెలుస్తయి గనుక. అతడు కొన్నాళ్ళపాటు అడ్వొకేటుగా జీవితంలో కునికిపాట్లుపడి యీనాడు కళ్ళు తెరచాడు. కాని యిప్పటికీ అడ్వొకేట్లమనే ఆత్మవంచనతో, మిథ్య అహంభావముతో చావలేక బ్రతికే కళ్ళు తెరవలేని కొందరి అడ్వొకేట్లకు తాను యింకా కునికిపాట్లు పడుతున్నట్లుగానే కనుపిస్తూ వుంటాడు. వింజమూరి. ★



24-8-60 బుధవారం మొదలు 30-8-60 మంగళవారం వరకు.

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ప్రస్తుతం చాలా నిబ్బరంతో ఉండటం అవసరం. ముఖస్తుతి మాటలను నమ్మి శ్రమకరమైన పనులలో దిగవద్దు. ప్రయాణాలు చేయవలసి వస్తుంది. డబ్బుకు సంబంధించిన కలహాలు రాగల అవకాశాలున్నవి. దూరముందున్న బంధుమిత్రులవద్దనుంచి ఆదుర్దా కలిగించే వార్తలు తెలుస్తవి. మీ నిత్యకృత్య విషయాలలో అశ్రద్ధవల్ల పనులు తాత్కాలికంగా ఆగిపోతవి. ఉదారహృదయంగల పెద్దమనుష్యులతో పరిచయం లభిస్తుంది. పిల్లలకు అనారోగ్యం చేస్తుంది. వారం రెండవభాగంలో తలవని తలంపుగా ఒక కొత్త ప్రమాదాన్ని ఎదుర్కొని జాగ్రత్తగా తప్పించుకోగలుగుతారు. 26, 27 లలో వినోదాలు, ఊరపాట్లు చేయటం.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పా.)

ధనవిషయంలో ఎంతజాగ్రత్తగా ఉందామనుకున్నా తెలియకుండా ఖర్చులు వచ్చిపడుతవి. గౌరవం, ఆడంబరం నిమిత్తం సుఖాన్ని మరచిపోవలసి వస్తుంది. ఈ వారంలో విశేషంగా ప్రయోజనంలేని కార్యక్రమాలతో సరిపోతుంది. అందువల్ల అసంతృప్తిమాత్రం పోదు. మీ వృత్తి ఉద్యోగాలలో అనుకూల వాతావరణం కనుపిస్తుంది. విలువగల వస్తువులు కొనే ప్రయత్నాలు నెరవేరవు. కొన్ని సందర్భాలలో నీచులతో స్నేహం చేయవలసి వస్తుంది. అయితే జాగ్రత్తగా ఉండటం మంచిది. ఇతరుల కలహాలలో జోక్యం కలిగించుకోవలసి వస్తుంది. 25, 26 లలో సంఘ గౌరవం, బంధువులరాక, ధనలాభం.

మిథునం :

(మృగశిర 3, 4 పా. ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ముందు నిర్ణయం లేకుండా సమయానుకూలంగా పనులు సాగించుకొంటూ ఉంటారు. అయితే ఖంగారుమాత్రం తప్పదు. ఆదాయం పెరుగుతుంది. ఇంతకుముందు నిర్ణయించుకున్న అభిప్రాయాన్ని మార్చుకోవలసి వస్తుంది. తొందరపడి చేతిలో ఉన్న డబ్బు ఖర్చుచేయటంవల్ల ముఖ్య అవసరాలకు ఇబ్బందిపడవలసి వస్తుంది. మీ సలహా నిమిత్తం ఎదురుచూచే మనుష్యులు ఉంటారు. అధికారులవల్ల అనుకూలత ఉండదు. వృత్తిలో కలహప్రసంగాలురాగల అవకాశాలున్నవి. కట్టావ్యాపారం వంటి పనులలో ప్రవేశించవద్దు. వారం రెండవ భాగంలో దేహశ్రమ అధికమవుతుంది. 27, 28 తేదులలో ధనలాభం, కార్యసిద్ధి, దుబారా ఖర్చులు.

గ్రహస్థితి

వృషభంలో అంగారకుడు, సింహంలో సూర్య బుధ రాహువులు, సింహ కన్యలలో శుక్రుడు, ధనుస్సులో గురు శనులు, కుంభంలో కేతువు, సింహ కన్య తులా వృశ్చికాలలో చంద్రుడు.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

తరచూ మీ ఉత్సాహానికి భంగం కలిగించే వార్తలు తెలుస్తు ఉంటవి. ఏ సందర్భంలో ఎందువల్ల కలహాలు వస్తవో ముందుగా తెలుసుకోలేకపోతారు. అయితే బుద్ధిబలంతో మీ మాటను నిలబెట్టుకోగలుగుతారు. ఆదాయం ఇంతకు ముందుకన్నా మేలుగా ఉంటుంది. శుభ భోజ్య కార్యాలలో పాల్గొంటారు. ఈ సమయంలో ఖర్చుచేసే ప్రతి పైసాకూ తగినంత ప్రయోజనం పొందగలుగుతారు. అనేక మందికి సహాయం చేయగలుగుతారు. ఇతరులవద్దనుంచి చేరవలసిన వస్తువులు కాని, డబ్బు కాని సకాలంలో చేరదు. పిల్లలమూలంగా ఆనందము, సుఖము లభిస్తవి. వస్త్రాలు, ఆభరణాలు మొదలయినవి కొనే అవకాశాలున్నవి. 24, 25 తేదులలో బంధు విరోధం ఆదాయ భంగం, దుబారా ఖర్చులు.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

అకస్మాత్తుగా ఉద్రేకంవస్తూ ఉంటుంది. కార్యభారం విశేషంగా ఉంటుంది. ప్రతి విషయంలో మీరు పూర్తిగా ఆశవదులుకునే సమయంలో ఆయా పనులు అనుకూలిస్తూ ఉంటవి. మీ ఆరోగ్యం సరిగా ఉండదు. లోగడ మీరుచేసిన పనులు ఈ సమయంలో ఫలితాన్ని ఇస్తవి. తూర్పు దిక్కునుంచి అనుకూలవార్తలు తెలుస్తవి. వృత్తికి సంబంధించిన కార్యక్రమాలలో ఆడంబరం పెరుగుతుంది. కాని, పోటీ ఎక్కువగా ఉంటుంది. విద్యార్థులకు బుద్ధి చురుకుగా ఉంటుంది. వ్యాపారస్తులకు లాభకరమైన కాలం. ధన విషయంలో నిర్మొహమాటంగా ఉండటం అవసరం. ధర్మచింతన పెరుగుతుంది. 29, 30 లలో మిత్రులకు చిక్కులు వచ్చినట్లు తెలుస్తుంది. వ్యవహార విషయాలలో అవకతవకలు.

* * *

కన్య

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

ప్రస్తుతం అన్నివిధాలా చిక్కులను ఎదుర్కోవలసిన సమయం. ఆదాయంకంటె ముందుగా ఖర్చులు వచ్చిపడుతవి. సాధ్యమైనంతవరకు కార్యభారం తగ్గించుకోనటం మంచిది. ప్రయాణ సూచనలున్నవి. దూరముందున్న బంధువులవద్దనుంచి అశాంతికరమైన వార్తలు తెలుస్తవి. ఇంతకుముందు నుంచి మీరు ఆశపెట్టుకుని ఎదురుచూస్తున్న పనులు ఈ సమయంలో గౌరవంగా జరుగుతవి. కాని, ధనలాభం మాత్రం ఉండదు. కోర్టు కచేరీలలో పనులు సులభంగా జరుగుతవి. యంత్రాలు మొదలయినవి కొనే ప్రయత్నాలు ఫలిస్తవి. కుటుంబంలోని వారితో స్పర్ధలు రాకుండా చూచుకోనండి. 26,27, 28 తేదులతో వ్యవహార పరిష్కారాలకు అనుకూలం. సంఘ కార్యాలు, అకస్మాద్ధనలాభం.

* * *

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

క్రమంగా మనోధైర్యం పెరుగుతుంది. తలచిన పనులు సక్రమంగా జరుగుతవి. వృత్తిలో పోటీదారితో ఉంటున్న పోటీ తొలగిపోయి మనశ్శాంతి లభిస్తుంది. ఎటువంటి సమస్యనైనా సులభంగా పరిష్కరించ గలుగుతారు. ముఖప్రీతిమాటలతో మీవల్ల పని సాధించుకునే పెద్దమనుష్యులు తటస్థపడతారు. జాగ్రత్తగా ఉండండి. దైవకార్యాల నిమిత్తం ఖర్చులు పెరుగుతవి. తలవని తలంపుగా కుటుంబంలోని వారికి అనారోగ్యం చేయటంవల్ల ఆదుర్దా కలుగుతుంది. ధనసంబంధమైన చిక్కులు క్రమక్రమంగా తొలగి స్థిమితం లభిస్తుంది. ఇతరుల కార్యభారం జాగ్రత్తగా తొలగించుకొనటం అవసరం. ఈ సమయంలో ఇతరులచేతికి పోయిన వస్తువులు సక్రమంగా తిరిగి రాకపోవచ్చు. 25, 26 లలో ప్రయాణసూచనలు ఆలోచనలకు వ్యతిరేకమైన కార్యక్రమాలు.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ).

సాధారణంగా మీరు చేసే ప్రతిఆలోచనా శీఘ్రంగా ఒక రూపంలోకి రాగల సమయం. అయితే ఇతరుల మాటలను పాటించటంవల్ల లేనిపోని చిక్కులను ఎదుర్కోవలసివస్తుంది. స్వబుద్ధితో ముందుకు పోవటం మంచిది. ఉత్తముల సహవాసం లభిస్తుంది. విశేషంగా ధనాన్ని వినియోగించ తగిన పనులలో ఆసక్తి కలుగుతుంది. అనుభవంలో అతిముఖ్యవిశేషాలను తెలుసుకోగలుగుతారు. మధ్యవారిమాటలను నమ్మి కలహప్రసంగాలకు పోవద్దు. వృత్తివ్యాపారాలలో మీ బుద్ధిబలంతో ఇతరులకు సహాయం చేయగలుగుతారు. ధనాదాయం పెద్దగా ఎదురు చూడదగిన సమయం కాదు. వారాంతంలో అధికశ్రమవల్ల విసుగుదల పెరుగుతుంది. 24, 25 లలో క్రొత్త పనులయందు ఆసక్తి లాభవార్తలు.

* * *

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

తరచు సంఘకార్యాలలో పాల్గొంటు ఉంటారు. గౌరవంతోపాటు ఆదాయం కూడా పెరగగల సమయం. అధికారులతో పరిచయం లభిస్తుంది. ప్రశాంతంగా ఉండాలని ప్రయత్నించిన కొద్దీ కార్యభారం పెరుగుతూ ఉంటుంది. విశేష లాభాన్ని ఎదురు చూడటంవల్ల చివరకు స్వల్పలాభాన్ని కూడా వదులుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ సమయంలో పట్టుదలలు పెంచుకొనటం మంచిదికాదు. కుటుంబంలో సుఖసంతోషాలు లభిస్తవి. వ్యవహార విషయాలలో మీకు వ్యతిరేకంగా ఉంటున్న మనుష్యులు మిమ్ములను అనుసరిస్తారు. ఆయుధాలు, యంత్రాలు వినియోగించటంలో జాగ్రత్తగా ఉండటం అవసరం. 27, 28 తేదులలో వృత్తిలో అభివృద్ధి. అధికారులవల్ల ఆదరణ.

* * *

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

విశ్రాంతి లేకుండా పనిచేస్తు ఉంటారు. ఫలితం పొందే సమయంలో ఆటంకాలు వస్తు ఉంటవి. బయటవారితో చెప్పుకొనటానికి అవకాశంలేని చిక్కులను ఎదుర్కోవలసి రావచ్చు. మీమాట న్యాయసమ్మతంగానే ఉన్నా ఈ సమయంలో ఉపయోగించే అవకాశాలు తక్కువ. ఇతరులనుగురించి హామీలు పైన పెట్టుకొనటం మంచిదికాదు. అన్ని సందర్భాలలోను చూచి చూడనట్లు తటస్థభావంతో ఉండటం అవసరం. ఖర్చులు మాత్రం మామూలుగానే ఉంటవి. ముందు ఎప్పుడో లాభించగ పనులు జరుగుతవి. శుభవార్తలు తెలుస్తవి. ఒక సమయంలో కనుపించిన ఉత్సాహం మరొక సమయంలో ఉండదు. మిమ్ములనుగురించి అపవాదులు ప్రచారం అవుతున్నట్లు తెలుస్తుంది. 24, 25, 26 లలో వస్త్ర సంబంధమైన ఖర్చులు, వృత్తి వ్యాపారాలలో కొద్ది అనుకూలత, క్రమ.

* * *

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

ఇతరులతో కలిసి చేసేపనులలో మోసం జరుగకుండా చూచుకొనటం అవసరం. ఆదాయం బాగా ఉంటుంది, సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. మనస్సులో తరచు ఆందోళన కలుగుతు ఉంటుంది. అందువల్ల మీ స్వంత కార్యక్రమాలు ఆలస్యంగా జరుగుతూ ఉంటవి. మీకు ఇష్టం లేకపోయిన ఇతరుల బలవంతంవల్ల కార్యభారం పైన వేసుకోవలసి వస్తుంది. దూరపు ప్రయాణాలు అనుకూలిస్తవి. నౌకరులు మొందలయినవారి వల్ల నష్టం కలుగుతుంది. కుటుంబంలోని వారి అనారోగ్యకారణాలవల్ల ఆందోళన కలుగుతుంది. ఇతరులకు వ్రాసే ఉత్తరాలలో పొరపాట్లు జరుగకుండా చూచుకొనటం అవసరం. 28,29 లలో స్వశక్తితో కార్యసిద్ధి గొప్పవారితో మైత్రి.

* * *

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

మీరు అన్ని విధాలా గౌరవమైన స్థితికి రాగలుగుతారు. మనస్సుకు ఉత్సాహం లభిస్తుంది. అకస్మాత్తుగా జరిగే కొన్ని పనులు తృప్తికరమైన ఫలితాన్ని ఇస్తవి. మీ తొందరపాటువల్ల తోటి వారి మనస్సును బాధించటం జరుగుతుంది. మీ అంతరంగిక విషయాలలో స్నేహితులు కలుగ జేసుకొని వ్యవహరించటంవల్ల చిక్కులు రాగల అవకాశాలున్నవి. లోగడ మీరుచేసిన వాగ్దానాలవల్ల ఈ సమయంలో ఖర్చులు పెరుగుతవి. వృత్తి వ్యాపారాలలో శ్రమకు తగిన ఆదాయం లభిస్తుంది. పుణ్య కార్యాలు జరుగుతవి. వారాంతంలో మీ ఆరోగ్యం బాగుంటుంది. కోర్టుకచేరీలలో అనుకూలత తక్కువ. ముఖ్యమైన పనులు నౌకరులమీద వదలి అశ్రద్ధగా ఉండవద్దు. 29,30 తేదులలో సంఘంలో గౌరవం. వ్యవహారపరిష్కారాలు, మిత్రలాభం. ★

-దైవజ్ఞ పోతూరి శ్రీరామమూర్తి

ఈవారము ధరలు:

బంగారు ధర ఈ వారంలో తగ్గుదలలో ఉంటుంది. 29, 30 లలో కొద్దిగా పెరగవచ్చు. వెండిధర 25, 26 తేదులలో కొద్దిగుంది.

పసుపుధర 28, 29 లలో తగ్గేసూచనలున్నవి. వేరుశనగపప్పు ధర వారం మొందటిభాగంలో పెరుగుదల వస్తుంది. వేరుశనగ నూనెధర గతవారం వలెనే ఉంటుంది.

నువ్వులనూనెధర కొద్దిగా మంది వస్తుంది. (26 పైగా) గోధుమలకు గిరాకీరాగల అవకాశా లున్నవి.

మిర్చిధర గతవారంవలెనే ఉంటుంది. ప్రత్తిధర కొద్దిగా తగ్గుతుంది.



పిచ్చి నిర్ణయం

ఎల్. అనంతలక్ష్మి



ఆరామకుర్చీల్లో కూర్చుని రామనాథం విశ్వనాథం మాట్లాడు కొంటున్నారు.

"బావగారూ! మా అబ్బాయి మధు చాలా గట్టివాడు లెండి, తెలివైనవాడు. వాడు ఒకళ్ళమాట నమ్మడు. విని మోసపోడు. మా వంశంలో ఇటువంటివాళ్ళు లేరని మా అమ్మ చెప్తుంటుంది. నిజంగాకూడా వాడు అంతేనుమా" అని విశ్వనాథం రామనాథంతో అన్నాడు.

"ఐతే ఒకరి కొకరు బాగానే జతపడ్డారు. మా ఉమకూడా మీ మధులాగానే ఒకళ్ళ మాట తేలిగ్గా నమ్మదు. విని మోసపోదు. ఒకసారి ఏమైందనుకొన్నారు బావగారు, ఉమ కాలేజీకి ఒక నడివయస్సావిడ వచ్చింది. చేతిలో చంటిపిల్ల ఉన్నది. ఆమె అందరి తోను 'బాబూ ఇవాళ్టికి నేను 18 రోజుల బాలింతరాలిని. ఏమైనా సాయం చెయ్యండయ్యా' అని స్టూడెంట్సు అందరిదగ్గరా డబ్బు వసూలు చేస్తుంది. చివరికి మా అమ్మాయివాళ్ళ క్లాసులోకివచ్చి అడిగిందట. మా అమ్మాయి ఆ అమ్మాయిని చూసి ఏమను కొందోగాని ఆమె జుట్టుపుచ్చుకు లాగింది. [illegible] పెట్టుకొన్న విగ్గు కాస్తా ఊడొచ్చింది. తర్వాత ఆ కాలేజీవాళ్ళు ఆ అబ్బాయికి బడితపూజచేసి ఉమను ఘనంగా సన్మానించారు." అన్నాడు రామనాథం. ఆమాటా ఈమాటా చెప్పుకొన్న తరువాత రామనాథం పనుందని వెళ్ళిపోయాడు.

* * *

"అమ్మగారూ".

"అమ్మగారూ, తలుపు తియ్యండమ్మా!"

"ఎవరూ?" వంటింట్లో పనిచేసుకొంటున్న ఉమ అక్కడ్నించి లేవకుండానే అడిగింది.

"నేనే, రామయ్యను."

ఉమ తలుపుతీసి, "అయ్యగారు ఎప్పుడు వస్తానని చెప్పా"రని అడిగింది.

"సాయంత్రమో రేపు ఉదయమో వస్తానని చెప్పారండి. నేను ఇంటికి వెళ్తున్నానమ్మగారూ, తలుపు జాగ్రత్తగా వేసుకోండి" అని రామయ్య వెళ్ళిపోయాడు.

అతను వెళ్ళినతరువాత ఉమ తలుపుగడియ వేయకుండా దగ్గరగావేసి వంటగదిలోకి తిరిగివెళ్ళింది.

ఉమ భోజనము చేస్తోంది. ఇంతలో బెడ్ రూములోనుంచి రేడియోలో పాట శ్రావ్యంగా వినిపిస్తోంది. ఉమ ఆశ్చర్యపోయింది. ఇంట్లో ఎవరూలేరు రేడియో ఎవరు పెట్టారబ్బా, అనుకుంటూ తొందరగా చేయికడుక్కొని హాలులోకి వచ్చింది. హాల్లో ఎవరూ లేరనుకుంటూ బెడ్ రూమ్‌లోకి చూసింది. రేడియో టేబుల్ ముందున్న కుర్చీలో పాతికేళ్ళ యువకుడు కూర్చుని దువ్వెనతో తల దువ్వు కొంటున్నాడు. ఉమను చూడగానే ఆ అబ్బాయి "పిన్నీ అందరూ కులాసాగా ఉన్నారా! బాబాయి ఏడీ?" అని అడిగాడు.

ఆ అబ్బాయిని ఉమ ఎప్పుడూ చూడలేదు. బహుశా తన భర్తదగ్గర బంధువు అయి ఉంటాడు. లేకపోతే అంత చనువుగా తనను పిన్నీ అని ఎందుకు పిలుస్తాడు అని అనుకొని "మంచినీళ్ళు కావాలా? ఇంటివద్ద అంతా కులాసాయేనా అని" ఎదురు కుశలప్రశ్న వేసింది.

"అక్కర్లేదు పిన్నీ. ఇప్పుడే భోజనముచేసి వచ్చానండి. ఏమీ అక్కర్లేదు" అని కుర్చీలోంచి లేచాడు.

"మీ బాబాయి ఊళ్ళో లేరు. సాయంత్రానికి వస్తారు. కూచోండి" అని అక్కడ నుంచి తనరూమ్‌లోకి వెళ్ళింది. కుర్చీలో కూర్చుని పెళ్ళిలోకూడ చూసిన గుర్తులేదు ఎవరై ఉంటారబ్బా అని ఆలోచిస్తూ కూచుంది. గోడ గడియారం రెండుగంటలు కొట్టేటప్పటికి ఉలిక్కిపడి ఈలోకానికి వచ్చింది. వెంటనే లేచి కాఫీకి కుంపటి అంటించి నీళ్ళుపెట్టి హాలులోకి వెళ్ళింది. హాలులో ఎవరూ లేరు. బెడ్ రూములోకి చూసింది. అక్కడా అతను లేడు. ఏమైనాడా [illegible] అనుకుంటూ





టేబుల్ దగ్గరకు వెళ్ళి చూసింది. ఆమె మొహంలో భయం కనిపించింది. ప్రొద్దున నీళ్ళు తోసుకుంటూ టేబుల్ మీద రిస్టువాచీ పెట్టి వెళ్ళినట్లు గుర్తుంది. ఏమైందా వాచీ అనుకుంటూ టేబుల్ క్లాత్ క్రింద, టేబుల్ క్రిందా, గదంతా వెతికి చూసింది. ఆ వాచీ పెళ్ళిలో భర్త మధు ముచ్చటగా బహుమతి ఇచ్చినది. ఆ వాచీనిగురించి భర్త అడిగితే ఏమని జవాబు చెప్పాలి? ఇంకేమైనా పోయాయేమో నని పెట్టెతీసి చూసుకుంది. అందులో నెక్లెస్, ఉంగరం, నెకిల్ చైన్ రెండు పేట్ల గొలుసు కనిపించలేదు. చూస్తే ఆ అబ్బాయిలేడు. ఇది ఆ అబ్బాయి పనే అనుకుంటూ వీధి అరుగు మీద గదిలోకి చూసింది. అప్పటి ఆయన సైకిలుకూడ కనుపించలేదు. దుట్ట మంటూ వచ్చి దయ్యమై పోయినాడా ఏమీ అనుకుంది. భర్తవస్తే అంత అజాగ్రత్తేమని తిట్టి పోస్తాడు అనుకుని భయపడి గబగబా తలుపు లన్నీ వేసి తాళంవేసి వీధి తలుపుకు కూడ తాళంపెట్టి పక్కింటి అమ్మాయి నీరజకు తాళంచెవి ఇచ్చి ఆయనవస్తే వారికిమ్మని చెప్పి ఆ ఊళ్ళోనే వున్నవాళ్ళ అమ్మగారింటికి వెళ్ళింది.

ఆ సాయంత్రం మధువచ్చి తలుపుకు తాళం ఉండటంచూసి ఉష ఎక్కడకు వెళ్ళిందా అని ఆలోచిస్తూ అరుగుమీద నుంచున్నాడు. ఇంతలో, "నీరజా! బాబాయి వచ్చినట్లున్నాడు ఆ తాళం చెవి ఇచ్చిరా అమ్మా!" అని పక్కింటి వదిన గారు అంటున్నమాటలు వినిపించాయి. వెంటనే నీరజ, "బాబాయీ, తాళం చెవి ఇదిగో" అని ఇచ్చేసి మధు పిలుస్తున్నా పలకకుండా ఆడుకోటానికి పోయింది. తాళంతీసి హాల్లో టేబుల్ మీద పెట్టి బాత్ రూమ్‌లోకి వెళ్ళి కాళ్ళు కడుక్కొని తువ్వాలుతో తుడుచుకొని పడక కుర్చీలో కూర్చుని ఆ వారం వారపత్రిక తీసి చాల శ్రద్ధగా కథ మొదలు పెట్టాడో లేదో ఇంతలో "పిన్నీ తలుపు తియ్యి" అనే కేక వినిపించింది. నెమ్మదిగా కుర్చీలోంచి లేచి తలుపుతీశాడు మధు.

"మీరు మా బాబాయిగా కనుకొంటున్నాను. ఉషపిన్ని మా అమ్మకు చెల్లెలు. నా పేరు ప్రభాకర్. ఉస్మానియా యూనివర్సిటీలో బి. ఎ. ఫైనల్ ఇయర్ చదువుతున్నాను. నేను మీ పెళ్ళికి రాలేదు అప్పుడు మాకు పరీక్షలు. అందువలన రాలేదని." వచ్చినఅతను తనను తాను పరిచయం చేసుకొన్నాడు. అంతవరకు ఆశ్చర్యంలో మునిగిన మధు "అలాగా" అంటూ లోపలికి తీసుకు వెళ్ళి కూర్చోబెట్టి మంచి నీళ్ళు కావాలా, అని అడిగి కుశల ప్రశ్నలు వేశాడు. ప్రభాకర్ అతని ప్రశ్న లన్నింటికి జవాబు చెప్పి "పిన్ని ఊళ్ళో లేదా?" అని అడిగి మంచి నీళ్ళు కావాలన్నాడు. మధు మంచినీళ్ళు తీసుకురావటానికి వంట ఇంట్లోకి వళ్ళి చూసుకోకుండా మంచి నీళ్ళు కూజాను తన్నాడు.

వచ్చినట్లు ఆ జాబు తీసి ఒక పక్కన పెట్టి గ్లాసు తీసుకొని దొడ్లో కొళాయి దగ్గరకు వెళ్ళి మంచినీళ్ళు తెచ్చి ప్రభాకర్ కిచ్చాడు.

అత నీలోపల తడిరిహాచూడాలన్న మిషమీద బెడ్రూంలోకి వెళ్ళి అక్కడిపని చూసుకొని హాల్లోకి వచ్చి మధు ఇచ్చిన మంచినీళ్ళు తాగాడు. మధుతో కొంచం సేపు మాట్లాడి, "బాబాయ్, నాకు బజారులో పనుంది. అట్నుంచి అటే ఇంటికి వెడతాను. భోజనం చేసెయ్యండి. మళ్ళీ రేపొస్తాను" అన్నాడు.

విధి నిర్ణయం

"ఇవాల్టికి ఉండండి. సరదాగా భోజనం కలిసి చేద్దాము. నేనూ ఒక్కణ్ణే ఉన్నాను. ఉండండి," అంటూ మధు బ్రతిమాలాడు. కాని ప్రభాకర్ వినకుండా, "రేపొస్తాను బాబాయ్. రేపు పిన్ని కూడా వస్తుంది గదా. సరదాగా కబుర్లు చెప్పుకోవచ్చు. నీవు కూడా రా బాబాయ్ బజారు వెళ్దాం. అట్నుంచి అటు సినిమాకి వెడదాం రా," అని బలవంతం చేశాడు. కాని మధుకు మటుకు ఇంట్లోంచి కదలాలని లేదు. అందువలన, "నేను ఇప్పుడు రాను. నీవు వెళ్ళండం"టూ ప్రభాకర్ని సాగనంపటానికి వీధి గేట్ దాకా వచ్చి అతన్ని పంపించాడు. వీ డెవడురా బాబూ! ఉరుములా వచ్చి మెరుపులా మాయమైనాడు అనుకుంటూ ఇందాకా విడిచిపెట్టిన వార పత్రిక తీసి చదవసాగాడు.

ఒకగంట చదివేసరికి విసుగుపుట్టి టైమెంతైందా అని అలారం టైంపీస్ కేసి చూశాడు. అక్కడ అలారం టైంపీస్ కనిపించలేదు. అదక్కడ కనిపించక పోయేసరికి గోడ గడియారం వంక చూశాడు. అది మధ్యాహ్నం 2 గం॥ల దగ్గర ఆగిపోయింది. టైము సుమారు 6 గం॥ అవుతుందనుకొంటూ ఆ ప్రభాకర్ని కలుసుకుందామని గబగబా బట్టలు వేసుకొని వీధి తలుపు తాళం వేసి బయల్దేరాడు. ఆసమయంలో తనకో సైకిల్ ఉందని కూడా మర్చిపోయి కాలినడకనే బయల్దేరాడు.

ఊరు చిన్నదే కావటమువలన ఊరంతా తిరిగి 7 గం॥లు అయ్యేసరికి ప్రభాకర్ సినిమాహాల్ దగ్గర ఉన్నాడేమోనని మధు అక్కడికి దారితీశాడు. ఆ ఊరుకు అదొక్కటే సినిమాహాలు. అందువలన ఆ హాలును వెస్టు మెయిన్రోడ్డు అటూ ఇటూ ఉన్న షాపులు, ఆస్పత్రులు అన్నీ చూసుకుంటూ సినిమాహాలుకు వెళ్ళాడు. అతని ప్రయత్నమంతా నిష్ఫలమైనది. సరే, వచ్చినవాణ్ణి ఇందాకా వచ్చానుకదా అనుకొని టిక్కట్ కొని హాల్లోకి వెళ్ళి కూచున్నాడు. ఇంకా ఆట మొదలు పెట్టలేదు. అందువలన ఆహాలంతా ఒకసారి తిలకించాడు. ఎక్కువజనము రాలేదు. రూపాయి టిక్కట్లో తను కాక మరిముగ్గురున్నారు. అతని దృష్టి పరధ్యానంగా ఉండి ఆలోచిస్తూ కూర్చున్న ఒక స్త్రీ మీదపడింది. ఆమె ఎవరో కాదు, తన భార్య ఉష. మధు ఉషను చూడగానే షాక్ తిన్నట్టయి "ఉషా!" అని పిలిచాడు. ఆ పిలుపు ఆమెకు వినిపించలేదు. ఈసారి "ఉషా" అని కొంచం గట్టిగా కేకేశాడు. ఆకేకతో ఉష ఉలిక్కిపడి కేకవేసిం దెవరా అని నలుప్రక్కలా చూచింది, చివరికి ఆమె చూపు మధుమీద పడింది. తనభర్తను చూడగానే లేచినుంచుంది. తన ఎడంచెయ్యిని చూసుకుం దొకసారి. ఆచెయ్యి తనను వెక్కిరిస్తున్నట్టు కనబడ్డది. వెంటనే ఆచేతిని

వెనుకవైపున పెట్టుకుని నీరసంగా భర్త దగ్గరకు వచ్చింది.

"ఉషా!"

"ఏమండి?"

"ఇప్పుడు టైమెంతైంది?"

"మీవాచ్ ఉండిగదండీ. చూసుకోండని" భయపడ్తూ మెల్లగా జవాబు చెప్పింది.

"పోయింది."

"ఎలాపోయింది?"

"తర్వాత చెప్తాగాని ముందు సినిమా చూడు."


సినిమా అయిపోయింది. ఉషా మధులు ఇంటికి బయల్దేరారు. దారిలో మధు అన్నాడు:

"ఉషా. మీ బంధువులలో ఎంతదొంగ లున్నారో తెలుసా, సాయంత్రం మీ అక్కయ్యకొడుకు నంటూ ఒకతను వచ్చాడు. మీ మట్టానికి సరియైన మర్యాద చెయ్యకపోతే నువ్వేమైనా అనుకుంటావని మంచినీళ్ళు తీసుకొచ్చిద్దామని లోపలికివెళ్ళి నీళ్ళు తీసుకొచ్చేసరికి అలారం టైంపీస్, మనిద్దరి రిష్టువాచీలు, ఇంకా ఏమిటో తీసుకు పోయాడు. అయినా మీవాళ్ళకు అంత దొంగబుద్ధేమిటి?" అంటూ ఉషా వాళ్ళ బంధువులనందరిని తీవ్రంగా విమర్శించాడు.

ఆ విమర్శలతో ఉషకు చాలాకోపము వచ్చింది. "ఆ దొంగబుద్ధి మీ వాళ్ళకే, మా వాళ్ళకెవరికీ లేదు. మనము ఈఊరు వచ్చిన తరువాత మా వాళ్ళెవరూ రాలేదు. ఆబుద్ధి మీవాళ్ళకే. అసలు మా అక్కయ్యకు కొడుకులులేరు. ఉన్నది ఒక్కతే కూతురు. ఆసంగతి మీకూ తెలుసుగదా! ఎట్లానమ్మారు? ఉదయం మీరెళ్ళంగానే మీ అన్నయ్య కొడుకు నంటూ ఒక అబ్బాయి వచ్చాడు. పేరు సుధాకర్ట. నేను వంటింట్లోఉండగా స్వతంత్రంగా వచ్చి రేడియో పెట్టాడు. నేను భోజనంచేసి గదిలోకి వెళ్ళి పడుకున్నాను. 2 గం|| అయిన తరువాత కాఫీ ఇద్దామని తెచ్చి నీళ్ళు పెట్టి సావిట్లోకి వచ్చేసరికి అతను లేడు. ఇదే రూంలోకి వెళ్ళిచూస్తే నా వాచీ టేబుల్ మీద ఉన్నది కనిపించలేదు! ఒక గొలుసు, ఉంగరము, మీ సైకిల్ లేవు. మీరింట్లో లేరని మా నాన్నగారి దగ్గరకు వెళ్ళి ఊరంతా వెతికించాను. అయినా అంత దొంగబుద్ధేమిటండి? పైగా మీ అన్నయ్య కొడుకట్నాడు. తను ఆంధ్రా యూనివర్సిటీలో లెక్చరర్ గా పనిచేస్తున్నాట్ట. అంత లెక్చరర్ కి దొంగబుద్ధేమిటి" అంటూ గట్టిగా ఊపిరి పీల్చుకుంది.

ఆమె చెప్పుతున్నంతసేపూ మధు శ్రద్ధగా విన్నాడు. చివరిదాకా విన్నతరువాత నవ్వు ఆపుకోలేక పోయాడు.

"మరి నువ్వెట్లా నమ్మావు ఉషా? మా అన్నయ్యకు అసలు పిల్లలులేరని తెలుసు గదా! మా కజిన్ బ్రదర్స్ కుకూడా అంత పెద్ద పిల్లలు లేరు. అందరూ 12 ఏళ్ళలోపువాళ్ళే న్నాడు మధు నవ్వుతూ.



"ఆ సందు చివరిలోంచి వెళ్ళగలనా?"

చిత్రకారుడు: శ్రీ నేతులూరి అప్పయ్య (నరసరావుపేట)

అంత విచారంలోవున్నా గట్టిగా నవ్వుతుంటూ వీధితలుపు తాళంతీసుకొని లోపలికి వెళ్ళారు ఇద్దరూ.

* * *

రామనాథం, విశ్వనాధంగారలు ఆరు బయట పడకకుర్చీల్లో పడుకుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

విశ్వనాథం అన్నాడు "మాకారా బావగారూ, మీ అమ్మాయి తెలివి-మా అబ్బాయి తెలివి ఎట్లా తగులడాయో. ఇంతేనండి బావగారూ, ఈకాలం పిల్లలంతే. అంతా పైన పటారం లోన లొటారం. అంతెందుకూ ఉషా మధులు ఎంత తెలివైనవాళ్ళనుకొన్నామో ఆసమయంలో అంత తెలివి తక్కువవాళ్ళయ్యారు. అయినా వాళ్ళదేముందిలెండి. వాళ్ళగతి అట్లావుంది. ఆ సమయంకనే మనమైనా అట్లా చేసేవాళ్ళం. ఆ! మర్చిపోయాను. మా స్నేహితుడు ఒకాయన "టీపార్టీ"కి పిలిచాడు. మళ్ళారాత్రి 8 గం|| కల్లా వచ్చేస్తాను" అంటూ వెళ్ళిపోయాడు. ఆకుర్చీలోనే రామనాథం భోజనానికి పిలుపొచ్చేదాకా అటాగే కూర్చున్నాడు.

* * *

ఆ వారంలోనే ఉష పుట్టినరోజవటంతో మధును "ఏమండీ! నాపుట్టినరోజు వెల్లుండి. మా ఇంటివద్ద మానాన్నగారు ప్రతిపుట్టిన రోజు నా పండుగ చేసేవారు. ఈసంవత్సరం కూడా పుట్టినరోజు చేసుకుందామనివుంది. ఏమంటారు" అని అడిగింది

ఇంకా వివాహమై సంవత్సరం కూడా పూర్తికాలేదు. అందులో ప్రేమించి పెళ్ళి చేసుకొన్న సతీమణి కోరిక. పైగా వాళ్ళ తల్లిదండ్రులకు ఒక్కతే కూతురు. చాలా గారాబంగా పెరిగింది. అందువలన "సరే! గ్రాండ్ గా చేద్దాంగాని నీ స్నేహితుల అందరినీ పిలుచుకో. ఆరోజు బ్రేక్ఫాస్ట్ లో "వెజిటబుల్ పలావ్"మాత్రం ఉండాలి తెలుసా. జాగ్రత్త" అన్నాడు.

"అయితే నాకు ప్రెజెంట్ ఏమిస్తారు?"

"నీవడిగింది ఇస్తా. ఏమైనాసరే కోరుకో. నా వాగ్దానము తప్పకుండా నెరవేర్చుకొంటాను."

"నాకేమీ వద్దుగాని, మా నాన్నగార్ని కూడా ఇక్కడకు రమ్మనండి. అంతేచాలు" అంది.

అనుకొన్న సమయానికి అన్ని ప్రయత్నాలు పూర్తిఅయినాయి. ఉష స్నేహితురాండ్రంతా వచ్చేశారు. కాని వియ్యంకులు ఇద్దరూ రాలేదు. కొంచెం ఆలస్యంగానే విశ్వనాథం, రామనాథము, ఒక అపరిచిత వ్యక్తి టాక్సీదిగారు. మధు ఎదురువెళ్ళి ముగ్గురినీ లోనికి ఆహ్వానించి సోఫాలో కూర్చోబెట్టి "ఉషా! నాన్నగారు వచ్చారు. ఇలారా!" అని పిలిచాడు. ఉష గబ గబా బయటకు వచ్చింది. అక్కడున్న పెద్దల ఆశీర్వాదము లందుకొన్నది. ఎక్కడో చూసి నట్లుంది, ఎవరబ్బా ఈయన నసుకొంటూ తండ్రివైపు చూసింది. తరువాత భర్తవైపు చూసింది. అతనుకూడా ఆదేభావంతో ఉష వైపు చూశాడు. విశ్వనాథం "ఈయన మనకు దూరపుబంధువు. రామనాథంగారికి దగ్గర బంధువు. కాని వాళ్ళకు వీళ్ళకు ఎప్పుడూ రాకపోకలు లేవు. అందువలన

ఉషనుకూడా ఈయన తెలీదనుకొంటాను. పేరు సుధాకర్. పాలిటెక్నిక్‌లో లెక్చరర్" అంటూ మధుకు ఉషను పరిచయంచేశాడు. ఉషా మధులు ఒకరి మొఖము వొకరు చూసుకొన్నారు. కాని ఆ చూపులోని అర్థము ఆ ఇద్దరికీ తెలియలేదు.

ఇంతలో మధుతండ్రి "మధూ! ఇతనితో నీకేమైనా పరిచయం ఉందా బాబూ" అని అడిగేసరికి ఉలిక్కిపడి "అబ్బే లేదు" అని తమాయించుకొన్నాడు. కాని సుధాకర్ చిరునవ్వు నవ్వుతూ ఊరుకొన్నాడు.

"ఏమండీ బావగారూ! ఎందుకింత ఆలస్యము. లేవండి. అతిథులు మనకోసం ఎదురుచూస్తున్నారు!" అని విశ్వనాథంఅంటూంటే "ఉషా! ఇక్కడేం చేస్తున్నావు మమ్మల్ని వదిలి. బాగానేవుంది నీమర్యాద!" అంటూ జమున, "తొందరగా రా ఉషా! మేమింకో పార్టీకి వెళ్ళాలి. తప్పక రా!" అంటూ జలజా వచ్చి ఉషను హాల్లోకి తీసుకు వెళ్ళారు. వాళ్ళ వెనకనే రామనాథం, విశ్వనాథం, మధు బయల్దేరారు.

టీ పార్టీ చాలా ఘనంగా జరిగింది. టీ పార్టీకి ఉన్నవాళ్ళంతా రాత్రి భోజనానికి కూడా ఉన్నారు. ఇల్లంతా పనిమనుషులతోను అతిథులతోను కిటకిటలాడుతూ చాలా పండడిగా ఉన్నది. ఆమె స్నేహితురాండ్రు తెచ్చినబహుమతులు అన్నీ ఉషకు ఇచ్చారు. తండ్రీ, మామగారూ తెచ్చినవికూడా ఉషకు ఇచ్చారు. అందరితోపాటు సుధాకర్ గూడా ఉషకు ఒక నోట్ కేస్ ఇచ్చాడు. అది చాలా బరువుగా వుంది. భోజనాలు అయిన తరువాత అతిథులంతా వెళ్ళి

విధినిర్ణయం

పోయారు. సుధాకర్, విశ్వనాథం, రామనాథం ముగ్గురూ వీధి వరండాలో కుర్చీల్లో కూర్చుని మాట్లాడుకుంటున్నారు. ఉషా మధులు మాత్రము ఆ నోట్ కేసులో ఏముందో అన్న ఆతురత కొద్దీ లోపలఉండి అది తెరిచారు. అందులో ఉన్న వస్తువులను చూచి ఉషా మధులు నిశ్చేష్టులైనారు. వారి దగ్గర పోయిన వస్తువులన్నీ అందులో ఉన్నాయి.

ఇదేమైనా కానీ ఉష ధైర్యంగా, "మొన్న వచ్చింది ఆయనేనండీ" అని నెమ్మదిగా చెప్పింది. "నావద్దకు కూడా వచ్చిందీ ఈయనే ఉషా" అంటూ మధు ఉషను వీధి వరండాలోకి తీసుకువచ్చాడు. బయట ముగ్గురూ నవ్వుతూ మాట్లాడుకొంటున్నారు.

ఉషను చూడగానే రామనాథం "ఉషా, ఇకనుంచి అయినా జాగ్రత్తగా ఉండు. నీవేదో చాలా తెలివిగా ప్రవర్తిస్తావని మీ మామగారితో గట్టిగా వాదించా" నన్నాడు.

"మధూ! నీవు అంతేరా! నీవు చాలా తెలివైనవాడవని, ఎవరిదగ్గరా మోసపోవని మీ మామగారితో గంటన్నర పోట్లాడి గ్లాసున్నర మంచినీళ్లు తాగాను" అన్నాడు నవ్వుతూ విశ్వనాథం.

ఉషా మధులు సిగ్గుతో నవ్వి ఊరుకున్నారు.

ఇంతలో జవాను వేషంలో ఉన్న ఒ వ్యక్తి సైకిల్ వేసుకొని అక్కడికి వచ్చాడు. సుధాకర్ మధుతో "మధూ! మీ ఆవిడ పుట్టినరోజున మీకు నా కానుక సైకిల్. ఇదిగో తీసుకోండి" అని సైకిల్‌ను మధుకు అప్పగించాడు.

ఉష నవ్వుతూ, "బాగానే ఉన్నాయండీ మీ బహుమతులు. నేను ఇట్లాంటి వెక్కడా చూడలేదు" అన్నది. ఆ మాటలకు అందరు నవ్వారు. సుధాకర్ నవ్వి "ఆ! నాదేముందండీ. అంతా విధి నిర్ణయం. మధూ! నాకు ఆఫీసులో పనిఉంది. వెడతాను. బాబాయ్ వెళ్ళొస్తా" నంటూ కాలేజీవైపు వెళ్ళిపోతున్న సుధాకర్ వంక చూసి నవ్వుతూ ఉష "నాన్నగారూ, ఆయనెవరండీ! నేనెక్కడా చూడలేదు. చెప్పండి" అంటూ తండ్రిని ప్రశ్నించింది.

"ఉషా! ఆయనెవరో నీకు తెలీదామ్మా. నీకు వరసకు అన్నయ్య అవుతాడు. లెక్చరర్ ఉద్యోగం చేస్తున్నాడు. కాకినాడనుంచి ఈ ఊరికి బదిలీ అయింది. పదిహేనురోజుల క్రిందట మనింటికి వచ్చాడు. మాటల సందర్భంలో "బాబాయ్! ఉషయేదీ? తెలివైందేనా! ఏం చదువుతోం"దని అడిగాడు. నీగురించి చెప్తూ నీ తెలివి అల్లుడి తెలివిని రెండుగంటలసేపు ప్రశంసించి చెప్పాను. అతను మీకన్నా గట్టివాడు. మీకు బలే టోపీ వేశా"డంటూ రామనాథం గట్టిగా నవ్వాడు. అతని నవ్వుకు తక్కినవారందరూ "విధి నిర్ణయ" మంటూ శ్రుతికలిపి వరండా ఎగరగొట్టేశారు. ★

హరివంశము

ఆకట సర్వలోకంబుల కభయమిచ్చి
కావఁజాలిన వాఁడవు కన్నతల్లి
దండ్రు లిట్లార్తిఁ దలరంగఁ దలఁపవనికి
మెచ్చుగాదు నా వాక్యంబు లిచ్చగింపు॥

*　　　*　　　*

ఆదిపూతనా శకట ఘూకాదులందుఁ
జెలివిడఁగాఁచి వట్టి యగ్గలిక నేఁడు
వాత్మజాటింపు మహిత శోకాభితప్త
తైనగురులు నిశ్శోకతనందుమనికి॥

*　　　*　　　*

యది తే దేవకీ మాతా
పృథివీ వాటవత్సధారిణీ
తాం శోకసలిలే మగ్నాం
ఉత్తారయితు మర్హసి॥

అక్రూర పర్వం-2.

నందుడు ఇంటికివచ్చిన వేళకు వాకిట్లో రథం వుంది. గోపకులు గోపకామినులు ఆ రథాన్ని విచిత్రంగా చూస్తున్నారు. నందునికి ఇది యేమో అర్థం కాలేదు. అక్కడి వారిని పిలిచి "ఎవరు వచ్చారు? ఎవరిదీ రథం?" అని ప్రశ్నించాడు. అప్పుడు నందునికి అక్రూరుని రాక సంగతి తెలిసింది. తాను ఇంతకాలం దేన్నిగూర్చిన భయాన్ని పెట్టుకొని వున్నాడో, ఆ భయం ఇప్పుడు ఈ రూపంలో వచ్చింది. నందునికి అప్పుడు ఏమీ తోచలేదు. ఎవరితో ఏమి మాట్లాడాలో తోచలేదు. మెల్లిగా లోపలకు వచ్చాడు. రోహిణీదేవి వాకిట్లో కూర్చునివుంది. అభ్యంతరగృహంలో ఎవరో మాటాడుకుంటున్నారు. నందుడు రోహిణీదేవిని చూసి ఏమీ మాటాడలేకపోయినాడు. ఆవిడవద్ద నిలబడి గుండెధైర్యం తెచ్చుకొని "తల్లీ! యశోద క్షేమమా?" అని ప్రశ్నించాడు. రోహిణిఆ ప్రశ్నకు సూటిగా ప్రత్యుత్తరం చెప్పలేదు. "రేపే అనుకుంటాను మథురకు తండ్రి ప్రయాణం" అని మాత్రం అన్నది.

"మనం చేయగల్గింది ఏమి వుంది! అంతా తండ్రి ఇష్టం" అన్నాడు నందుడు.

ఆ తర్వాత నందుడు మామూలు నందుడు. అతని మనస్సు ఒక విధంగా రాయి అయిపోయింది. జరగవలసింది ఏదో జరిగితీరుతుంది. భగవంతుని ఇష్టం ఏమో జరిగితీరుతుంది. ఇందులో ఇంకో ఆలోచనకు తావులేదు. మరి భగవంతుడు ఏమి నిర్ణయంచేసినా, అన్నీ చూచుకునే చేస్తాడు. ఇక్కడ యశోదను గురించిన భయం తనకు దేనికి? ఆ కృష్ణుణ్ణి పెంచినది ఆమె. ఆమెను సంబాళించుకోవలసిన వాడు కృష్ణుడు. యశోద మాత్రం ఏమైనా పసిపిల్లయా? లోకవృత్తం తెలియనిదా? తెలియనట్లు కన్పిస్తుంది. అంతే. దానికి అన్నీ తెలుసు అనుకున్నాడు నందుడు. నందుని ఆలోచనలకు పసికట్టిందిపోలె రోహిణి అన్నది: "నందా! అన్నీ తెలిసి నీవుగూడా కలవు అయితే ఏమి లాభం. అక్రూరుడు ఏదో పనిమీద వచ్చినట్లు వున్నాడు. ముందు అది చూడు."

"అవును! తల్లీ! అవును!"

నందుడు అభ్యంతరగృహంలో ప్రవేశించాడు. అక్రూరుడు శ్రీకృష్ణుని పాదముల దరిని ఆసీనుడైవుండి ఏమో చెబుతున్నాడు. బలరాముడు నిలబడి ఆ చెబుతున్నది యేమో వింటున్నాడు. ఎవ్వరూ నందుని రాకను చూచినట్లు లేదు. అక్రూరుడు చెబుతున్నాడు! "మథురేశ్వరుడు ధనుర్యాగం తలపెట్టినాడు. మిమ్మల్ని ఆ మహామునకు వెంటబెట్టుకు రావలసిందిగా నన్ను పుత్తెంచాడు."

'అవును! అవును. మా నందయ్యగూడా రానీయండి. అప్పుడు అన్ని విషయాలు మాట్లాడుకోవచ్చు" అన్నాడు బలరాముడు.

శ్రీకృష్ణుడు అల్లన నవ్వి "నందయ్య ఇంకా రాలేదు! వచ్చాడు. రా! నందయ్యా! ఈయన అక్రూరుడు. నీకు తెలుసును గదా! శ్వఫల్కభోజుని తనయుడు. ఈయన్ను దానపతి అని గూడా అంటారు. కంస మహారాజు ఈయన్ను ఇప్పుడు మనదగ్గరకు ఒక్క పిలుపుతో పుత్తెంచాడు."

అంతా నందునివంక చూచారు. సర్వ మమకారాలను త్రెంచుకున్న యోగి ఎట్లా ఉంటాడో అట్లా వున్నాడు నందుడు అప్పుడు. అతణ్ణి అట్లా చూడగా అక్రూరునికి ఆశ్చర్యమూ అయింది. దుఃఖమూ కల్గింది. సంతోషమూ పుట్టుకు వచ్చింది. "నందా నందా! నీవు మా వసుదేవునికి కూర్చిన మిత్రానివి. నీకు నేను ఏమి చెప్పగలను! అయినా మథురేశ్వరుని ఆజ్ఞలు విన్పించక తప్పదు. తక్కిన గోపవృద్ధులను గూడా పిలిపించు." అన్నాడు.

నందుడు ముందు ఏమీ మాట్లాడలేదు. కళ్ళతో అందరిని ఒక్కసారిగా, ఒకొక్కరిని ఒకొక్కసారిగా ఆ ముగ్గురిని తిలకించాడు. తిలకించి ఇట్లా అన్నాడు: "దానపతీ! నువ్వు మమ్మల్ని క్షమించాలి. మా పిల్లలు పసివాళ్ళు. వారికి రాజపురుషులను మర్యాదచేయవలసిన తీరులు ఇంకా అలవడలేదు. వనౌకసులుగదా ఇంతవరకు వారు. మీకు స్వాగతం సరిగ్గా ఇచ్చారా! మంచి ఆసనం అర్పించారా? విధివత్తుగా పాద ప్రక్షాళనాదికమైన మర్యాదలు నడిపించారా! మధుపర్కాలు కట్టపెట్టారా! ఏదీ! ఆ మర్యాదలు మాకులలు చేసినట్లు ఎక్కడా కన్పించడంలేదు. రోహిణితల్లీ! మీరువున్న యీ యింటిలో గూడా రాచమర్యాదలు కొఱవడినాయి యేమి తల్లీ! యశోదే! ఏదీ! నీవు, నీలా ఇటురండి. రోహిణి అమ్మగారు! మీరు రావాలి. వాళ్ళను గూడాతీసుకురండి. యశోదను పాద్యం పట్టుకురమ్మనండి. ఊ! అక్రూరులవారు రాచకార్యం మీద వచ్చారు. ముందు ఈ పనులు జరిగితేనేగాని, నా మనస్సు ఆ పనులమీదకు పోదు."

అక్రూరుడు నందుని ఇంగితాన్ని చూచి ఆశ్చర్యపడ్డాడు. మెప్పుదలతో అతనివంక చూచాడు. "నందా! నాకు ఈ మర్యా

హరిత శివారాధ్య

హరివంశం


దులు ఎందుకు? దేవకీనంద నుని దర్శనభాగ్యం లభించడం కన్నా మర్యాద ఏమి వుంది?" అన్నాడు.


"అవును! అవును! దానపతీ! దేవకీనందనుని దర్శనభాగ్యం లోకోత్తరమైన విషయమే. కాని ఇది యశోదఇల్లు. యశోద బిడ్డడు రాజపురుషునికి మర్యాదలు నడిపించలేదు అంటే, అది నందుని మనస్సుకు అఘాతంగా వుంటుంది. యశోదే!"

యశోద వచ్చింది. ఆ వెంట నీల పాద్యం పట్టుకువచ్చింది. ఆ వెంట రోహిణి వచ్చింది. శ్రీకృష్ణ బలరాములు ఏమీ మాట్లాడ లేదు. 'నీలీ! ఇట్లారా! ఆ పళ్లెం అక్కడ పెట్టు. తండ్రీ! చూడు! అదిగో! ఆ ఆసనం తెచ్చి ఇట్లా వెయ్యి! స్వామి! మీరు కూర్చోండి. ఈ ఆసనాన్ని అలంకరించండి. నీలీ! ఇట్లా రా! తండ్రీ! వీరు అక్రూరులు వారు పుణ్యపురుషులు. వీరి తండ్రిగారు, శ్వఫల్కులవారు లోకప్రసిద్ధులు. ఈ తండ్రీ కొడుకుల మహిమవల్ల యాదవ రాజలోకం కొంత నిరాపదంగా వుండగల్గుతున్నది. అట్టి వారి పాదములను కడిగిన ఉదకంతో మన శిరస్సులను తడుపుకుంటే, సర్వపాపాలు, సర్వభయాలు నివారణ అయిపోతాయి. నీలీ! నీవు ఇట్లా నీళ్లుపొయ్యి. తండ్రీ! నీవు పాదములు కడుగు. అదీ. యశోదే! ఇట్లారా! ఆ పాదోదకం శిరస్సున వుంచుతాను. నీ దుఃఖం దీనితో ఉపశమిస్తుంది. ఏమి అంటావు! అక్రూరులవారూ! స్వామి! మేము ఎవ్వరిబిడ్డనో మా బిడ్డ అనుకొని పెంచినాము. ఆ బిడ్డ ఇప్పుడు తన తల్లిదండ్రులవద్దకు పోతున్నాడు. మేము సంతోషించమా! దుఃఖం పెట్టుకోమా! ఏమే! యశోదా! నీకు దుఃఖం ఎందుకే! తండ్రి గొప్పపనులు చేయబోతున్నాడు. అంతా ఆ పనులు చూచి యశోదబిడ్డడు ఇన్నిపనులు చేశాడు అంటారు. నువ్వు సంతోషపడవలసిన సమయం ఇది. నీ చలువవలనగదా తండ్రి అన్ని గండములు గడచి బయటపడినాడు. ఇప్పుడు నీకు దుఃఖం ఏమిటి? ఏదీ! ఒక్క నవ్వు నవ్వు అదీ! విమల్రా! మధు పర్కములు ఏవి? ఇట్లా తెండి. నాయనా! యశోదానందనా! ఇవి అట్లా అక్రూరులవారికి ఇయ్యి. స్వామి! ముందు ఈ వస్త్రాలు ధరించండి. తర్వాత రాచకార్యములు మాట్లాడుకుందాము."

నందుడు చెప్పినట్లు అక్రూరుడు నడుచుకున్నాడు. మర్యాదలన్నీ నందుని మనస్సుకు నిండుగా నడిచినాయి. యశోద కలకలేరి చిరునవ్వులుగా కృష్ణుణ్ణి తిలకించింది. రోహిణి "యశోదే! యశోదే!" అంటూ గాద్గద్యం ప్రాపించిన కంఠంతో సంతోషాన్ని ప్రకటించింది. అప్పుడు నందుడు అన్నాడు: 'ఇక మీరు లోపలకు వెళ్ళండి. మేము రాచకార్యాలు మాట్లాడాలి. తండ్రీ! బలరామా! ఊరిలోని పెద్దలను నీవుపోయి నా మాటగా పిల్చుకొనిరా!"

రోహిణీ, యశోదా, నీలాసుందరులు ఇంట్లోకి వెళ్లినారు. బలరాముడు వల్లవవృద్ధులను పిల్చుకొనిరా పోయినాడు. అక్రూరునకు నందునియొక్క వ్యవహారజ్ఞానము, ఉపజ్ఞలను చూడగా అద్భుతమైంది. వసుదేవునకు నందునియందుగల స్నేహానుబంధం ఎందులకో అర్థమైంది. అతడు ఆ నందుణ్ణి చూస్తూ, తన ఆలోచనలలో తాను పడిపోయినాడు. ఈ నందుడు అనే వల్లవప్రభువే లేకపోతే, వసుదేవుడు శ్రీకృష్ణుణ్ణి ఏమిచేసేవాడు? ఎక్కడ దాచేవాడు? రోహిణీ అమ్మవారు ఇన్ని యేండ్లు నిరాపదంగా ఇక్కడగాక, ఇంకా ఎక్కడ తలదాచుకోగల్గి వుండేది. కంసునకు గూడా నందునియెడ భక్తి శ్రద్ధలు వున్నాయి. లేకపోతే, అతడు, ఈ నందుణ్ణి ఏమిచేసి వుండేవాడు కాదు! రామకృష్ణులను ఇన్నియేండ్లు కన్న బిడ్డలనుగా పోషించిన నందుడు ధన్యతముడు అనుకున్నాడు అక్రూరుడు. అంతలో గోప వృద్ధులతో బలరాముడు వచ్చినాడు. అక్రూరుని ఆలోచనలు అప్పుడు రాచకార్యమువైపుకు మళ్ళినాయి. కంసుని ఆజ్ఞలను వీరికి ఎట్లా తెలియజేయడమా? అనుకున్నాడు అక్రూరుడు. క్రూరమైన ఆలోచనలు కంసునివి. అక్రూరంగా ఎట్లా చెప్పగలనా? అనుకున్నాడు అక్రూరుడు. అంతా యథార్థంగా ఆసీనులైన అనంతరం అక్రూరుడు కంసుని ఆజ్ఞలను వారికి తెలియజేసే పద్ధతినిగూర్చి ఒక నిశ్చయానికి వచ్చినాడు. ముందు అతడు గోపవృద్ధులను సంబోధించలేదు. కృష్ణుణ్ణి సంబోధించినాడు. ఆ సంబోధనలో అతనికి శ్రీకృష్ణుని యందుగల ప్రేమ, గౌరవము, అభిమానము, భక్తి, అన్నీ ఇమిడి వున్నాయి. అక్రూరుడు శ్రీకృష్ణుణ్ణి అప్పుడు "తాత!"అని సంబోధించినాడు. బలరాముణ్ణి తిలకించి "తాత!"అని సంబోధించినాడు. "ఓ! రామ! ఓ కృష్ణ! రేపు మనం మధురకు బయలుదేరుతున్నాము. తెల్లవారగానే బయలుదేరుతున్నాము. ఈ మన ప్రయాణం అతి సుఖంగా జరుగుతుంది. మీరే కాదు, సర్వ వజనున్నా మధురకు





బయలుదేరి వస్తుంది. గోపాలురంతా మధురేశ్వరునకు ఉపాయ
నాలు పట్టుకొని వస్తారు. కంసమహారాజు ఆజ్ఞ అట్లావుంది. ఈ సంవత్సరం కట్టవలసిన పన్నులు వున్నవిగదా! వాటినిగూడా ఇప్పుడు మహారాజునకు మీరు కట్టవలసివుంది. మహారాజు మిమ్మల్ని అందర్ని ఊరికే రమ్మనడంలేదు. ఆయన ధనుర్యజ్ఞాన్ని ఒకదాన్ని తలపెట్టారు. బహుదేశాల రాజులను, విప్రులను ఆమహోన్ని చూడ్డానికి మధురేశ్వరులు ఆహ్వానించారు. రామ దామోదరులు తనకు మేనల్లుండ్రుగదా! వారిని స్వయంగా వెంటపెట్టుకు రావలసిందిగా నాకు ఆజ్ఞలు దయచేసి అనుగ్రహించారు. నందా! ఈ యజ్ఞానికి బహువిధ సంభారాలు, ఘృతప్రముఖములు కావలసివుంటాయి. వాటిని మీరు సమకూర్చవలసి వుంటుందని మహారాజు ఆశిస్తున్నారు. ఈ జరిగే యజ్ఞం మహా మహోత్సవంగా జరుగుతుంది గదా! ఆ మహోత్సవంలో తన మేనల్లుండ్రను ఈ రామ దామోదరులను, పురోహితుడై, సుమంత్రుడై, సబాంధవుడై తిలకించాలని మహారాజు వాంఛిస్తున్నారు. స్వజనులను అందరిని ఆ మహోత్సవంలో తిలకించాలని మధురేశ్వరుని అభిలాష. మీరంతా ఆయనకు స్వజనులే కదా! అందుకే నన్ను ఈ ఆహ్వానంతో పంపించినారు."

అక్రూరుడు గోపవృద్ధులను అందరినీ ఒక్కసారి తిలకించాడు. వారి ముఖాలలో సంశయం ఒక్కటే అతనికి కన్పించింది. ఆ సంశయం దేనినిగురించో అతనికి అర్థంకాలేదు. కొన్నాటివరకు బహుమంది రాక్షసులను ప్రయోగించి మందలను గాసిపెట్టిన కంసునకు అంతలో ఇంత ప్రేమ ఎక్కడనుండి పుట్టుకవచ్చిందా! అని వీరు సంశయిస్తున్నారేమో అనుకున్నాడు అక్రూరుడు. కాని అని మళ్లీ అనుకున్నాడు. శ్రీకృష్ణ బలరాములు కంసునకు మేనల్లుండ్రు అనికదా తాను అన్నది. బలరాముడు సరే! రోహిణిబిడ్డ; వసుదేవుని నందనుడు అని అందరికీ తెలిసిన సంగతే. ఇక కృష్ణుడు. అతడు యశోదబిడ్డ అని మాత్రమే అక్కడివారికి తెలుసు. అతడు నందుని నందనుడు అనిమాత్రమే అక్కడివారికి తెలుసు. అందుచేత వీరిలో సంశయం కలిగిందా! అనుకున్నాడు అక్రూరుడు. అదే వారి సంశయంఅయివుంటుందని, ఇట్లా అన్నాడు: "వల్లవులకు మీకు తెలియని కొన్ని సంగతులు ఇక్కడ వున్నాయి. శ్రీకృష్ణుణ్ణి నేను మధురేశ్వరుని మేనల్లుడవు అనడం మీకు ఆశ్చర్యంగావుంది. నందా! ఇందులో ఆశ్చర్యం ఏమిటి? అసలు శ్రీకృష్ణుడు నందుని కొడుకు కాడు. శ్రీకృష్ణుడు వాసుదేవుడు. దేవకి అష్టమగర్భం. ఇప్పుడు తెలిసిందిగదా, శ్రీకృష్ణునితో మధురేశ్వరులకుగల చుట్టరికము. ఇక తక్కిన సంగతులు నేను చెప్పరాదు. అవి మీకు తెలుసు." అని కృష్ణునిదిక్కుముఖమై, "తాత! మీ తండ్రి వసుదేవుడు పరమదుఃఖభాజనుడైపోయినాడు. దీనుడైపోయినాడు. పుత్రవధక్రాంతుడైపోయినాడు. ఇప్పుడు మిమ్మల్ని ఇద్దర్ని చూడాలని, కలుసుకోవాలని వాంఛిస్తున్నాడు. మీవంటి ఉద్ధరు అతతయులను కన్న సుకృతశాలి, ఆయన, కంసుని భయంవలన అనిశము, గుండె తటతటగా పదరి, కన్నకొడుకులను కానరాలేరా! అని శోకంతో ప్రాణసంశోషణంగా బ్రతుకుతున్నాడు. కంసుణ్ణి గురించి నేను నీకు చెప్పగల్గింది ఏమి వుంది. వాడు అశుభబుద్ధి. ఎప్పుడు నీ తల్లిదండ్రులను విచిత్రమైన హింసలకు పాల్పడచేస్తూ ఉంటాడు. ఇప్పుడు నీవు ఆ తల్లిదండ్రులను ఉద్ధరించవలసివుంది. ఉపకారకర్తవి నీవు ఇది అసాధ్యం కాదు" అన్నాడు.

(సశేషం)



మహారాజయోగం

కుమార్రాజాకు నిద్ర రావడం లేదు.

ఎక్కడో వాచీ టిక్కు టిక్కు మంటోంది. రాజా చేతినున్న వాచీ కూడా కాలాన్నే కొలుస్తోంది. చేతులు గుండెల మీద వేసుకొన్నాడు. గుండెలూ వాచీలానే పని చేస్తోన్నయ్.

అటు ఓ తిరిగి కిటికీగుండా వీధివైపు చూసేడు. వీధిలో చిక్కని చీకటి. ఆ చీకటిని చీల్చుకొంటూనే టీ బస్సు దూసుకు వెళ్ళిపోయింది చక్రాలరొద బల్లులని కాగ్రోడు మీద ముద్రించుకొంటూ జారిగిపోయింది. ఎక్కడో కప్పలరుస్తోన్నయ్. వర్షం వాలో గబ్బిలం రెక్కలు కొట్టుకొంటోంది. పక్కనే ఉన్న సముద్రం హోరున విజృంభిస్తోంది. పిచ్చివాళ్ళ ఆస్పత్రినుంచి కేకలూ, మూలుగులూ అస్పష్టంగా వినిపిస్తోన్నయ్.

రాజా చెయ్యి టేబిల్ లైటుమీద పడి లైటు వెలిగింది. తద్వారా పన్నని వెల్తురు చెట్లమీదుగా ప్రసరించింది.

ఇంటిముందు పచ్చగన్నేరు చెట్లు, గులాబీలు, మల్లెదుబ్బులు, నిత్యమల్లె, గోవర్ధనం, చిట్లేదు మొక్కలు కలగా పులగంగా అల్లుకున్నాయి. ఇరుప్రక్కలా రెండు బూరుగు చెట్లు ఏపుగా ఎదిగి గొడుగుల్లా పట్టేయి. జీబురు జీబురుగా కంటి కానినంత మేర ఎన్నో చెట్లు, అంధకారంలో భూతాల్లా విరబోసుకొన్నాయ్.

"ఇంటి ముందు ఏవిటీ అడవి!" అనుకున్నాడు.

ఇల్లు మూడు గదుల డాబా - వెనుకపక్క భాగం చూట్టూరా ప్రహారీగోడ. మెస్సు కోసం వేరే సదుపాయం ఉంది, బాత్ రూమూ, కొళాయి, కరెంటూ ఉన్నాయి. అద్దె ఎక్కువైనా ఇన్ని సదుపాయాలతో లాడ్జి దొరకడం కష్టం.

మెస్సులో కావలసినవన్నీ స్వతం|



పూసపాటి కృష్ణంరాజు

వండించుకొని కమ్మగా తింటున్నారు. పిచ్చి వాళ్ళ ఆసుపత్రి పక్కనే ఉన్నా, యూనివర్సిటీకి దగ్గరలో ఉందనేగా, ఎంత అడవైనా అక్కడే ఉండడానికంతా ఇష్టపడ్డది.

కొండారెడ్డి, వెంకటపతి ఉత్తరంవైపు గదిలోనూ, విశ్వనాథశాస్త్రి, వెంకటప్పయ్య మధ్య గదిలోనూ, మల్లిఖార్జునరావు, కుమారరాజా ఈ దక్షిణం గదిలోనూ మంచాలు వేసుకొన్నారు. మధ్యనున్న తలుపులు తెరచి అన్ని గదులూ కలిపే వాడుకుంటారు. అసలు వాళ్ళ హృదయాలకు తలుపులే లేవు. చిన్న చిన్న విషయాలమీద తర్కించసాగి పోటాడుకున్నా మరుక్షణంలో కలుసుకొని కిలకిలా నవ్వుకుంటూ ఉల్లాసంగా గడుపుతారు.

వెంకటపతి రూములో రేడియో వుంది. అంతా ఉదయాన్నే మెస్సులో టిఫిను చేసి కూర్చొంటారు. కొండారెడ్డి రేడియో ట్యూన్ చేసి హాలీవుడ్ జేన్సు మొదలు పెడతాడు. ఫిలాసఫర్ వెంకటప్పయ్య సాగోయాన్ని వల్లిస్తోంటాడు. జియాలజిష్టు మల్లిఖార్జునరావు ఎప్పుడూ రేడియోతో లయ కలుపుతూ 'హమ్మింగు'లో వుంటాడు. వెంకటపతి కాక్‌టయిల్ మేగజీను మధ్యనున్న బొమ్మను తదేక దీక్షతో చూస్తోంటాడు. పరీక్షలు ముంచుకొస్తున్నాయన్నా కూడా ఎవళ్ళకీ పట్టినట్టులేదు. ఆ రాత్రి అంతా వ్రతంపట్టినట్టు పుస్తకాలలో మునిగిపోయేరు. అలికిడి లేదు, ఆనర్సు చదువులోన్న తనకు పుస్తకం తెరుస్తే నిద్దరొస్తోంది. పక్కనుపెట్టి పడుకుందామంటే నిద్ర రాదు, కళ్ళు మూతలు పడవు, తెరలు తెరలుగా ఆలోచనలు, ఏదీ ఒక విధంగా సాగదు. ఒక దానికి ఒక రూపం ఏర్పడదు. రాజకీయాలు, కుతంత్రాలు, స్వార్థం, రాజకీయవాదులు, తెలుపు, నలుపు పిల్లులు, ఎలుకలు, ఏవే

ఇటో ఒకదానితో ఒకటి సరిపోని వింత ఆలోచనలు తలించి బుఱ్ఱను పాడుచేస్తున్నాయ్. ఇంకా రెండేళ్ళు చదువుతేనేగాని డిగ్రీ రాదు, చదవాలి.

దాహం వేస్తోంది.

దాహం వేస్తోందని అనుకున్నాడు.

నాగులు జ్ఞాపకం వచ్చేడు.

"ఏడీ ఏడు? నాగులు!"

ఎక్కడ పడుకున్నాడో? గుంట వెధవ!

అన్నిటికీ ఒకటే నవ్వు, "హీ హీ హీ" తోనా చూస్తున్నాగా!

"నాగులూ సిగరెట్లు తెచ్చావా?" అని వెంకటపతి అడుగుతాడు.

నాగులు సిగరెట్లు తెచ్చి టేబులుమీద పెడతాడు.

"నాగులూ 'మూనిసిపాలిటీ' అనగలవా?" నాగులికేం అర్థంకాదు.

"గోల్డుఫ్లేక్ కదండి తెమ్మన్నారూ! హీ, హీ హీ - హీ హీ హీ" అంటాడు.

"నాగులూ పులినోట్లో బుఱ్ఱ పెడతావా!" అడుగుతాడు వెంకటప్పయ్య సారోయాన్ని కొంచం ఆగమని.

"పులి - హీ హీ హీ - పులి - హీ-" నవ్వుతాడు నాగులు.

"నాగులూ కాఫీ వుందేమో చూడుమా" పురమాయిస్తాడు వెంకటపతి.

నాగులు నత్తిరాజా నడిగి కాఫీ తీసికొచ్చి ఇస్తాడు.

"నోట్సు పాలిష్ కొట్టేవా?" ప్రశ్నిస్తాడు శాస్త్రి.

"టయిమెక్కడిదండీ యిదిగో నిటికలో కొట్టేస్తా" అని బ్రష్-పాలిష్ తెచ్చుకొని కూర్చుంటాడు.

శాస్త్రి బూట్లు నాగులు చేతిలో పాలిష్ తెచ్చుకొంటూ—

"నీముఖం అందులో మెరుస్తో కనిపించాలి"

"ఎందులో?"

"బూటుల్లో."

"హిహిహీ." ఇదీ వరుస.

ఇల్లు తీసుకొన్న నాలుగురోజుల్లో - నాగులెక్కడకు పోలేదు. ఎక్కడకూ, ఇట్టూ అప్పనేగంగ వినబోలేదు. వీధివరండాలో ముడుచుకుని పడుకొన్నాడు. రాజా గేటులోనుంచి అటూ ఇటూ తీసి నాగులుమీదకు విసరి, తిరిగి చూసుకుంటూనే యూనివర్సిటీకి వెళ్ళిపోయేడు.

రూములన్నీ తిరిగి చూచి తిరిగినవేళ తెల్లారినచేసుకొంటూ నాగుల్ని ఆ వేళకు కావలసినవి అర్థంచేసుకోలేదు. ఉదయంవేళ నిలుచుంటూ—చూసేడు ఎక్కడ కూర్చున్నా

మహారాజ యోగం

తక్కువే! కదలినట్టుగూడా లేదు. అలా కాను ముట్టుకోలేదు. పక్కనే వుంది. మిడుకూ మిడుకూ చూడ్డం తప్ప ఉలుకూ పలుకూ లేదు– మాటామంతీ వచ్చునా? కదిపి చూడాలి.

"మెస్సులో పని చేస్తావా?" అని అడిగేడు. నాగులు కదిలేడు. రాజావైపు అభిమానంతో చూసి "హిహిహీ" అన్నాడు. రాజా అర్థం చేసుకొన్నాడు. నాగుల్ని మెస్సు దగ్గరకు తీసుకువెళ్ళి నత్తిరాజుతో చెప్పి తిండి పెట్టించేడు. నాగులు కడుపునిండా తిని, నీళ్ళుతాగి, తేరుకొని గిన్నె పువ్వులా కడిగి, తీసుకువెళ్ళి మెస్సులో పెట్టేడు. రాజా అనురాగానికి మురిసిపోయేడు.

డాక్టర్ రోగిని పరీక్షించి "రోజుకు ఎన్నిసిగరెట్లు కాలుస్తావ్" అని అడిగాడు.

రోగి "పదిహేను" అని సమాధానం చెప్పాడు.

"ఇలాఅయితే నీజబ్బు నయం కాదు. సిగరెట్లుకాల్చడం మానేయాలి. అంతగా కాల్చాలని ఉంటే భోజనం చేసినతరువాత ఒకటికాల్చు" అన్నాడు డాక్టర్.

ఆరునెలలు అయినతరువాత ఆరోగిని తిరిగి పరీక్షించి "నా సలహా పాటించావా" అని అడిగాడు డాక్టరు.

తు.చ తప్పకుండా పాటించానన్నాడు రోగి.

"అందుకే నీ గుండెజబ్బు పూర్తిగానయమైంది చూశావా, మరి! ఎంత సులభమైన ఉపాయంతో నీ రోగం కుదిర్చానో" అన్నాడు డాక్టర్.

రోగి — సులభమని మీరంటున్నారుగాని, నా ప్రాణం తీసిందనుకో. ప్రతిరోజూ పదిహేనుసార్లు భోజనం చేయలేక చచ్చాను.

—"గిరీశం"

రాజా నాగుల్ని మెస్సు 'బోయ్'గా పెడుతోన్నానని అందరితోనూ చెప్పేడు. మిత్రబృందం యావత్తూ 'ఎస్' అని నవ్వుకొన్నారు. ఆరోజునుంచీ నాగులు 'మెస్సుబోయ్'.

నాగులుకి పన్నెండేళ్ళకంటే ఎక్కువ వుండవు. కొద్దిగా చదువుకూడా వచ్చు. నత్తిరాజా మెస్సుపద్దులన్నీ వాడిచేతనే రాయిస్తున్నాడు, దిక్కూ మొక్కూ వున్నట్టులేదు. మెస్సునే నమ్ముకొన్నాడు. వచ్చిననాలుగైదురోజుల్లో నలుగురినోట్లోనూ నాలుకై పోయేడు.

రాజాకి దాహం వేస్తోంది. నోరెండి పోతోంది. మెల్లగాలేచి టేబులుమీదున్న ఫ్లాస్కు తెరచేడు. ఫ్లాస్కు ఒట్టిదే వుంది.

"నాగులు నీళ్ళు పొయ్యలేదు. వెధవ! పడుకొన్నాడు. నిద్దర మొద్దువెధవ! బద్ధకం లావయిపోతోంది" అనుకొన్నాడు.

"నాగులూ! నాగులూ!" నాగులు పలకలేదు. నాగుల్ని లేపడం దేనికని తనే మెస్సువైపు వెళ్ళేడు.

"మెస్సు తాళం వేసుంది. తాళం నాగులు దగ్గరే వుంటుంది, వీధివరండాలో పడుకొన్నాడు. లేపాలి. తప్పదు" అనుకొని, వీధిలోకొచ్చేడు. గుమ్మందాటి వీధిలో అడుగుపెడుతూ గోడనున్న 'స్విచ్' వేసేడు. ఆ వెలుగులో వీధి అరుగుమీద దృశ్యం కంటబడింది!

భయంతోనూ విస్మయంతోనూ వణుకు పుట్టుకొచ్చింది! దాహంతోవున్న గొంతు ఎండిపోయి మాటరాదు! కరచరణాలు కట్టడిపోయి ఒక్కక్షణం కదల్లేకపోయేడు.

ఏమిటి!

పాము! నాగుపాము! నాగులుమీద పడగ విప్పుకొని ఆడుతూ విద్యుత్ కాంతిలో తళతళా మెరుస్తోంది.

రాజా తన్నుతాను విదల్చుకొని "పాం! పాం!" అని గావుకేకపెట్టి ఒక్క అంగలో వెళ్ళి మంచం ఎక్కి కూలబడ్డాడు.

అంతా "ఎక్కడ! ఎక్కడ? ఏమిటది?" అని చదువుతోన్న పుస్తకాలను విసరి రాజా దగ్గర కొచ్చిపడ్డారు.

రాజా ఎండిన నాలుకను తడిచేసుకొని ఊపిరి నిలదొక్కుకొంటూ మాటలు పెగిలిరాక, చేతులతో అభినయంచేసి, వరండాలో పడుకొన్న నాగులుమీద పాము పడగ విప్పిందని చెప్పేడు.

అంతా వరండామీదకొచ్చి చూసేరు. వీధి అరుగులను వసిగట్టి పాము మెల్లగా అరుగు దిగిపోతో కనిపించింది. నాగులుమాత్రం కదలేదు. ముడుచుకొని పడుకొన్నాడు. దగ్గరకువెళ్ళి తట్టిలేపేరు. లేవలేదు. గుండె

మీద చేతులు వేసేరు. ఎత్తి కూర్చోపెట్టేరు. ఒక్క కుదుపు కుదపగా, బద్ధకంగా కళ్లు విప్పేడు. అంతా లీలగా అగమ్యగోచరంగా వుంది.

"పాామురా! పాం!" అన్నాడు వెంకటప్పయ్య గట్టిగా అరుస్తో.

నాగులు త్రుళ్లిపడి లేచికూర్చొన్నాడు.

"ఏదీ పామేదీ!" కళ్లు నులుపుకొంటూ అడిగేడు.

పాము కరవలేదని నిర్ధారణ అయింది. కొండారెడ్డి మట్టిబెడ్డలు తీసి మల్లెపొదల వైపు విసిరేడు. పొదలో 'సడసడ' లాడింది.

"అదిగో పాం!" అని అంతా గొల్లుమన్నారు.

"రాళ్లువిసరకు. పగపడుతుంది. పాము పగంటే ఏమిటి? పరీక్షిత్తు కథ చదవలేదూ! ఒంటిస్తంభం మేడెక్కినా వదల్దు" అన్నాడు శాస్త్రి.

"పగపట్టినా పడుతుంది. యిక్కడెందుకూ పదండి అంతా లోనకుపోయి తలుపులు వేసేద్దాం" అని మల్లిఖార్జునరావు లోనకు దారితీసేడు. నాగులుతో సహా అంతా అతిన్ని అనుసరించేరు.

కొండారెడ్డి పిడితలుపులన్నీ గడలు పెట్టి కన్నాల్లో గుడ్డలు కుక్కేడు. రాజా రెండు చెంబుల మంచినీళ్లు గొంతుకలో పోసుకొని గడగడ తాగేడు.

"నాగులుమీద నాగుపాము పడగ పట్టింది. నాగులు చక్రవర్తి అవుతాడు" అన్నాడు వెంకటప్పయ్య.

"కోటికి పడగ తిందంటారు. అంటే కోటీశ్వరుడు గావాలి" అన్నాడు శాస్త్రి.

"నాగులికేదో గొప్ప భవిష్యత్తు వుంది" అన్నాడు మల్లిఖార్జునరావు.

"నాగులు తప్పకుండా గొప్ప హీరో అవుతాడు" అన్నాడు వెంకటపతి.

నాగులుమాత్రం "హీ హీ హీ" అనుకున్నాడు.

నాగుపాము పడగపట్టిందంటే నాగులుకి మహారాజయోగం వుండితీరాలని రాజాకు తోచింది.

"నాగులికి మహారాజయోగం" అన్నాడు రాజా గట్టిగా అందరకూ వినిపించేలా.

అప్పుడే నాగులు గొప్పవాడైనట్టు, స్వర్గసౌఖ్యా లనుభవిస్తోన్నట్టు, వూహించుకొని తెల్లవార్లూ - యికే పడుకోకుండా గొప్ప గొప్ప ధనవంతులను, అదృష్టవంతులనుగురించి కథలు చెప్పుకొంటూ గడిపేరు.

తెల్లవారి, సత్తిరాజో సేవాడికి నాగులు మీద నాగసర్పం పట్టిన వైనంచెప్పేరు. అందరివద్దనుండీ, యీ వింత వింటో, మురిసిపోతూ, కాఫీలు, ఫలహారాలూచేసి అందించేరు. నలుగురూ నవ్వుకొంటూ ఆరగించేరు.

రేడియో హై వాల్యూమ్‌లో 'జాజ్' సంగీతం గుమ్మరించేస్తోంది. అంతా చుట్టూ చేరి మొన్న మూకుమ్మడిగా చూసివచ్చిన ఆంగ్లచిత్రంలో హీరోయిన్‌గురించి పోట్లాట పెంచుకొంటున్నారు. మెస్సులో వేపుడు వాసనొస్తోంది. మెస్సుదగ్గర అరడజను కాకులు చేరి నిన్నటిశేషం కోసం పోట్లాడుకొంటున్నాయి.

తొగరచెట్టుమీద ఉడతలజంట సరసం సాగిస్తోంది.

గోడచెంత నీరెండకు పిచ్చికలు ముత్తి గుంటలు చేస్తోన్నాయి. మరి కొన్ని పిచ్చుకలు డాబా కమ్ముల పక్క యీకలతో గూళ్లు కట్టుకొంటూ 'కిచకిచ' మని తెంపులేకుండా అరుస్తోన్నయ్. అవరణలో కోళ్ళు రణగొణధ్వని స్థిమితం లేకుండా చేస్తున్నయ్.

"స్టూడెంట్సు! యీ కోళ్లెందుకు!" అనే అన్నాడు వెంకటప్పయ్య.

"ఏమిట్రా యీ కోళ్లూ నువ్వ్వాను? చదువు సాగాలా అక్కర్లేదా?" అని ఒకరోజు కోళ్ళను పట్టుకొని రిక్షా దిగిన రాజాతో.

వెంకటపతి రాజాని మెచ్చుకొని, మెస్సులో కోళ్లుండాలన్నాడు.

శాస్త్రి మట్టుకు మనస్సులో ముక్కున వేలుంచుకొని కోళ్ళను ముచ్చటగాచూసేడు.

"ఏమిటి వీటి పేరు?"

"బ్లాక్ మినార్కాస్."

రెండు పెట్టలూ, ఒక పుంజూ. బొద్దుగా ఎదిగి నల్లని రెక్కలుపుతో నిగనిగలాడుతోన్నయ్. తమ్మెలు తెల్లగా మంచుదిమ్మల్లా ఉన్నాయి. కట్లు విప్పగానే కాళ్ళ గుంట్లు విదుల్చుకొని ఎత్తి అడుగులు వేసుకొంటూ తిరగటం మొదలుపెట్టేయి. రాజా వాటి నెంతో శ్రద్ధతో పెంచుతోన్నాడు.

నాగులుకి వాటిని మేపటం అంటే ఇష్టమే! మెస్సుకోసం కొన్న కోళ్ళకు కాకుండా వాటికి వేరే మేత పెడుతూ ఆదుకొంటున్నాడు.

మెస్సుకోసం కొన్న కోళ్ళను ఎప్పటికప్పుడు చంపి సత్తిరాజు మసాలా తగిలిస్తోన్నాడు. నాగులుకి కోళ్ళను చంపడంఅంటే సరిపడదు. సరదా చెయ్యడం అంటే సరదా.

నిన్నటిదినం నల్లపెట్ట మొట్టమొదటిసారిగా గుడ్డు పెట్టిందని నాగులు తీసుకొచ్చి రాజాకిచ్చేడు. రాజా సంతోషంతో ఎగిరి గంతులు వేసేడు.

కోడిగుడుమీద 'డెమొక్రసీ' అని విడి అక్షరాల్లో రాసి తేదీ వేసేడు. మిత్రులంతా అతన్ని అభినందించేరు.

డెమొక్రసీని జాగ్రత్తగా కాపాడుకొమ్మన్నారు. పక్కనే ఉన్న పిచ్చాసుపత్రిలో అన్ని జీవిత ప్రపంచాల ప్రతినిధులూ ఒక్కసారి గట్టిగా ఏడిచినట్టు నవ్విన నవ్వులు గూడా మిన్నుముట్టేయి. రాజా డెమొక్రసీ గుడ్డుని దాచమని కుక్కచేతికిచ్చేడు. సత్తిరాజు మెస్సుకోసం తెచ్చిన గుడ్లలో కలసి

మహారాజయోగం

పోకుండా వేరే 'షెల్ఫు'లో దాచిపెట్టేడు.

ఈరోజు 'షెల్ఫు'లో చూస్తే డెమొక్రసీ గుడ్డు లేదు. లబోదిబో మని గోలపెడుతూ వచ్చి రాజాతో చెప్పేడు. రాజా మండి పడ్డాడు.

"మెస్సులో గుడ్డు ఎలాపోయినట్టు? తక్కిన గుడ్లతో కలిపి ఉడకబెట్టావా!"

"దేవుడెరుగు లేదు. రామ రామ, అలా ఎందుకు ఉడకబెడతానండి, నాకు తెలీదూ దానిమీద పేరుకూడా ఉంది" అని ఎన్నో ఒట్లు పెట్టుకొన్నాడు.

ఆశ్చర్యంగా ఉంది! ఎలా పోయినట్టు? నాగులు గుడ్డు దొంగతనం చెయ్యలేదుకదా! నాగులు ఉదయం నుండీ కనిపించటంలేదు! ఏమైనట్టు?

రాత్రి ఎంత సంఘటన జరిగిందినా! గులు మిత్రమీద నాగుపాము రత్న కిరీటం పెట్టిందే! రాజయోగం ఉందనుకున్నామే! ఇంత దొంగ పని చేస్తాడా! లేకపోతే, ఉదయంనుండీ వీడెక్కడకు వెళ్లినట్టు?" అనుకున్నాడు రాజా.

"నాగులుమీద అనుమానంవచ్చింది. నాగులు పడుకొనే చాప చుట్ట వెతికేడు. అందులో ఏముంది? వట్టి చాప గుడ్డే!

"నాగులు దొంగ వెధవ. కోడిగుడ్డు వాడి పనే." నాగులుమీద కోపం వచ్చింది. "నాగుల్ని వెతకాలి. ఎక్కడున్నా పట్టుకోవాలి. గుడ్డు సంగతి తేల్చుకోవాలి" అని రాజా నాగులుకోసం వీధి వీధీ తిరిగేడు. రోజంతా వెతికేడు. కాళ్లు గుంట్లు పట్టేయి. నాగులుమాత్రం దొరకలేదు.

నాగులు లేకపోవడం అందరికీ చేతులు కాలినట్టనిపించింది. నాగులు నాగులని కలవరిస్తోన్నారు. నాగులు లేని లోటు ఫీలవుతోన్నారు.

శాస్త్రిని వేసుకొని రాజా రోజూ ఎక్కడో ఒక దగ్గర నాగులుకోసం వెతుకుతూనే వున్నాడు. కోడిపెట్ట రోజూ డెమొక్రసీ గుడ్డు పెడుతూనే వుంది.

మళ్లీ ఒకనాడు మిత్రిరాజా మూడు గుడ్లు కనిపించడం లేదంటూ చెప్పేడు. గుడ్లెలా పోతోన్నట్టు? నాగులు గుడ్డు దొంగతనం చెయ్యలేదా! ఏమిటీ మిష్టరీ! అర్థం కావడం లేదు!

మిత్రులమీదకు అనుమానం పోయింది. అందర్నీ గుడ్ల విషయం గట్టిగా అడిగేడు - ఎవరిదగ్గరా సరియైన సమాధానం దొరకలేదు.

మిత్రిరాజాని వెళ్ళిపోయేముందు మెస్సు తాళం తన కిచ్చి వెళ్ళమన్నాడు. కోడిగుడ్లు పోవడం! అందులోనూ యీ డెమొక్రసీ గుడ్డే పోవడం! అర్థంలేదు. మెస్సుకోసం కొన్న గుడ్లు పోకూడదూ?

రాత్రి పదకొండుగంటలకు శాస్త్రి మెస్సు తాళం కావాలని రాజాని లేపేడు.

"ఎందుకూ?" రాజా కొట్టొచ్చినట్టడిగేడు.

"ఎందు కేవిట్రా గొంతు ఎండిపోతుంటేను. మంచినీళ్ళు కావాలి. తాళం తే" అన్నాడు శాస్త్రి.

"మంచి నీళ్ళు మన గదిలో వున్నాయ్ తాగవోయ్" అన్నాడు రాజా.

"పోరా! నా గదిలోనూ వున్నాయ్ బోసినీళ్ళు, అవెందుకూ! నిమ్మకాయా పంచదారా కావాలి. తాళం తే. అయినా యీ మురిపెం పేవిట్రా?" అని విసుక్కున్నాడు శాస్త్రి.

రాజాకి తప్పలేదు. తాళం శాస్త్రికిచ్చి తనుకూడా వెళ్ళేడు. రాజా అవస్థ చూసి శాస్త్రి నవ్వుకున్నాడు.

యిద్దరూ మెస్సు తలుపులు తెరచి గుమ్మంలో అడుగు పెడుతూనే లైటువేసేరు.

నాగుపాము గదిలో బల్లకోడుకి చుట్టుకుంటోంది. ఇద్దరూ ఒక డొక్కడు పట్టుకొని, పెద్ద కేకవేసి ఒక్క దాటున వచ్చి వరండామీద పడ్డారు.

మిత్రులంతా హడావిడిగా లేచి కఱ్ఱలూ టార్చిలైట్లూ పట్టికి తెచ్చేరు. మెల్లిగా వెళ్ళి వంటగదిలో టార్చిలైట్లువేసి వెతికేరు. పాము 'షెల్ఫు' ఇరుకున దూరి కూర్చొంది. గుడ్లు ఫలహారం చేసిందేమో కదల్లేకపోతోంది.

"ఎలా వచ్చింది!"

"నీరు పోవడానికి కన్నం ఉంది కదూ; వస్తుంది! రోజూ డెమొక్రసీ గుడ్లు భోంచేస్తోంది. చూసారేవిటి! కొట్టండి!" అన్నాడు శాస్త్రి.


రాజా షెల్ఫుని ఒక్క తోపుతో తిరగవేసేడు. నాగుపాము వుండచుట్టుకొంది. కఱ్ఱతో పొడిచేడు. కఱ్ఱకు చుట్టుకొని విలవిల్లాడిపోయింది. గదినుంచి బయటకులాగి, అందరూ చుట్టూ చేరి చూసేరు. సందేహంలేదు. మళ్ళీ నాగే! డెమొక్రసీగుడ్లు తిని తెల్లగా నిగారించిపోయింది. నాలుగ దడుగు లుంటుంది. చల్లనిగాలికి మళ్ళా తోక కదిపింది. కొండారెడ్డి కఱ్ఱపుచ్చుకొని కసిదీరా పొడిచేడు.

చచ్చినపాము తోకపట్టుకొని గిరగిరా తిప్పి బలంకొద్దీ తోటమధ్యకు విసిరేడు.

మృతశేషువు చీకట్లో మాసిపోయింది.

అందరికీ నాగులు గుర్తుకొచ్చేడు. నాగులు తెత్తిన వజ్రకిరీటం పెట్టిన నాగుపాము, పాములు, వాటి విషం, మంత్రాలు, తంత్రాలమీద చర్చతో నాటి రాత్రంతా గడచిపోయింది.

ఉదయం సత్తిరాజుకి పాము సంగతి తెలిసిపోయింది. "హా మ్మయ్య" అనుకొన్నాడు. కోడిగుడ్లలా పోతోన్న విచారం



చిత్రకారుడు :— శ్రీ ఆర్. సుబ్బారావు (అనకాపల్లి)

అయిపోయింది. నాగులు అతనిదృష్టిలో కూడా మెరిసేడు.

పదిగంటలకు కోళ్ళు అరుపోస్తున్నాయని, సత్తిరాజు గుడ్లకోసం "జాపూ"లో చూసే నల్లపెట్టపెట్టిన డెమొక్రసీగుడ్లు ముక్కుతో పొడుచుకొని తాగేస్తోంది! అందర్నీ పిలచి యీ వింత చూపించేడు; అందరూ ఎంతో మెచ్చుకొన్నారు. నల్లపెట్టమీద అందరికీ కోపం వచ్చింది. రాజాకి కోళ్ళమీద మనసు విరిగిపోయింది.

"తను పెట్టిన గుడ్డు తనే పొడుచుకొనే జాతిని శిక్షించాలి" అని అనుకున్నాడు.

"మన కేం కోళ్లేవిటి! వట్టి దండుగ" అన్నాడు ముభావంగా వెంకటప్పయ్య.

"లాభంలేదు. రాత్రికి అన్నిటినీ చంపి పులావు చెయ్యి" అని రాజా సత్తిరాజుకి పురమాయించేడు.

"అది గదీ అలావుండాలి, యిప్పుడు చూడవోయ్ మనవాడి చదువు" అన్నాడు శాస్త్రి.

రాత్రి హాయిగా అంతా పులావు ఆరగించేరు! రాజాకు కోళ్ళు పోయాయన్న విచారంకంటే నాగులు కనిపించనందుకు దిగులెక్కువైంది. శాస్త్రి రాజా కలసి దీక్షతో తీవ్రంగా వెతకడం ప్రారంభించేరు. ఎంత వెతికినా అంతు-చిక్కడంలేదు. ఏమైపోయినట్టు. హఠాత్తుగా, కారణం లేకుండా ఎందుకు వెళ్ళిపోయినట్టు? అందరితోనూ ఎంతో చనువుగా వుండి చెప్పకుండా వెళ్ళిపోయేడే! అసలు వీ డెందుకొచ్చినట్టు, ఎందుకు వెళ్ళినట్టు? ఏవిటీ నాగులు!

వీడిఫొటో అయినా లేదే పేపర్లో వేయించి అంతు కనుక్కుందామంటే.

"వీడినుంచి చదువులుకూడా సాగడం లేదు, పట్టుదలతో యీరోజు నాగుల్ని పట్టి తేవాలి" అని యిద్దరూ సిటీబస్సెక్కి వెళ్ళేరు. నాగులు! వీడికి తిండెవరు పెడుతోన్నట్టు? డబ్బు లెవరిస్తోన్నట్టు? ఏమో!

కర్ణుడూ కుంతీదేవీ జ్ఞాపకం వచ్చేరు. నాగుల్ని కన్న తలిదండ్రు లెవరు? ఎక్కడ పుట్టేడు? నాగుల్ని వివరంగా అడగలేదు, నాగులు చెప్పనూ లేదు.

బసులోంచే గోడమీద టెన్ కమాండ్ మెంట్సు వాల్ పోస్టర్ కనిపించింది. మోసెస్ కథ చక్రంలా కళ్ళముందు తిరిగింది.

నాగుల్ని సినిమాల్లో చూసినట్టు అమాంతం ఏ కోటీశ్వరుడో పెంచుకొంటాడు. వెంటనే నాగులు కోటీశ్వరుడుగా మారిపోతాడు.

మెస్సులో తమవద్ద 'బోయ్'గా వుంటే గొప్పవాడయే దెప్పుడు? అందుకే అదృష్టాన్ని వెతుక్కుంటూ వెళ్ళిపోయేడు.

ఎక్కడో మహారాజులా వుండొచ్చు, రాజా పేదా కథల్లోలాగ ఎవరిపుత్రుడిగానో స్వీకరింపబడొచ్చు అని అనుకొన్నారు.

మళ్ళీ అంతలోనే వాళ్ళ అంతస్థు వాళ్ళకు తట్టింది, సంస్కారం అడ్డొచ్చింది; ఆనర్సు క్లాసులు, విశ్వవిద్యాలయం జ్ఞాపకం వచ్చేయి. పై వూహాసౌధాలకు నవ్వొచ్చింది. ఇద్దరూ నిరాశతో యిక నాగుల్ని వెతకడం వండుకని గృహోన్ముఖులైనారు.

అల్లంతదూరంనుంచే మెస్సుగుమ్మంవద్ద పోలీస్ వేన్ కనిపించింది.

మెస్సుముందు పోలీసులు!

పోలీసు వేన్!

ఏవిటిది!


ఎందుకొచ్చినట్టు!

పెద్ద పెద్ద అంగలు వేసుకొంటూ అక్కడకు చేరుకొన్నారు. వీళ్లను చూడగానే, "మహారాజా ఎవరు?" అని ఒక పోలీస్ జవాన్ వీళ్ళవైపు చూసేడు.

రాజా "ఎందుకు?" "నేనే" అన్నట్టు ముఖం పెట్టేడు. "ఇనస్పెక్టర్ గారు మిమ్మల్ని ఎలా ఉంటే అలా వెంటబెట్టుకు రమ్మన్నారు. రండి వేన్లో కూర్చోండి" అని జవాబుకోసం ఎదురుచూడకుండా వళ్ళి వేన్లో కూర్చొని ఇంజను స్టార్టు చేసేడు.

రాజా, శాస్త్రితో కలసి తక్కిన మిత్రబృందం కూడా వేన్లో కూర్చొన్నారు. పోలీసులు అభ్యంతరం చెప్పలేదు.

([illegible] వ పేజీ చూడండి)



టాటావారి
హెయిర్ ఆయిల్స్‌ను
ఉపయోగిస్తూ ఉండాలి

టాటావారి పెర్‌ఫ్యూమ్డ్ కోకొనట్ హెయిర్
ఆయిల్— శుద్ధిచేయబడిన మరియు
పూర్తి పరిమళముగల కల్తీలేని కొబ్బరి నూనె

టాటావారి కేస్టర్ హెయిర్ ఆయిల్—
విశేష గుణములూ మరియు మంచి
సువాసనగల ఆముదపు నూనె

మీ కేశముల పోషణకు మరియు సొగసుదనము
నకు టాటావారి హెయిర్ ఆయిల్స్‌ను
ఉపయోగించండి!

టాటా తయారీదారులు





అందం — అలంకారం

బంగారానికి పదును పెట్టి మెరుగు పెడితే అది నగలాగ ప్రకాశిస్తుంది. సహజ సౌందర్యానికి కొద్దిగా అలంకరణ తోడైతే అందం ఇనుమడిస్తుంది.

అయితే ఈ అలంకరణ అనేది పువ్వుకి తావిలాగ సహజంగా అమరిపోవాలే కాని వాసనలేని పువ్వుమీద సెంటు పోసినట్టుండకూడదు. ఇతరుల్ని చూసి గుడ్డిగా చేసే అనుకరణ వెకిలితనం అనిపించుకొంటుందే కాని అలంకరణ అవదు.

మొన్న మా అక్క పెళ్ళికి వచ్చిన మా లక్ష్మిని చూసి నేను నిర్ఘాంతపోయాను. లక్ష్మి మా మామకూతురు. రెండేళ్ళ క్రితం ఆ పిల్లని చూసి 'ఫరవాలేదు నలుపైనా అందగత్తే!' అనుకొన్నాను నేను. లక్ష్మి మంచి ఒడ్డూ పొడుగూ నిండైన అవయవసౌష్ఠవం కల మనిషి. నడుముపైన చెంద్రుకలేమో మొదటి నుండి కొసవరకూ ఒకే లావుగల జడ త్రాచు పాము లాగ సన్నని నడుం దాటి, లావు భాగంలో ఊగుతూ ఉంటే లక్ష్మి నడక మంచి ఠీవిగా ఉండేది. పర్సనాలిటీయే కాక తన మొహంకూడా ఆకర్షణీయమైనదే! పెద్ద పెద్ద కళ్లు. మొహంలో మంచి కళ. కళకళ్లాడుతూ ఉండేది అప్పుడు.

ఇప్పుడు దానిరూపమే మారిపోయింది. సన్నబడాలని 'స్లిమ్మింగ్ డయట్' మొదలు పెట్టిందటా — శరీరం సన్నబడలేదుకాని మొహం రోగిష్టి మనిషి మొహంలాగ తయారైంది. కళ్లు లోతుకుపోయి అసలే పెద్ద కళ్ళేమో మిడిగుడ్లుపడి భయం వేస్తూ ఉంది. నిడుపాటి వంట్రుకలు ముందుని కొంచెం మొహం మీదికి ఓక్కని కత్తిరించుకొంది. లావుంది అని కోడి ఈకల్లాగ పైకి పొడుచుకొనివచ్చాయి. నుదురు [illegible] కానంత బొట్టే నిండుకొన్నది. కొట్టవచ్చినట్లు కనబడే ఎర్రని చీరా, నల్లని జాకెట్టూ వీటో నాటకంలోని వేషంలాగ కనబడిందే కాని ఎక్కడా కళా కాంతీ లేవు ఆ అలంకరణలో.

'ఇదేమిటే ఈ జుట్టు ఇలాగ కత్తిరించుకొన్నావూ?' అని అడిగితే 'సరసు అలాగే చేసుకొంటుందే. ఎంత బాగుంటుందనుకొన్నావూ. ఎంత ఫాషను చేసికొంటుందో. వాళ్ల బొంబాయిలో అంతా అంతేనట' అన్నది అమాయకత్వం పెళ్ళుబోస్తూ. లక్ష్మి వాళ్ల ఊరు పల్లెటూరూ కాదు పట్నమూ కాదు. వాళ్లకి పల్లెటూరు అమాయకత్వమూ, పట్నవాసపు ఫాషన్ల మీది మోజూ రెండూ

"సుగాత్రి"

ఉన్నాయి. దానితో ఎవరేం చేస్తే అదే కాని ఆ అలంకరణ తమకి నప్పుతుందా లేదా అని చూసుకొనే విచక్షణజ్ఞానం కుంటుపడింది. ఫలానా సినిమాలో ఫలానా హీరోయిన్‌లాగ ఇంతలావు నల్లపూసల కట్టూ మధ్యలో పుస్తెలతోపాటు వేసికొని మరొకరిలాగ రెండు జడలూ పాపడా వేసికొనే రకాలు. లక్ష్మిచెప్పిన బొంబాయి సరసు తెల్లగా సన్నగా పొడుగ్గాఉంటుంది. ఉంగరాలు తిరిగిన బిరుసు పొట్టి జుట్టు. పెద్ద నుదురు. తన జుట్టు ముందు కొంచెం కత్తిరించుకొని రింగులాగ తిప్పుకొని వదిలితే చక్కగా విడిపోకుండా నిలుస్తుంది. అసలు కత్తిరించుకొన్న సంగతి లక్ష్మి చెప్పేవరకూ నాకు తెలియనేలేదు. పెద్దనుదుటికి పెద్ద బొట్టు చక్కగా ఉంటుంది. తెల్లటిమనిషి కనుక ముదురురంగులు కట్టినా రాణిస్తుంది. లక్ష్మి తనకి ఆ విధమైన అలంకరణ బాగుంటుందో లేదో చూచుకోకుండా గుడ్డిగా అనుకరిస్తే పులినిచూసి నక్క వాత పెట్టుకొన్నట్టు తయారై ఉంది కాని అందం మందం ఇగిరిపోయాయి. సన్నమూ లావూ శరీరతత్వం మీద చాలావరకూ ఆధారపడివుంటాయే కానీ అమాంతం అన్నం మానేస్తే కపాకారం తయారై ఏరోగమైనా పట్టుకోగలదు. ఆరోగ్యంగానూ ఉత్సాహంగానూ ఉంటేనే అందంగా ఉంటారు. కళ్లు నీరసంగా ఒళ్ళు పాలిపోయి పర్సనాలిటీ పడిపోయేటట్లూ ఉంటే ఆమనిషి భయపెట్టేటట్లుంటుందే కాని బాగా కనబడదు. కట్టు దగ్గరనుండి బొట్టుదాకా ఒకొక్కరికి ఒకొక్కవిధమే సహజంగా అమరుతుంది. మరొకరు చేసేరని మనమూ అనుకరిస్తే ఒకొక్కరికి ఎబ్బెట్టుగా తయారౌతుంది.

మనిషిలో అందంలేకపోయినా ఆధునాతన స్టయిల్స్‌లో అందంగా జుట్టుముడి వేసికొని కన్ను చెదరగొట్టే రంగుల [illegible] చీరలు కట్టి, తళుకుల నగలు ధరించడం ఒకరకమైన అలంకరణ. ఇటువంటి అలంకరణలో చీరల రెపరెపలూ నగల తళతళలూ సెంటుల ఘుమఘుమలూ ఎదుటి వ్యక్తుల్ని బలవంతాన ఆకర్షించి 'అబ్బా ఎవరా ఈమె!' అని చూసేటట్లు చేస్తాయే కాని కాస్త పరకాయించి చూస్తే అలంకరణ విడిగా కనబడిపోయి మనిషి అసలు సత్తా బయటపడి 'ఇంతేనా' అనిపిస్తుంది. ఇంకొకరకం మనిషిని చూడగానే అలంకరణా అందమూ కలిసిపోయి 'ఈమె చక్కనిది' అనిపించజేస్తుంది కాని 'ఈమె అలంకరించుకొంటుంది' అనిపించజేయదు. ఇటువంటి అలంకరణగురించే నేను చెప్పబోయేది. సింపుల్‌గా నీటుగా డ్రస్ చేసికొంటే అందంతోపాటు మనిషి అంటే సదభిప్రాయంకూడా కలుగుతుంది.

అసలు బట్టవల్ల మనిషికి అందంవస్తుంది. ఏ చీరకి ఏ రంగుజాకెట్టు బాగుంటుందో అసలు తమకి ఆయా రంగులు నప్పుతాయో లేదో చాలామందికి తెలియదు. మంచి చిత్రకళాభిరుచి ఉన్నవాళ్లు ఈ యా రంగుల సెలక్షన్ చక్కగా చేస్తారు. ఈ రంగులు ఎన్నుకోవడంలో రూల్సు ఏవీలేవు. కొందరికి నలుపుమీద తెలుపునచ్చితే మరికొందరికి పసుపు నచ్చుతుంది. కాని మీరుమీరే వేసుకొని చూసుకొని ఏ చీరమీద ఏరంగుజాకెట్టు బాగుంటుం దనిపిస్తుందో ఆ విధంగా వేసుకొంటే సరి. చాలా బాగుంటూ అనిపించేది

అందం - అలంకారం

వ్రాస్తాను. మీకు నచ్చుతాయేమో చూడండి. నల్ల చీరకి తెల్ల జాకెట్టూ తెలుపుకి నలుపూ చాలామంది వేస్తారు. కాని నలుపు మీద తెలుపు కాక లేతనీలం కాని, పసుపు పచ్చ కాని, సిమెంటు రంగు కాని వేసే మీరు ఉన్నదానికన్నా కొంచెం తెల్లగా కనిపించవచ్చునుకొంటాను. తెల్ల చీరమీద తెల్ల జాకెట్టు వేసే మల్లెపూవులాగ కనిపిస్తారు. తెల్లనివాళ్ళకి తెలుపులోకి జమ అయ్యే చామనచాయ వాళ్ళకి కనకాంబరం, గులాబీ రంగుల చీరలు ఉన్నదానికంటె ఒక్క ఛాయ ఎక్కువ ఉన్నట్లు కనిపింపజేస్తాయి. కనకాంబరం మీద ముదురు పచ్చజాకెట్టు వేసి చెప్పినా వేసేదా? వేసి చూడండి. చక్కగా సరిపోతుంది. అలాగే లేతనీలమూ పసుపు పచ్చా కొందరికి నచ్చితే మరికొందరికి గులాబీ నీలమూ కలయిక నచ్చుతుంది. ఎర్రటి ఎరుపు, పసుపు పచ్చా చక్కగా నప్పుతాయి. ఈ రెండు అన్నే అంచులేని నీ జాకెట్టు చీరలో అయితే ఇంకా బాగుంటాయి. లేకుంటే సన్నని అంచుగల చీరకే నాదే! తెల్లనివాళ్ళు ముదురురంగులు కడితే నదరుగా కనిపిస్తారని అందరూ అంటారు. కాని గులాబీ, కనకాంబరం, తెలుపూ లేతపసుపు పచ్చా కడితే ఒంటిరంగులో ఆ లేతరంగులు కలిసిపోతున్నట్లుండి పువ్వుల్లాగా బంగారు బొమ్మల్లాగా కనిపిస్తారు. నల్లనివాళ్ళకి తెలుపూ లేతరంగులూ బాగుంటాయని నేను చెప్పనక్కర లేదనుకొంటే, కాని లేతనీలం కట్టి చూడండి. ఈ రంగు సరిపోయినట్లు ఇంకేదీ నప్పదనిపిస్తుంది నాకు. కాస్త పొట్టిగా ఉన్నవాళ్ళు పెసరంగు బార్డర్లూ, బార్డర్ లేని చీరలూ కడితే బాగుంటుంది. పెద్దపెద్ద అంచుల చీరలు కడితే ఉన్న పొడుగులో సగం ఆ అంచుకిందే పోయి మరీ పొట్టిగా కనబడతారు. అలాగే లావుపాటి పొట్టివాళ్ళు అడ్డగళ్ళచీరలు కడితే గుండ్రంగా ఇంకా పొంగినట్లూ పొడుగు తగ్గినట్లూ ఉంటారు. అడ్డపట్టీలూ, పెద్ద అంచుల చీరలూ, పెద్దపెద్ద పువ్వులచీరలూ పొడుగ్గా సన్నగా ఉన్నవాళ్ళకి బాగుంటాయి. జాకెట్టు కట్టాలని మనసు ఉన్నా ఒళ్ళు కనిపించేటట్లుంటాయని బయటికి కట్టుకోడానికి జంకే వాళ్ళకి ఒక కిటుకు. ఏ రంగుచీర మీద ఆ రంగు జాకెట్టే వెయ్యండి. ఏమీ అసహ్యంగా ఉండదు.

చాలామందికి ఏయే వేళల్లో ఏరకం చీరలు కడితే బాగుంటుందో తెలియదు. కొంచెం డిగ్నిఫైడ్ గా కనబడాలనుకొనేటప్పుడు కొద్దిగా జరీ ఉన్న పట్టుచీరలు కట్టుకొని కొంచెం కొంగు బుజం మీది నుంచి కాని సైడ్ గా వుంటుంది. పదిమంది మగవాళ్ళతో మాట్లాడవలసివచ్చినప్పుడూ, ఎవరైనా పెద్దపెద్దవాళ్ళని ఏ సెక్రటరీగానో ఆహ్వానించడానికి వెళ్ళినప్పుడూ, స్టేజి ఎక్కి స్పీచి ఇవ్వవలసివచ్చినప్పుడూ మనిషిని చూడగానే మర్యాద కలిగించేట్లు అలంకరించుకోవాలి కదా! పట్టుచీరలు ఉక్క బరువూ అనుకొనేవాళ్ళు, అట్టివి కొనలేని వాళ్ళు జరీవున్న నూలుచీరైనా నీటుగా కట్టుకొంటే, డిగ్నిటీ వస్తుంది. పదిమంది కళ్ళు మనమీద కేంద్రీకృతమవకుండా పదిమందిలోనూ మనం ఒకరం అయ్యేచోటుకు - అంటే ఏ సినిమాకో, బీచికో వెళ్ళేటప్పుడు అంచులేని పల్చటిచీరలు కట్టినా ఫరవాలేదు.

ఒక గ్రామ కమ్మరి తనవద్ద పని నేర్చుకోడానికి వచ్చిన కుర్రవానితో ఇలా అన్నాడు:

"ఇదిగో అబ్బాయి నేను చెప్పినట్లల్లా చేసి నా దగ్గర పని నేర్చుకున్నావంటే ఒకరోజు ఈ గ్రామ కమ్మరివి అవుతావు".

కుర్రవాడు "అలాగేనండి" అన్నాడు.

కమ్మరి ఎర్రగా కాలిన ఇనప ముక్కను దాగలిమీద పెట్టి "ఇదిగో, నేను బుర్ర ఆడించగానే ఆ సుత్తితో ఒక్క దెబ్బ వెయ్యి" అన్నాడు.

కుర్రవాడు "అలాగే నండి" అన్నాడు.

కమ్మరి బుర్ర ఆడిస్తూ "ఊఁ, ఈసారి వెయ్యి" అన్నాడు.

అంతే, కుర్రవాడు సుత్తితో శక్తికొలది ఒక దెబ్బ వేశాడు— కమ్మరి బుర్రమీద.


కమ్మరి మాట నిజమయింది. ఒక్కరోజునే ఆ కుర్రవాడు నిజంగా ఆ గ్రామ కమ్మరి అయ్యాడు.

—కొప్పుల హేమాద్రి (బొంబాయి)

అసలు ఒక వయస్సు దాటిన అందరికీ యూని యవవడిలో వద్దాకైనా ఉత్తర హిందూస్థానంవాళ్ళలాగ ప్రింటు చీరలు కట్టకుండా పట్టుచీరలూ, జరీ, నూలుచీరలూ కట్టుకొంటే మర్యాద ఇవ్వబుద్దేస్తుంది. ఎండవేళలో ఎక్కడికైనా వెళ్ళవలసినప్పుడు తెల్లనో లేతరంగులూ నూలువి కట్టుకొంటే, బాగుంటుంది. ముఖ్యంగా ఆసుపత్రికి వెళ్ళవలసిన నేరోగుల కన్ను చెదరగొట్టి విసుగు కలిగించేటట్లు ఎరుపు, నలుపూ లాంటి రంగులు కాక ఏ తెల్లచీరో నీటుగా కట్టుకొని సాధ్యమైనంత సింపులుగా వడితే బాగుంటుంది.

ఇక జుట్టుల తర్వాత చెప్పుకోవలసినది జడ: ఒంపులు తిరిగి పొట్టిగా లావుగా వుంటే జుట్టు బిగించి వేస్తే బాగుండదు. మొదట్లో కొంచెం వొదులుగా వేసి కొంచెం అల్లి మళ్ళీ చివర మరీ చిక్కురకట్టలాగ లేకుండా చిన్న కుచ్చులాగ వదిలిపెడితే చూడ్డానికి బాగుంటుంది. ఇటువంటి కొండజుట్టు ఉన్నవాళ్ళు కొంగాలు నరసులాగ మడతిమీదికి ఒకరో అదో రింగులాగ తిప్పుకొని వదిలినా బాగానే వుంటుంది. 'పోనీటేల్' కూడా ఇటువంటివారికి బాగానే ఉండచ్చు. కొంటె పోనీకొన్నప్పుడు వెంట్రుకలు మధ్య చివర తిప్పుకట్టి, జుట్టు వెనక్కి ముడిచి మొదట్లో రిబ్బను కుచ్చులాగకడితే కూడా బాగానే ఉంటుంది. నిడుపైన, పొత్తైన వెంట్రుకలున్న వాళ్ళు పిచ్చిపిచ్చి పోకలు పోకుండా బిగించి జడవేసుకొని చివర ఏ జడకుచ్చులో పెట్టుకొంటే చూడముచ్చటగా ఉంటుంది. అసలు సుందరమైన మొహాలకి బిగించి గోలమొహం ఉన్నవాళ్ళు కాస్త వదులుగానూ వేసుకొంటే అందంగా ఉంటుందనుకొంటాను. కేశాలంకరణకి పుష్పాలంకరణ తోడైతేనే కాని నిండుదనం రాదు. పువ్వులు ముఖ్యంగా వాసనగలపూలు ఎటువంటి అలంకరణలోనైనా సొంపు నిస్తాయి కాని అందాన్ని తగ్గించవు. కొంతమంది బయటికి వెళ్ళేటప్పుడు ప్రక్కవాళ్ళకి చెమటవాసన రాకుండా సెంట్లు పూసుకొంటారు. కాని ఒక్కొక్కసారి వాసన కలుపైపులా గుబాళించే సెంటు పూసుకొన్న వ్యక్తిమీద సద్భావం కొంత తగ్గవచ్చు. ఏమల్లెలో, జాజులో తలలో ముడుచుకోవడంవల్ల అలంకరణగానే కాక, సెంట్ల ఉపయోగంలోని ప్రయోజనం చాలావరకూ సాధింపబడుతుంది. సెంటు వాడేవాళ్ళు కూడా సన్నని సువాసనగలది వాడితే ఫరవాలేదేమో కాని వెర్రివాసనలు ఎత్తేటట్లు వాడితే వెకిలివేషంగా మారుతుంది. పువ్వుల్లోకూడా తక్కినవన్నీ ఎక్కువగా పెట్టుకొన్నా గులాబీలూ, సంపెంగలూ మాత్రం కట్టలుకట్టలుగా కాక ఒకటో రెండో అమర్చుకొంటే చూడడానికి బాగుంటుంది. మొగలిరేకు చాలా

ఎప్పుడూ ఇంతే— 46



ముంది తాటాకులాగ ముడిచి పెట్టుకొంటారు. అలాగకాక రేకులురేకులుగా కత్తిరించుకొని పువ్వులాగ కట్టుకొని పెట్టుకొంటే చక్కగా ఉంటుంది.

జడ వేసికొన్నాక కొందరు ముఖం మాత్రం సబ్బుతో కడుక్కొంటారు. మెడ కూడా సబ్బుతో తోముకొంటే జిడ్డూ మకిలీ పేరుకొని పోయి మెడ నల్లగా కనబడకుండా ఉంటుంది. పౌడరు వేసుకొనే టప్పుడు కూడా ముఖంతోపాటు మెడకి కూడా వేసికోవడం మరువకూడదు. నల్లని వాళ్లు పౌడరూ స్నోలు బహు జాగ్రత్తగా—ఎట్టి పరిస్థితుల్లోనూ తమరంగుకి కోటింగులాగ కనబడకుండా—ఉండేటట్లు వాడాలి. చలి కాలంలో కొందరికి ముఖం పగిలి తెల్లతెల్లగానూ నల్లనల్లగానూ మచ్చ లేర్పడతాయి. అటువంటప్పుడు పౌడరూ సబ్బూ ఉపయోగం తగ్గించేస్తే నయం.

ఈ మనిషి అందమైనది అనడానికి ముఖం అందంగా కనిపించడం ముఖ్యం. అందులో కళ్లు చక్కని ఆకర్షణ. కళ్లకు కాటుక పెట్టడంతో ఎంతో కళ వస్తుంది. కాటుకదిద్ది ఇటీవల కొందరు పుల్లలతో కొనలుపొడుగ్గా దిద్దుతున్నారు. దీనివల్ల కన్ను మరికొంత పొడుగ్గా కనిపిస్తుంది. కాని ఒకొక్కసారి ఈ కొసలు సన్నగా చెంపలకి సగంభాగంవరకూ గీతల్లాగ వ్యాపించి ఏవో నాట్యగత్తె వేషంలాగ అనిపిస్తుందే కాని సహజంగా కనిపించడం లేదు. రెప్పలకి బాగా అంటేటట్లు కాటుక పెట్టుకొని ఒక చీపురుపుల్లకి కాటుకపూసి ఉంచుకోవాలి. ఒకకంటితో చూస్తూ మొట్టమొదట ఒకకన్ను కొంచెం చిట్లించినట్లుగా చెయ్యాలి. అద్దంలో కంటికొసలో గీతలాగ ఏర్పడడం కనిపిస్తుంది. ఈగీతలో కాటుకపూసిన చీపురుపుల్లతో ఒక్కసారిగా కొసదిద్దాలి. ఈ కొస మరీసన్నదీగా పొడుగూ కాక రెప్పలకి ఎంత వెడల్పున కాటుకదిద్దినా అంతవెడల్పునే కొంచెం పొట్టిగాఉండేట్లుచేస్తే బాగుంటుందని పిస్తుంది. నల్లగాఉండేవాళ్ళు చర్మంపైకి నల్లనికాటుక వ్యాపించకుండా సన్నగా రెప్పలకి పెట్టుకొంటే ముఖం కళకళ్లాడుతూ ఉంటుంది. ఎండాకాలం ముఖం అంతా మసిఅవుతుందనే భయంకొద్దీ చాలా మంది కాటుక పెట్టుకోరు. కాని మసి ఎక్కించి జిడ్డుభాగం తగ్గిస్తే కాటుక ముఖం అంతా వ్యాపించదు.

ఇక బొట్టు: నల్లనిచుక్క కన్నా పిల్లలకి తెల్లనివాళ్ళకీ బాగుంటుంది. పెద్ద నుదురు గలవారికి పావలాకాసంత గుండ్రనిబొట్టు చక్కగా ఉంటుంది. చిన్ననొసలు ఉన్నవారు నుదుటిమధ్యలో కాక కనిబొమ్మల్లో బొట్టుపెట్టుకొంటే నుదురు చిన్నదనిపించదు. కొందరికి దోసగింజబొట్టు చక్కగా అమరుతుంది. బొట్టుపెట్టుకోకపోతే ముఖంలో సగం అందం తగ్గిపోతుంది. కల్యాణం బొట్టు 'V' ఆకారంలో పిల్ల మొహాన్న పెట్టగానే పెళ్ళికళ వస్తుందికదా అటువంటి బొట్టు అందాన్ని ఇనుమడింపజేస్తుందంటే ఆశ్చర్యం ఏముంది?

ఆభరణాలసంగతి నేను అట్టే చెప్పదలుచుకోలేదు. ఎందుకంటే ఇది వారివారి ఆర్థికస్తోమతనుబట్టి ఉంటుంది. సింపులుగా కొద్దిగా బంగారునగలు ధరిస్తే కళగా ఉంటుందేకాని ఉన్నాయికదా అని దిగేసుకోవడం ప్రస్తుతకాలపు ఫాషన్ కాదన్న సంగతి అందరికీ తెలుసు. వజ్రాలకమ్మలు ఒక విధమైన డిగ్నిటిని ఇస్తాయి. కొందరికి జూకాలు కళఇస్తే మరికొందరికి ముక్కుపుడక కళనివ్వవచ్చు. నల్లపూసలనగ తెలుపూ నలుపూ తారతమ్యం లేకుండా ఎటువంటివారికైనా కళనిస్తుంది. బంగారు గాజులతో పాటు గాజుగాజులు వేసికొంటే అలంకరణ మరోకమెట్టు పైకెక్కుతుంది. ఏకరంగు గాజులు రకరకాలు దగ్గరఉంచుకొని కట్టుకొన్నచీరకో జాకెట్టుకో మాటయ్యేరంగు గాజులువేసుకొని అటూ ఇటూ బంగారు గాజులు వేసుకొంటే చూడ ముచ్చటగా ఉంటుంది. కొందరికి ఒకచేతికిమాత్రంగాజులు వేసికొని మరోకచేతికి వాచీపెట్టుకోవడం ఇష్టం. కాలికి లోహపు ఆభరణాలు మానేసినా స్వతంత్ర భారత స్త్రీలు రకరకాల చెప్పులు ధరించడం నేర్చుకొన్నారు. నల్లంచుకు నల్లచెప్పులూ, ఎర్రఅంచుకి ఎర్రచెప్పులూ, జరీఅంచుకి తళుకుచెప్పులూ ధరించడం ఫాషన్ అయిపోయింది.

ఏ అలంకరణఅయినా తమకి తగినవిధంగా, దిద్దుకొన్నట్లు పైకి కనబడకుండా శ్రద్ధగా చేసుకొంటే ఆ అలంకరణ మీలో ఇమిడిపోయి 'అలంకరించుకొన్నట్లు' కాక మీరే 'అందమైనవారు'గా పరిగణించబడతారు. ★



పూసల దారంగా....

"పూసల దారంగా దంపతులు పరస్పరం" అని కుమారి శాంతాదేవిగారు వ్రాసిన వ్యాసం నాకు చాలా నచ్చింది. ప్రతి యువకుడు, యువతి గృహస్థులు కాబోయే ముందు, వారి సాంసారిక జీవితము పూల బాటలా గడచిపోదు. అందుకు ఇట్లాంటి అమూల్యమైన సలహాలను పొందితే తమ తమ సంసారనౌకను జాగ్రత్తగా ఒడిదుడుకులు లేకుండా నడిపించగలరని విశ్వసిస్తున్నాను. ఇట్లాంటి అమూల్యమైన సలహాలు, సందేశాలు ఇచ్చిన, అనుభవజ్ఞురాలైన (నా దృష్టిలో) శాంతాదేవిగారికి స్పెషల్‌గా నా ధన్యవాదాలు.

ఆర్. యస్. కాంతారావు
(రామచంద్రపురం.)

* * *

డియర్ సరళా,

'పెళ్లి చూపులు' విషయంలో మీ సలహాపై వచ్చిన విమర్శలకు మీ సమాధానం తగినట్టుగా వుంది. నిజంగా మీరు స్త్రీలైవుండి కూడ (బహుశః) పురుషుల హృదయం ఇంత చక్కగా అర్థంచేసుకొని మీ సోదరీమణులకు సలహా ఇచ్చినందుకు మిమ్మల్ని అభినందించకుండ వుండలేను. మీరు చెప్పినట్టు పెళ్ళిచూపులలోనే ఒకరినొకరు అర్థంచేసికొంటె ముందు ముందు అర్థంలేని అనుమానాలతో, ఆవేశపడి, ఆక్రోశించవలసిన అవసరం లేదనుకుంటాను. మీరు వ్రాసినదంతా చదివి చివరకు 'తప్పయితే ఉపసంహరించుకుంటాను' అన్నదానికి చాల బాధపడ్డాను. ఒక్కొక్కప్పుడు 'నిజం' చెప్పినా, సంఘం కొన్ని మూర్ఖపు ఆచారాలు, అభిప్రాయాలతో గుర్తించలేక పోవచ్చు. అంతమాత్రాన అది నిజంకాకపోతుందా! తప్పనిసరిగా ఒకనాటికి గుర్తిస్తారు. అదేవిధంగా మీ 'పెళ్ళిచూపులు' సలహాకు అనేక అపార్థములు కల్పించి, వూహించి వ్రాసినంత మాత్రాన మీ సలహా విరమించవలసిన అవసరం ఏమాత్రం లేదు—ఇకముందైన మన సోదరీమణులు మీ సలహా ప్రకారం ప్రవర్తించి దాంపత్య జీవితంలో సుఖపడగలరనుకుంటాను—కలకాలం అమూల్యమైన మీ సలహాలను మా అభిమాన ఆంధ్రపత్రిక ద్వారా తెల్పగలరని ఆశిస్తున్నాను.

ఎం. ఎ. (సోముల.)

* * *

నిద్రారాక్షసం

"'రాధ' గారి నిద్రారాక్షసం చదువడానికి బాగుండటమే కాకుండా అందులో నగ్న సత్యం గోచరిస్తుంది. అనుదిన జీవితంలో తటస్థించే నిద్రమత్తులను నరాహరి రాక్షసులతో పోల్చడమే గాకుండా, పౌరాణిక యుగంనుండీ యీ 'నిద్ర' కెందు కింత ప్రాముఖ్యం యిస్తున్నారనేది విశదంగా వ్రాసి నిద్రారాక్షసులకు కనువిప్పు కలిగించినందులకు వారికి నా అభినందనలు. నిద్రలో యీ వ్యాసం చదువనివారు తప్ప—మేలుకొని వుంటే ప్రతివారూ యీ 'నిద్రారాక్షసం' లోని నగ్న సత్యాన్ని గ్రహించగలరనే భావిస్తా."

వై. వెంకటేశ్వర్లు (అనంతపురం.)

* * *

వనితావాణి

వనితాలోకంలో మీరు ఎక్కువగా వ్యాసాలుమాత్రమే ప్రచురిస్తున్నారు. వాటి బదులుగా కుట్లు, వంటలు వేయవలెనని కోరుచున్నాను. మీరు యింతకుముందు పావురాలు, నెమలి పెంపకములగురించి వ్రాశారు. కానీ కుక్కల పెంపకంగురించి వేయలేదు. కాబట్టి ముఖ్యంగా ఆల్సేషియన్, స్పానిల్ జాతికుక్కల నెలాగ పెంచాలో ప్రచురించగోరుతున్నాను. మాయింట్లో ఆ రెండుజాతుల కుక్కపిల్లలున్నవి. వాటి వయస్సు 1 నెల మాత్రమే. కాబట్టి వానికి ఎలాంటి ఆహారం పెయాలో, విధిగంగా క్రమశిక్షణలో పెంచాలో పత్రికలో వేయగోరుచున్నాను.

కుమారి పి. సుశీలారెడ్డి (శ్రీకాకుళం).

* * *

'సరళ' గారి 'నేటి పెళ్ళిచూపులు' అనే వ్యాసము చాలబాగుందాగాను, సరసముగానూ యుంది. సరళగారి సలహాలలో యుంటే మంచితనాన్ని గ్రహించి ఆచరించాలి. ఆచరణలోపభూయిష్ట మయినపుడు ఆశయమునకు ముప్పవాటిల్లటము సహజముగదా! సరళగారి అభిప్రాయములతో నూటికి నూరుపాళ్ళు నేను అంగీకరించుతాను. పత్రికా ముఖమున వాదోపవాదములు చేయుట అంతమంచిపని కాదు. ముస్ముందుకూడ సరళగారు తమ అమూల్యమైన సలహాలను పత్రికాముఖమున వనితాలోకానికి అందిస్తారని ఆశిస్తూ...

తాడికొండ సామ్రాజ్యం (గుంటూరు).

* * *

"అసలు వారికి ఎవరయినా—కానివారికి కాలక్షేపం" చదివేక సరళగారిక్ విద్యాధికులైన యువతులమీద కలిగిన అభిప్రాయానికి చాలా విచారం కలిగింది. "నేటి యువతులు తమ జీవిత భాగస్వామియొక్క మనస్తత్వాలు తెలుసుకోకుండానే పెళ్ళయితే చాలనే ధోరణిలో ఉన్నారా?—అన్న సరళగారి వాక్యం సమంజసమైనదికాదు. నిజానికి ఆశయాభిరుచులు తెలుసుకోవాలని తాపత్రయపడేది విద్యాధికురాలైన యువతే. విద్యావిహీనమైన యువతి—తనభర్తను ప్రత్యక్షదైవంగా ఆరాధించి, అతనినోటిమాట-అవశ్య శిరోధార్యం అని భావిస్తుంది. (అంతా అలాగ ఉన్నారనికాదు) విద్యాధికురాలైన యువతి తన జీవిత భాగస్వామి-ప్రాణస్నేహితుడై, తన ఆశయాభిరుచుల కొకస్థానం ఇచ్చేవాడుగా వుండాలని వాంఛిస్తుంది. అంచేత పెళ్ళికిముందు వరుని ఆశయాభిరుచులు తెలుసుకోవాలని ప్రాకులాడుతుంది—అందుకు పెళ్ళిచూపుల సందర్భములో ఏకాంతంగా అభిప్రాయాలు మార్చుకోవచ్చన్న సరళగారి సలహా అనుచరణ యోగ్యంకాదు. (క్షమించాలి మీసలహా వ్యతిరేకిస్తున్నందుకు)

ఎంతచదువుకున్నా స్త్రీకి సహజమైన సిగ్గంటూ ఒకటుంది. (ఒకరిద్దరు సిగ్గులేనివారుండొచ్చు, వారిమాట అప్రస్తుతం. అయినా వారికొకరి సలహాతో అవసరం ఉంటుందనుకోను) అందులోనూ పెళ్ళిచూపులాంటి తంతుల విషయంలో స్త్రీకి సిగ్గుమరీ ముంచుకొస్తుంది. అలాంటివారు నిర్దేశించిన స్థలంలో నియమించిన కాలపరిమితిలో తమఅభిప్రాయాల నొకరితో మార్చుకోవటం(అందులోనూ కాబోయేవరునితో)-

మహిళా కార్యకర్తలే తప్ప విడిచి జరగటం అసంభవము–కనుక సరళగారు, తమసలహాను వ్యతిరేకిస్తున్నారని విద్యావంతులైన యువతులపై కలహించక వారికి మరోమంచిసలహా ఇస్తారని ఆశిస్తూ ఇంతటితో ముగిస్తున్నా.

'పద్మిని' (నర్సీపట్నం).

* * *

సరళక్క—య్యో!

"శీలం అనేది మగవారికే కాదు మగవారికీ ఉంది. నిజాయితీగా, సజావుగా ప్రతి సంసారం చేయాలనే కోరిక ఆడవారికేకాక మగవారికీ ఉంది.

ఎంత అభినివేశంతో నీవీమాట అన్నావో–నాకు అనుభవం. నీసలహా ఉపసంహరించుకో వద్దు–సరళక్క—య్యో.

నివేదిత (హైద్రాబాద్).

* * *

శ్రీ ఖండ్

20-7-1960 పత్రికలో కె. రాజ్యలక్ష్మి గారు పాకశాలలో వ్రాసిన శ్రీ ఖండ్ గురించి చదివాను. తయారు చేసినాము. మేము మాత్రం దాన్ని సమోసాకు చేసినాము. మా వారు దానిని బ్రెడ్‌కి వాడుచున్నారు. అది రోజూ చెయ్యమని కేకలేయుచున్నారు. మా ఇంట్లో పెరుగు లేకపోతే రోజూ అరసేరు పాలు కొని తోడుపెట్టుచున్నాను. ఎన్నో రోజులనుండి మావారు రాజ్యలక్ష్మిగార్కి అభివందనములు తెలుపుమనుచున్నారు. ఇవ్వాళ వారికి తెలుపుచున్నాను.

ఇలాగే మంచి మంచి వంటల గురించి తెలుపుతున్న వార్కి నా ప్రత్యేక అభివందనములు.

జి. ఇందిరాదేవి,
అలువాల.

* * *


కోటి సోదరీమణుల విమర్శలకు సమాధానంగా సరళగారి "కోటి పెళ్ళి మాత్రలు" వ్యాసం బాగుంది. సరళగారు వేసిన మూడు ప్రశ్నలు ప్రతి సోదరికీ పరీక్షలాగుంది.

యల్. ప్రభావతీరెడ్డి,
బుచ్చిరెడ్డిపాళెం.

* * *

అర్యా, 20-7-60 'ఆంధ్ర వారపత్రిక' లో వి. కృష్ణకుమారిగారు, వనితాలోకంలో వ్రాసిన "పనిపాట్లనుంచి "పంచశీల" దాకా, సర్దుకుపోవడమే శరణ్యం" అన్న వ్యాసం చదివితిని. మొత్తంమీద బాగున్నది, గాని ఆమె వ్రాసినప్రకారం, ప్రతీవారూ, ఆ విధంగా సర్దుకుపోవడం, నిత్యజీవితంలో కష్టసాధ్యం. పత్రికల్లో వ్రాయుట, ఉపన్యాసాలు యిచ్చుట, ప్యాక్టులపై సంతకాలు పెట్టుట, సులభమేగాని వాటిప్రకారం ఆచరణలో, నిత్యకృత్య జీవితంలో పెట్టుట కష్టము. ఉదాహరణ: "పంచశీల" ప్యాక్టుపై, మనదేశంతోపాటు, చైనాదేశం కూడ సంతకం పెట్టలేదా? పెట్టినది. కాని ఆఖరికి 1200 వేల చదరపుమైళ్ళ జాగా, మనదేశ ద్వారం ముందర, అక్రమంగా ఆక్రమించలేదా? అతిమిక్కిలి సర్దుకొనిపోతే, అది మన నీరసత్వమని (వీక్‌నెస్) పైవారుఅనుకుంటారు గాని, సర్దుకుపోతున్నారని, ఉదారస్వభావులని, యేమాత్రం అనుకోరు. డాక్టరు రోగం చూచి, కనిపెట్టి రోగికితగ్గమందు డోసులు ప్రకారం యిస్తున్నట్లు, మనం కూడ, మనిషి మనస్తత్వాన్ని చూచి, కనిపెట్టి దాని కనుగుణ్యముగా సర్దుకుపోవడమే, సాధ్యమయినంతవరకూ శరణ్యము. అవతలవారితో "భళీ" అన్నవారు సర్దుకుపోవచ్చు; లేని వారికి కష్టమేను. రచయిత్రికి వనితాలోకం ద్వారా నా ధన్యవాదములు.

రుద్రావఝల సుబ్బలక్ష్మి,
రాంచీ (బీహార్).




కర్టెన్లకు, టేబుల్ క్లాత్‌లకు

—వి. సీతామణి ([illegible])

ఇప్పుడు

మీకు ప్రియమైన
ఆరోగ్యముచేకూర్చే
విటమినులు కలిసిన
వాటర్‌బరీస్ కాంపౌండ్
తీసుకోండి


భారతదేశమందు మిక్కిలి ప్రియమగు. అమూల్యమైన విటమినులతో కూడిన టానిక్కును మీరు యిప్పుడు కొనగలరు. ప్రఖ్యాతి గాంచిన వాటర్‌బరీస్ కాంపౌండ్ ఫార్ములాలో ఆరోగ్యమును. పుష్టిని కలిగించెడు అనేక విటమినులు చేర్పబడినవి. వాటర్‌బరీస్ విటమిన్ కాంపౌండ్ మీకు అనేక విధములుగా మేలు కలుగజేయును. ఇది రక్తమును వృద్ధిచేసి, కోల్పోయిన శక్తిని మరల చేకూర్చి, మీకు ఉత్సాహము నిచ్చును. ఇది నరములకు సత్తువ కలుగజేసి కండరముల అభివృద్ధికి తోడ్పడుటయేగాక వ్యాధులను కూడా నిరోధించును. జబ్బు చేసిన తరువాత త్వరగా స్వస్థత పొందుటకు యిది చాలా సహాయపడును.



వాటర్‌బరీస్
విటమిన్
కాంపౌండ్

మీ ఆహార పోషణను పూర్తిచేయును.

దగ్గు, జలుబులకు క్రియోసోట్ మరియు గ్వైకాల్‌తో కూడిన వాటర్‌బరీస్ కాంపౌండ్ ఎఱ్ఱ లేబిల్ గల సీసాలో కూడా లభించుచున్నది.





జీవనగంగ

పురాణం సూర్యప్రకాశరావు

(గతవారం తరువాయి)

అతను అక్కడినుంచి కదలబోతుంటే "ఆ నాడు పదిరూపాయలెందుకు ఇచ్చారు" అన్న కేక లేసింది. "ఉండండి అమ్మతో చెబుతాను" అంటూ ఆపిల్ల లోపలికి పరుగెత్తింది. అతను గబగబా సందులూ గొందులూ దాటి మెయినురోడ్డుమీదకు వచ్చేశాడు. అతని గుండెలు దడదడా కొట్టుకోసాగాయి. చిన్నగాపోయి పార్కులో కూర్చున్నాడు. ఎండ తెరతీసింది. చెట్టునీడ చల్లగా మీద పడుతూంది.

సిమెంటు బెంచీమీద కూర్చుని ఒకాయన కాగితంమీద లెక్కలు వేసుకుంటున్నాడు. పక్కన న్యూస్ పేపరు గాలికి టపటపా కొట్టుకొంటూంది. అతనిపక్కగా ఎర్రని మందారపువ్వు తొంగిచూస్తూంది. కొబ్బరి ఆకుల్ని దూసుకుని గాలివిసురుగావచ్చి వంటికి తగులుతూంది. కుర్రాళ్లు గేటుదగ్గర గోలీకాయలాట ఆడుతున్నారు. కొంటెగా ఒకడు గంతులువేస్తున్నాడు. రోడ్డు వార రిక్షాలూ బస్సూ పోతున్నాయి. రోడ్డుమధ్య జనంపోతున్నారు. అది మనవాళ్ల ప్రత్యేకత. లారీవాడుఊరుమధ్య పాతికమైళ్ళ వేగంతో పోతున్నాడు. ఎవరినోగుద్దేసి ప్రాణం తీసినా డబ్బు చెయ్యలేని పనిఏమిటి ఉందీ లోకంలో? ఆ విషయం లారీ యజమానికి తెలియదూ? అన్నీ అందరికీ తెలుసు. అందరూ బ్రతుకుమీద విరక్తి చూపే రోగానందుల్లా పట్టీపట్టనట్టుగా పోతూంటారు. పౌరధర్మాలంటూ పోలీసుశాఖ ప్రచారంచేస్తే వినేదెవరు? ప్రమాదం జరిగితే ప్రభుత్వాన్ని తిట్టటం చాతనవును. రోడ్డుమధ్యను నడవకూడదని తెలిసినా మధ్యనే పోతూంటారు. మునిసిపాలిటీవాళ్లు రోడ్డు వెయ్యటానికి రబ్బిష్ తెచ్చి పడేస్తే పౌరులు తలో బండీ రాత్రికి రాత్రి దొడ్లో పరిపించుకుంటారు. అరుగుమీద కూర్చుని ప్రభుత్వాన్ని విమర్శిస్తూంటారు. పెళ్ళానికి వంట చేతకాకపోతే ఆడవాళ్ళకు నాగరికత పెరిగిపోతూందనీ, దానిని ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తున్నదనీ, ఆడవాళ్ళకు ఇంటి బాధ్యతలపట్ల అశ్రద్ధ ఎక్కువయిందనీ అందుకనే ఇవాళ భార్య వర్వాలో ఉత్కృ ఎక్కువగా చేసిందనీ ఒకాయన ప్రభుత్వాన్ని విమర్శిస్తూండేవాడని లక్ష్మణరావు చెబుతూండేవాడు.

సాయంత్రమయింది. క్రమంగా పార్కులోకి జనం రాసాగారు. రేడియో గొట్టాలు బుర్రు బుర్రు మన్నాయి.

"ఇక ఇక్కడ ఉండకూడదు" అనుకుని మల్లిబాబు అక్కడ్నించి కదిలాడు. "నీకు ఏకాంతం అంటే ఎక్కువ ఇష్టం అనుకుంటాను" అని లక్ష్మణరావు అంటూండేవాడు. ఈ జబ్బు చిన్నపటినుంచీ అతనిలో జీర్ణం అయిపోయింది. అమ్మ వంటగదిలో పనిలో ఉండిపోతే ఇక పలకరించే వారే ఉండేవారు కాదు. తమ్ముడు బాగా పసివాడు. ఒంటరిగా పుస్తకాలు పరుచుకుని గదిలో చదువుకుంటూ గడిపేవాడు. ఒక్కడే ఆడుకునేవాడు. అప్పుడప్పుడు తల్లి పక్కన కూర్చుని తోడుగా ఆడుతూండేది. ఈయన నాన్న. ఈయన్ను ప్రేమించాలి అని అతనికి పదిహేను సంవత్సరాలు వచ్చే వరకూ తెలియనే లేదు. అప్పటికే ఆయనగురించి ఒక బీభత్సమైన అభిప్రాయం అతనిలో గాఢంగా నాటుకుపోయింది. అది చెరిగిపోవటం అంత సులువైన విషయంకాదు. అందు కవసరమైన మార్పుకూడా ఆయనలో లేకుండాపోయింది. వయసు ముదురుతున్న కొద్దీ ఆయనలో ఆ వికృత స్వభావం చిలవలూ పలవలూ వేసుకుని పెరిగిందేకాని తరగలేదు. ప్రేమగా ఒక కన్నీటి చుక్కనుకూడా ఆయన చూడకుండానే వెళ్ళిపోయారు. ఇంతకంటె పంతులుగారి మరణం వెయ్యిరెట్లు నయం. ఆయనకోసం బాధపడే ఆత్మీయులు ఉన్నారు.

మల్లిబాబు పూలమొక్కల్ని తప్పుకుంటూ వీధిలోకి వచ్చేశాడు. ముంతకింద పప్పు అమ్మేవాడి చుట్టూ అన్ని తరగతుల వాళ్ళూ మూగిఉన్నారు. కొస్త దర్జాగా ఉన్నవాళ్ళు దూరంగా నిలబడి పురమాయిస్తున్నారు. ఉల్లిపాయ ఘాటు మెదడుకు అంటింది.

రమణకు ఉల్లిపాయ అంటే గిట్టదు. రమణకు చాలా గిట్టవు. ఎన్ని వదుల్లు ఉండేవో అంతకంటే జీవితం ఎదురుతిరిగిపోయింది. ఆ లోటు ఎవరు పూడ్చగలరు? మళ్ళీ పెళ్ళి చేసుకుంటే? పిల్లలున్నారు. పుల్లల్లాగ. అందునా వాళ్ళ ముచ్చటయిన హారతి కర్పూరంలాగా కరించిపోయి వీధి బ్రతుకయిపోతే? మగవాడికి పిల్లలుంటే మరో పెళ్ళి చేసుకుంటే బాదరబందీ లేదు. ఆడదానికి పిల్లలుంటే గట్టెక్కి? సంఘందృష్టికి అది వికృతంగానే కనిపిస్తుంది.

"రాధ చాలా సులువుగా క్లిష్టమయిన సమస్యను పరిష్కరించేసింది. రమణ నేర్పుగా అర్థంచేసుకుంది. నిజంగా ఈ రెండుసంవత్సరాలలో రమణ మానసికంగా ఎంత పెరిగింది. ఎంత అనుభవం!"

కుక్కపిల్ల కాళ్ళకు అడ్డంపడి కుయ్యోమని తప్పుకుపోయింది. తల్లికుక్క తనేదో చేశాననికాబోలు వెనకనుంచి తన్నుచూసి మొరుగుతూంది. కుర్రాళ్ళు నవ్వుతున్నారు.

దుకాణాలు విశ్రాంతి లేకుండా అమ్మకంలో మునిగిపోయాయి. కొన్నవాళ్ళు వస్తువుల్ని పరీక్షించుకుంటున్నారు.

చెట్లమొదళ్ళలో బుట్టల్లాగ చిల్లర బేరగాళ్ళు, చెప్పులు కుట్టేవాళ్ళు, ఒకళ్ళనొకళ్ళు గుర్రుగుర్రుగా చూసుకుంటున్నారు. ఓముసలమ్మ నాలుగు చక్కిలాలు, అయిదు మిఠాయిఉండలు, పదిబజ్జీలు బంగడిలో పెట్టుకొని చెట్టుకు జారబడి ఈగలు తోలుకుంటూంది. సాయబు మంగలిషాపుముందు కత్తులు సానపడుతున్నాడు. పిల్లల్ని వెనకేసుకుని బెలూన్లు అమ్ముకునేవాడు సీతాకోకచిలకలా వయ్యారంగా నడుస్తున్నాడు. వెనకాల పిల్లలు గెంతుకుంటూ పోతున్నారు.

చెట్టుకొమ్మలమధ్య రెండుకాకులు కట్టుదిట్టంగా గూడుఅల్లుకుంటున్నాయి. బూట్ పాలిష్ కుర్రాడు బజాన పంచీ వేసుకుని

చేతిలో బ్రష్‌తో కాస్త పొగ్గా ఉండే వాళ్ళను వెంట తరుముతున్నాడు.

బిచ్చగాళ్లు కాళ్ళా వేళ్ళా అడ్డం పడుతున్నారు. గుర్రబ్బండివాడు సగం దూరం వచ్చిన తర్వాత లోపలివాళ్ళతో బేరం తెగక పేచీ పెడుతున్నాడు.

కిక్కిరించిన బస్సును ఎక్కించుకొని లాగలేక రిక్షావాడు నెత్తురులాంటి చెమట కక్కుతున్నాడు. లోపల కూచున్న స్థూలకాయులిద్దరూ చోటుచాలక ఇరుక్కుపోయి కూర్చున్నారు.

ఎక్కడ ఎవరిముఖాలు చూసినా బ్రతుకు బరువు ఛాయలు! పోరాటం! ఆశ! ఉన్నవాడయినాసరే, పలకరిస్తే "ఏం రోజులు బాయీ బ్రతకటం కష్టమయిపోతూంటే" అంటాడు. బ్రతకటం అనేకరకాలు. ఒక్కొక్కరి దృష్టిలో ఒక్కొక్క రకంగా ఉంటుంది. పొట్టకుగంజినీళ్ళు దొరకనివాడు 'బ్రతకటంఎంతకష్టం' అనుకుంటే కొడుక్కు విదేశాలకువెళ్ళే అవకాశం పోయిందని ఒకాయన 'బ్రతకటం ఎంతకష్టం' అనుకుంటాడు. బ్రతకలేని గుమాస్తాప్రాణి అదేప్రశ్న వేసుకుంటే గుమాస్తాలను బంట్రోతులుగా వాడుకునే ఆఫీసరుగారి పెళ్ళాం మెళ్ళో కనీసం అరడైను కాసుల బంగారమైనా లేకపోయిందే అన్న బెంగతో అదేప్రశ్న వేసుకుంటుంది. ఎవర్ని కదిపినా 'బ్రతకటం ఎంతకష్టం' అన్న మాటే.

మల్లిబాబు ఇంటికి వచ్చేశాడు. రమణమ్మ పిల్లవాడ్ని కూచోపెట్టి దగ్గరుండి చదివిస్తోంది. మల్లిబాబును చూసి "అన్నపూర్ణ అక్కయ్య ఉందా మల్లీ" అంది.

"లేదు. చాలాసేపు చూశాను."

జీవనగంగ

"బహుశా అతనితో వెళ్ళిపోయిందేమో!"

"అదే ఆలోచిస్తున్నా. ఒకవేళ అదే నిజం అయిఉంటే ఆమె సంపాదించిందేమైనా ఉంటే అది కాస్తా హారతికర్పూరంలాగ హరింపచేసి తన్ని బయటికి గెంటేస్తాడు. అదే భయం."

"రామ రామ! అలా అనకు మల్లీ. అలా ఎందుకు అనుకోవాలి చెప్పు. ఆమె జీవితం మళ్ళీ చిగురిస్తోందేమో. అతని బుద్ధి నిజంగా మారకూడదా?" అంది రమణ ముక్కుమీద వేలు వేసుకుని.

"ఆమె సుఖపడకూడదని నేను అనటం లేదు. అతనిలో మార్పు అంత తేలిగ్గా వస్తుందని నేననుకోను" అన్నాడు మల్లిబాబు చొక్కా విప్పుకుంటూ.

బాబు పుస్తకం మూసి "ఆకలవుతోంది పిన్నీ" అన్నాడు.

రమణమ్మ వంటగదిలోకి వెళ్ళింది. లోపలినుంచి పీటల చప్పుడు వింటూ కాళ్ళు కడుక్కుని తుడుచుకుంటూ "మొన్న పరీక్షల్లో మార్కులు ఎలావచ్చాయిరా?" అని బాబును ప్రశ్న వేశాడు.

బాబు వెనకాలే నడుస్తూ జాబితా అంతా చదువుతున్నాడు. "బాగుంది. అయితే నీకు రెండు రూపాయలు ప్రైజంటు. ఇంకా బాగా మార్కులు వస్తే అయిదు రూపాయలిస్తాను" అన్నాడు మల్లిబాబు కంచం ముందు కూచుంటూ.

"వాడు బాగానే చదువుతుంటాడు. చదువుమీద పట్టుదలా శ్రద్ధా ఉంది" అంది రమణ.

కొంతసేపు పోయింతర్వాత రమణ ఎదురుగుండా కూచుంటూ "మల్లీ నే చెప్పిన విషయం ఏం ఆలోచించావ్?" అంది.

మల్లిబాబు ముఖం ఎత్తి "అంతకంటె సంతోషకరమైన విషయం ఏముంది రమణా? నువ్వు నేర్చుకుంటానంటే నిరభ్యంతరంగా నేర్చుకో. నీకు ఓ మిషను నేను కొనిస్తాను. నెలనెలా నీకు కొంత డబ్బు పంపుతాను. కొద్దిరోజులు కష్టపడితే వృద్ధిలోకి వస్తావు" అన్నాడు.

రమణ ముఖంలో వెయ్యిదీపాలు వెలిగాయి.

* * *

వారం రోజుల తర్వాత ఒకనాడు అన్నపూర్ణ కుటీరం తలుపులు తెరిచి ఉండటం గమనించాడు మల్లిబాబు.

మల్లిబాబు లోపలికి అడుగుపెట్టగానే "రా తమ్ముడూ" అంటూ పలకరించింది అన్నపూర్ణ. గలీజాగా ఉన్న ఇల్లు సర్దుకుంటూంది.

మల్లిబాబు కుర్చీలో కూర్చుంటూ "ఈ పదిరోజుల్నించీ ఎక్కడికి వెళ్లావు అక్కా" అన్నాడు.

బట్టలమీద బూజు దులుపుకుంటూ "అదంతా ఒక గాథ తమ్ముడూ" అంటూ ఆమె రెండు చేతులూ ముందుకు చాచింది. రెండు చేతులమీదా ఎర్రటి వాతలు కదుములు కట్టి ఉన్నాయి.

మల్లిబాబు నవ్వుతూ "నువ్వు చాలా తెలివైనదానివనీ, గడుసుదానివనీ పొరబడ్డాను. ఆ దెబ్బలు చూస్తూంటే అదే అనిపిస్తూంది" అన్నాడు.



ఆమె తలవంచుకుని మాట్లాడలేక పోయింది.

"ఇన్ని అవమానాలు పొందావు. జుట్టు పట్టుకుని వీధిలోకి తోసి గడియవేసుకుని ఉంటున్నప్పుడు లోపల పరిగాడు నీభర్త. నీ నెత్తురు దాహంపుచ్చుకుని నీ బ్రతుకును వీధిపాలు చేశాడు నీభర్త. ఇవాళ నాలుగు డబ్బులు సంపాదించుకుంటూ వచ్చాగా రోజులు వెళ్ళిపోతుంటే ఉన్నదేమయినా ఉంటే పట్టుకుపోదామని వాడు వస్తే, నాలుగు మెరమెచ్చు కబుర్లుచెప్పి, కంటినీరు చూపిస్తే జాలిగా జారిపోయి వెంటపడ్డావు. ఇప్పుడు దేహులాడి వాడి కాళ్ళు చూస్తున్నావు. నువ్వు అందరిలాంటి ఆడదానివి కావనుకున్నాను అక్కా. కాని ఆ బానిస తనం నీలోనూ నరనరాలా జీర్ణించుకుపోయి ఉంది. ఆ విషయం ఇప్పుడే తెలుసుకున్నాను. నే వస్తాను" అంటూ అతను లేవబోయాడు.

అన్నపూర్ణ తలెత్తి "నేను చెప్పేది కూడా నాలుగుమాటలు వినిపో మల్లిబాబూ" అంది.

అతను ముందుకువేసిన అడుగు వెనక్కు తీసుకుని "ఏమని చెబుతావక్కా. ఏమి ఉంది చెప్పటానికి?" అన్నాడు.

"నిజమే ఏమీ లేదనుకో. కాసేపు కూర్చో" అంది.

అతను గుమ్మానికి జారబడే నిలబడి పోయాడు.

చాలాసేపటివరకూ ఆమె నోరు మెదప లేక పోయింది. అతను వెనక్కు తిరిగిచూస్తే ఆమె కళ్లొత్తుకుంటూంది.

అతను వెనక్కు తిరిగి "నీమనసు కష్టపెట్టి ఉంటే క్షమించు అక్కా. ఆవేశంలో ఏమేమో అనేశాను. అనౌచిత్యంగా ప్రవర్తించాను" అన్నాడు.

"లేదు తమ్ముడూ. అదికాదు."

"అయినా సాంసారిక జీవితంమీద నీకింత ప్రలోభం ఉందని నేనూహించలేక పోయాను."

"నేనూ మనిషినేగా తమ్ముడూ. డబ్బు ఒక్కటే ప్రధానం కాదుగా!"

మల్లిబాబు కుర్చీలో కూలబడి వెనక్కు వారబడిపోయాడు. ఈ సమాధానంతో అతనిలో ఆవేశమంతా అణగారిపోయింది. అతనిలో దానికి జవాబు అంటూ ఏదీ లేకుండాపోయింది. ఎంతబాధతో ఆమాటలు ఆమె చెప్పక తప్పలేదో అతను అర్థంచేసుకున్న మరుక్షణం హృదయం ద్రవించి కన్నీరుగా కారిపోయింది. ఆపుకుందుకు ప్రయత్నించే శక్తి కూడా అతనికి లేకుండాపోయింది.

ఆమె తలవంచుకునే [illegible] ఉండి పోయింది.

కొన్ని నిముషాలు గడిచింతర్వాత భారమైన స్వరంతో "నేను అనుభవంలేని చిన్నవాణ్ని అక్కా. క్షమించు" అన్న మల్లిబాబు మాటలకు ఆమె తలెత్తింది.

మల్లిబాబు ముఖం చెరువయి చెంపలన్నీ తడిసిఉన్నాయి.

37

అన్నపూర్ణ అక్కయ్యకు సంగీతం కొంతవరకు వచ్చు. పది పన్నెండు త్యాగరాయ కీర్తనలు బాగా సాధకం చేసిందేమో శ్రావ్యంగా పాడగలదు.

ప్రతి రెండు మూడురోజులకూ ఆమె ఒక మారు వచ్చి రమణకు పాడి వినిపిస్తూంటుంది. తనకి తెలిసిన పాటలు పాడి తృప్తిగా చదివి వినిపించి వెళ్ళిపోతూంటుంది. ఆమె గాథ అంతా మల్లిబాబు ద్వారా విన్న రమణ ఓ మూల [illegible] వెళ్ళింది. ఆమె తిరిగి వచ్చేసరికే బాగా పొద్దుపోయింది. ఒక్కర్తే రాలేదు. కూడా అన్నపూర్ణ కూడా వచ్చింది.

రమణమ్మ వచ్చేసరికి ఉయ్యాలలో పాప గీపెట్టింది. ఆమె పాపను పొత్తిళ్ళలోకి తీసుకుని పాలివ్వసాగింది. అన్నపూర్ణ ఆ పిల్లవాడిని ఎత్తుకుని "రమణమ్మను నేను మా యింటికి తీసుకుపోతున్నాను. పిల్లవాడితో మా కుటీరం ఇంకా అందంగా ఉంటుంది" అంది.

మల్లిబాబు 'అన్నీ నాకు తెలియకుండానే జరిగిపోతున్నాయే' అన్నాడు.

'మీ సహకారం కూడా ఉంటేనే, విశ్రాంతిగా వెళ్ళిపోతాం. రోజులు.'

రమణ తలెత్తి 'రాత్రికి ఉత్తరం రాశాను' అంది. మల్లిబాబు ఆశ్చర్యపోయాడు.

"ఏమని రాశావ్! అని అడగవేం తమ్ముడూ" అంది అన్నపూర్ణ నవ్వుతూను.

"ఆమెను తోడుంచి ఆమె నాకే ఉంటుంది."


మల్లిబాబు ప్రయాణం స్థిరం అయి పోయింది. పోయే ముందే అన్నపూర్ణ తన్నతో ఇల్లు ఖాళీచేయించి రమణను పిల్లల్ని తన చోటుకు తీసుకుపోయింది. ఒక కడుపున పుట్టినవాళ్ళలాగ ఇద్దరూ కలిసి పోయారు. మల్లిబాబును సాగనంపటానికి ఇద్దరూ స్టేషనుకి వచ్చారు.

'నువ్వు వృద్ధిలోకి వస్తే అదే నాకు సంతోషం' అంది రమణ.

రమణ చేతులు తన చేతిలోకి తీసుకు

(64-వ పేజీ చూడండి)

వెనుకటి గుణం



'సుధానిధి'

ఎలుకతోలు తెచ్చి ఏడాది ఉతికినా
నలుపు నలుపేగాని తెలుపురాదు

* * *

తామ్రపర్ణీ నదీ తీరంలోని కళ్యాణారణ్యంలో చాలా కాలముగా ఒక సింహాలజంట కాపురం చేస్తూంది. వారికి యిద్దరు మగసంతానం కూడా కలిగింది. ప్రతిరోజూ పిల్లల్ని గుహలో వదిలపెట్టి వేటకు బయలుదేరతాయి సింహాలు.

ఒకనాడు ఆడసింహానికి ఒంట్లో నుస్తీ చేసింది. రాజు "ఏమండీ నే ఇవాళ వేటకి రాలేను, మీ తొక్కరే పిల్ల దొరికిందేదో పట్టుకురండి" అని మగ సింహాన్ని పంపించింది.

కాని అలా పోయిన మగసింహం అంతు పంతూ లేకుండా పోయింది.




పిల్లలతో టలాస్తూంది తల్లి సింహం. ని ఆకలి బాధపోసాగింది. అటూ ఇటూ ప్రచారు చేసింది. అయినా లాభం లేకపోయింది. ఏమన్నాగాని తానే బయలుదేరుదా మనుకొనేలోగా ప్రవాహ అవతరించాడు.

"ఏమండీ ఏమన్నా దొరికాయా?" అని ఆత్రంగా అడిగింది. "ఏదీ ఏమీ దొరకలేదు, ఇవాళ ప్రకరేది ఎవరి ముఖం చూశానోగాని' అని వచ్చింది సమాధానం మెత్తమెత్తగా.

"వడ్డించినట్లేవుంది. ఇంకెవరి ముఖం చూసుంటారు... నీళ్ళు త్రాగుతూ మీ ముఖమే చూచుకొనివుంటారు." అని ఝాడించింది ఆడు సింహం... నఖశిఖపర్యంతం పరీక్ష చేసి, "అదేమిటండీ చేతుల్లో ఏదో ఉన్నట్లుంది గదా?" అని ప్రశ్నించింది.

"ఇదొక నక్క కూన. త్రోవలో దొరికింది. చంపటానికి చేతులు రాక ఇలా తెచ్చాను. ఇక నువ్వేమన్నా చెయ్యి" అని [illegible]



అందించింది మృగసింహం.

"చేశాక్లే పెద్ద ఘనకార్యం" అని సూర్యకాంతం పోజులో లొక్కుంది కూనను. అటూ ఇటూ కదిపి చూచింది. చివరకు తనకు కూడా చంప బుద్ధి గానట్లేదని తేల్చింది. తన పిల్లల్తో బాటుగా పెంచ నిశ్చయించింది. మృగసింహం సరేనంది.

కొంత కాలం గడిచింది. ముక్కలా వున్న నక్కపిల్ల నక్కలా తయారయింది. మామూలు నక్కలకన్న రెండింతలు బాగా వుంది. "బ్రారా ప్రిరా" చూచుకొని తాను నక్కననే విషయమే మరచిపోయింది! నిజం కూడా అంతే! పాపం వాటి క్షేమైనా నిలువపుటద్దా లున్నాయా? నింపాదిగా బజారు కెళ్లేముందు మాచు కొనటానికి!


ఒకనాడు సింహం కుటుంబం షికారు బయలుదేరింది. కాని పెద్ద వార్ని, చిన్న వార్నీ రెండు భాగాలయారు. నక్కగారు పెద్ద స్టంటు హీరో పోజు పెట్టి "లాభం లేదోయ్. గెలిచినా, ఓడినా మనంతట మనం పోవాలి గాని పాలుత్రాగే పసి పిల్లల్లా పెద్దవాళ్ళ వెంట పోరాదు. 'అమ్మా అదేమిటి. అమ్మా ఇదేమిటీ' అని అడుక్కుంటూ వెళ్ళటం మనకు అవమానకరం కూడాను' అని నిర్ణయించింది సింహాపు పిల్లలు వెను కాదంటాయా? సై యన్నాయి.

ముగ్గురూ కలిసి చెట్లు గుట్టలు దాటి ఓ గుబురైన అడవి చేరుకున్నాక 'నక్క ఎప్పుడూ ఇదుగో ఇలా నడవండి, అలా మళ్లండి, జాగ్రత్త జాగ్రత్త' అని లౌడ్ స్పీకర్ లా పురమాయించసాగింది. ఇది చిన్న సింహాలకు కొంచెం కష్టమనిపించింది 'ఏమండీ నక్కయ్యగారూ, తమరలా ఆరున్నర శ్రుతిలో వెనకనుండి మొత్తుకొనే బదులు ముందుకొచ్చి ముచ్చటగా చెప్పండి. మాకు చేతగాకుండా వుంది' అని అడిగేశాయి.

నక్కగారి గొంతులో పచ్చి వెలక్కాయ కుక్కినట్లయింది. నిజంగా పోగమానికైనా ముందుకు పోవాల్సింది. కాని గుండె 150 మైళ్ళ స్పీడ్ లో కొట్టుకుంది! కళ్ళు తేలిపోయాయి!! కాళ్ళు జారిపోయాయి!!! అయినా ఎలాగో తమాయించుకొని 'అదిగాదు తమ్ముళ్ళూ, నేను పూర్తిగా ముందుకొచ్చేస్తే వెనక జాగ్రత్త ఎవరు తీసుకుంటారు? ఇలా వుంటే ద్విపాత్రాభినయం చేసినట్లు రెండువైపులా చూసుకోగల్గుతున్నాను, అని సర్దుకొంది.

"అప్పుడే నువ్వెలాగైనా ద్విపాత్రాభినయం చేయగలవు" అని అర్థోక్తిలో అన్నాయి సింహాపు కూనలు.

అలా వారు కొంత దూరంపోగా



వెనుకతిగుడాం

ఒక పెద్ద హిమాలయపర్వతమంత ఏనుగు కనిపించింది. ఊరికే పోక పీటన్నిటినీ చూచి 'ఇహిహీ పీరులు బయలుదేరారోయ్' అన్నట్లు దాని భాషలో నకిలించింది. సింహాపు పిల్లలకు మరీ మితిమీరిన కోపం వచ్చింది. 'ఓరీ దుర్మార్గుడా... నిన్నేమి చేసెదమో చూడుము' అన్న ఫోజులో దుముకబోయాయి. కాని నక్కగారు అడ్డగించి—

"అరే అబ్బాయిలూ... అల్లాటప్పా గొంగూ రనుకున్నారేమో! అది ఏనుగనుకోండి. అమాంతం ఆవకాయ ముక్కలా నంజుకుంటుంది. పోట్లే సేవన్నా తల్చుకుందామంటే ఇవాళ ఆదివారమైపోయింది! ఇవాల్టి కూరుకోండి. నా మాటవిని చెడిపోయినవాడెవడూ లేడు' అని సి. యస్. ఆర్. లా హితబోధ చేసింది.

దానితో పాపం సింహాలు రెండు, ఉన్న కాస్త ధైర్యం కోల్పోయి నిలువునా చూస్తూ ఊరుకున్నాయి. నక్కగారి అధ్వర్యంలో ఇంటిముఖం పట్టారు చేసేదిలేక.

కాని ఈసారి నక్కగారు ముందు నడవటం—కాదు ఉరకటం ప్రారంభించింది. సింహాపు పిల్లలకు నవ్వు ఆపుకొందామన్నా ఆగలేదు. 'ఎంత పిరికి!' అని గేలిచేశాయి.

నక్కగారి కోపం నాలుగింతలయింది. "తకిటథక ధిక్కారమును సైతునా?" అని గగ్గయ్యగారి ఫోజులో ఇద్దరికీ చెరి రెండు వడ్డించి ఇంటికి పరుగు తీశాయి.

కాని ఇల్లు చేరిన వెనుక ముగ్గురికీ పోరు తీవ్రరూపం ధరించింది. సింహాపుపిల్లలకు దెబ్బ లెక్కువై ఏడ్వసాగాయి. ఈ రోదన విని మూడవప్రపంచయుద్ధం ఇంకా ప్రారంభం కాలేదర్రా అన్నట్లు తల్లి సింహం తటాలున రంగస్థలానికి ప్రవేశించి విచారణజేయడం ప్రారంభించింది.

నక్క ఇదే అదనని ఫోర్జరీలు ప్రారంభించింది. "మరమ్మా నన్నమ్మా వాళ్ళిద్దరమ్మా పిరికిపందని అన్నారమ్మా. ఇంకా నమ్మా గిచ్చారమ్మా. కొరికారమ్మా, తిట్టారమ్మా" అని శ్రుతిపెట్టిన హార్మోనియంలా రాగం తీయసాగింది.

"ఛాల్లే నోర్మూయ్" అని గద్దించింది, ఆడుసింహం. నక్క పాపం గుక్కతిరక్క అలాగే నోరు దెరిచింది.

"కొన్ని దినాలుగా నీ ప్రవర్తన గమనిస్తూనే వున్నాను. నీ వ్యవహారమంతా నాకు చక్కగా బోధపడింది. అడవిలో నీ చేష్టలన్నీ మేము దూరంగా గమనిస్తూనే ఉన్నాము. ఎంత మా పిల్లలతో పెరిగినా నీవు నక్కవేగాని సింహానివేనాటికీ కాలేవు. పైగా ఉక్కుముక్కల్లాంటి మా పిల్లలకు పిరికిపాలు పోస్తున్నావు. నువ్విక ఉండతగవు. నీ దారి నువ్వు చూచుకో. ఈ క్షణంనుంచి నా ఇంట్లో ఉండటానికి వీల్లేదు. నా ఉప్పు పులుసు తిని నా సంతానాన్నే ఎన్నికలు చేస్తావుగా? కదులు ముందు బయటికి!" అని మెడబట్టి గెంటింది ఆడుసింహం.

పాపం నక్క బ్రతిమాలుకుంది కాని లాభంలేక 'హాలో లక్ష్మణా' అని కాలికి బుద్ధి చెప్పింది. ★

తెలుగు తల్లి

బండి నాగరాజు

తెలుగుమాటా తెలుగుపాటా
తెలుసు తీ పంటారు గానీ
తెలుగులో గల తియ్యదనమును
తెలుసుకున్నా రా ?
తెలుగుదేశం తెలుగుతల్లీ
తెలుసు తెలు గంటారు గానీ
తెలుగులోనీ తీరు లేవో
తెలుసుకున్నా రా ?
తెలుగుమాటలలో బిగింపూ
తెలుగుపాటలలోని యింపూ
తెలుగులో ఉన్నట్టి సొంపూ
తెలుసుకున్నా రా ?
తెలుగు తల్లి ? తల్లి యెవ్వరు ?
తెలుగుదేశం ఎక్కడీదీ ?
తెలుగు కింతటి తీపి, యెవ్వరు
తెచ్చి పెట్టారూ ?!
తెలుగుతల్లీ పూర్వ చరితం
తెలుసుకోవా లనీ ఉంటే-
తెలుగుపిల్లలార ! వచ్చీ
తెలుసుకొని పొండోయ్!!......
కోకిలమ్మ 'కుహూ' అంటే,
మురిసిపోతా రెందుకోయీ?-
తెలుగుపాటల తీపి కోకిల
తెలుసుకున్నాదీ !
చిలక కమ్మగ పలుకుతుంటే
కులికిపోతా రెందుకోయీ?-
తెలుగుతల్లీ చిలకపలుకులు
చెప్పిపోయిందీ !!
తెలుగుతల్లీ పాటతీరులు
తెలియనీ వా రెవ్వ రైనా,
తెలుగుతల్లి ? ముద్దుబిడ్డలు
ఎలా అవుతారూ ?......
ప్రపంచంలో కెల్ల పెద్దా
పంతుము త్తయిదువూ 'భారత
మాత' మీ కందరికి బాగా
తెలుసు ననుకుంటా-
బోసినవ్వుల బాపూజీ ఆ
మాతకోసం పడ్డపాట్లులు
తెలుగుపిల్లల కేమి - అంతా
తెలిసె ఉంటుంది....
భారతాంబా మొదట మొదటా
పంతులేకా చాలకాలం
ఒంటరిగనూ వనాల్లోనా
సంచరించేదీ !
బిడ్డలే లేరనీ - భారతి
గోడ్డురా లని-వనమ్మంతా
మాటమంతీ లేక కదలక
మెదల కుండేదీ !
వనములోనీ వదా లన్నీ
విరుపులూ మెరుపులూ మానీ
మూగవోయిన గొంతుకలతో
సాగిపోయేవి ?
పర్వతేంద్రులు భారతాంబను
పలకరించను ఇష్టపడకా
కోరు లేనీ బండలల్లే
ఊరకుండేవి !!
విశు పంద్రాల్, భారతాంబా
మొగము చూడను ఇష్టపడకా
ఉప్పు దాగిన మొగా లెట్టీ
తిప్పకుండేవి !
మృగములూ మృగరాజములునూ
మాత మొగమును చూచితే-గాం
డ్రింపులూ గర్జనలతోటీ
రంపు చేసేవి -
తాను పుట్టిన భరతదేశం
తనను జూచీ పలకరించక
మూగవోతే ఆమె పాపం
ఏమి చేసుందీ ?
సంతు లేకా భారతాంబా
సతమతం కొతూం టె, చూచే
వారి సాధింపులూ ఇంకా
కలత పెట్టేవి-
డెందమ్మతో భారతాంబా
పొంగిపోయిందీ !-
ప్రకృతి ఒళ్ళో, తలిరుటాకుల
పొత్తిళ్లలో తాను-బిడ్డా
పగవశమ్మున మురిసిపోతూ
పవ్వళించిందీ !
నవ్వుతూ, అందాల పువ్వులు
రువ్వుతూ, బుల్లెమ్మ బుగ్గలు
దువ్వుతూ - తన భాగ్య మంతా
కువ్వ పోసిందీ !
భారతాంబది ఎరుపుచాయా,
బుల్లిదీ నల్లనీ చాయా
చూచినా వాళ్లంత దీన్నే
'చోద్య' మన్నారూ
తేక లేకా పుట్టినా ఆ
బుజ్జిపాపను జూచి అంతా
నవ్వులా కువ్వలా వీమును
దువ్వి పొయ్యారూ -
అన్ని వేళల దేవుడిట్టుల
చిన్న చూపే చూడబోడని
గుండె ధైర్యంతోటె అట్లా
ఉండి పొయ్యిందీ-
కాలచక్రంలోని ఆకులు
లీలగా దొర్లాయి ఎన్నో -
భారతాంబా మొగమ్మ సిం
గార మొలికిందీ ?!
మొగములోనా అందమూ, ఆ
నడకలోనా మందమూ, ఆ
మనసులో ఆనందమూ - పే
రతము పొందాయీ!!
భారతాంబను జూచి యిప్పుడు
ప్రకృతి అంతా మనసులో నే
పంతసమ్మను నిలపలేకా
పల్లవించిందీ-
మొదటి చూ లని భారతాంబను
ప్రకృతి అంతా, పిలిచి పిలిచీ
కోరినా కోరికల నన్నీ
తూర్చి పెట్టేది !
మంచి దినమూ-శుభముహూర్తము
భారతాంబకు కోరుకున్నా
ముద్దులూ ముచ్చట్ల తీర్చే
బాల పుట్టింది !?
అందమూ, అందమును మించిన
చందమూ, చందమును మించిన
బుల్లి పాపా నల్లనీ దని
తల్లి పాపం మనసులోనా
బాధపడ్డది కొంత !-కానీ
బైట పడలేదూ ?
బాలసాతే రోజు వచ్చెను
భారతాంబకు మనసు విచ్చెను-
ప్రకృతిదేవి వసంతుడ్మను
పిలుచుకొని వచ్చెన !!
పచ్చలా తోరణాల్ కట్టి
కుచ్చులా పువ్వుల్లు పెట్టి
ఇల్లు వాకిలి అలికి, రంగా
వల్లి పెట్టారూ.
పప్పు నెయ్యీ, పిండివంటలు
దప్పళాలూ పాయసమ్మూ-
గొప్పగా పండగా చేసిరి
చెప్ప నేమిటికీ ?
పుట్టినా లగ్నమ్ము జూచీ
పెట్టినా రమ్మాయి కప్పుడు
"ద్రావిడమ్మ"ని పేరు, పెద్దలు
తనిసి పోవంగన్ !
'ద్రావిడమ్మ నల్లదైనా
చూడ చక్కని చుక్కరా!' అని
చూచువారల మనసు లన్నీ
చొక్కిపోతాయీ-
పలుకులూ, నవ్వుల్ల తళుక్కులు
తెలుకు లన్నీ ఒలకబోసే
ద్రావిడమ్మను జూచి భారతి
తనిసిపోయిందీ !
ముద్దులూ ముచ్చట్లు తీర్చే
మురిపములతో కులికిపొయ్యే
ముద్దుబిడ్డను జూచి భారతి
మురిసిపోయిందీ !
తల్లి గారాముగా చూస్తే
పిల్ల మారాములూ చేస్తే
తల్లిపిల్లల ఆ త్రికోపం
మల్లెలా మాటా !!......
ఒక్కరోజున భారతాంబా
యొకను చేతీ చిన్నవేలూ
పట్టుకోనీ ద్రావిడమ్మా
పయన మయ్యిందీ-
భరతదేశపు భాగ్య మంతా
భారతాంబా ద్రావిడమ్మకు
మేలిచేతీ చూపుడ్రేలితో
చూపుతున్నాదీ.
అక్కడా, ఒక చెట్టుక్రిందా
చక్కగా మాగినా పండూ
ఒక్కటే పడిఉంది. భారతి
యొత్తుకున్నాదీ !
'అమ్మ! నా కా యెర్ర పండూ
యిమ్మ !' అందీ ద్రావిడమ్మ-
గోముగా భారతీ కూతురి
కివ్వ బోయిందీ !
'అంబికా! త్వదిక్త ఫలమున్
అర్పితం బొనరింపు నాకున్-,
అనుచు ఓ అందాల బాలా
అచటి కొచ్చిందీ !?
వచ్చి రాగానె కుడిచేతీ
చిన్నివేలూ పట్టుకొనీ
కొత్తపిల్లా భారతాంబను
గోముగా చూచెన్.
కొత్తపిల్లా అందచందం
కొత్తపిల్లా మాటతీరూ
కొత్తపిల్లా నడకసొరూ
కొత్త లనిపించెన్ !
భారతాంబా యెర్రపండును
రెండుగా భాగించి, చెరిసగ
మిచ్చి, కొత్తా పిల్లదాన్ని
మెచ్చి చూసిందీ !
నవ్వులూ మల్లెలా మొగ్గలు,
బుగ్గలూ వెన్నెలా నిగ్గులు,
మాటలూ రతనాలు, బంగరు
కోట ఆ పిల్లా -
తెల్లగా - వెన్నెలా నిగ్గుల
జల్లుగా - మల్లెలా మొల్లల
తెలువగనూ బాలచాయా
కళ్లు నిండించెన్ !!
'ఎవ్వ రమ్మాయివే నువ్వూ ?
ఏమిటో నీపేరు చెప్పుము,
ఒంటరిగనూ ఇక్కడికి నువ్వెలా వచ్చావూ ?'

తెలుగుతల్లి

ప్రకృతిదేవి అంకపాళిన్
వర్ధమాన మ్మగుచు నుండును:
అందుచే నను "ప్రాకృతమ్మ"ని
ప్రాజ్ఞ లంటారూ-'
హంసిలా అందాలు పూసే,
నెమిల్లా నాట్యాలు చేసే
ప్రాకృతమ్మను జూచి ద్రావిడి
కసు బుట్టిందీ!
ప్రాకృతమ్మ తెలుపు చూసీ
నల్లనైనా ద్రావిడమ్మ
నలుపు ఇంకా మొగము నిండా
పులుముకున్నాదీ!
'వాదులు ఇక మాయమ్మచెయ్యా,
ఇంక మీ యింటికీ పొమ్మని
ద్రావిడమ్మ, ప్రాకృతమ్మను
పట్టి నెట్టిందీ!
చూపులో తియ్యని బాధా
రూపులో కమ్మని గాథా
ప్రాకృతమ్మ భారతాంబకు
వ్యక్తపరిచిందీ.
'ఊరుకోమ్మా! ద్రవిడతల్లీ!
అక్క నల్లా నెట్టవచ్చా?
ఇద్దరూ నే నమ్మ కట్టి
ఇంపు చూపాలి.
'తోడుగా కమ్మని నవ్వుల
తోడుగా మీ రిద్దరున్నూ
అందములు చిందించుతూ ఆ
నంద మొందాలి!'
భారతాంబా ఇద్దరినీ
ఎదురుగా నిలబెట్టి, చేతులు
కలిపి - 'ఇద్దరు ఇపుడు నేస్తం
కటిపా' రందీ.
ఇష్టమూ లేకనే, తల్లీ
మాటకూ ఎదురాడలేకా,
ద్రావిడమ్మ మూతి విరిచీ
'సరేలే' - అందీ!!
'ద్రావిడమ్మా నేను ఎంతో
కలిసి మెలిసీ తిరుగుతామూ -
ఇదే మాట'ని ప్రాకృతమ్మ
యింపుగా పల్కెను!......
నాటినుంచీ ప్రాకృతమ్మ
ద్రావిడమ్మతో చేరి చక్కగ
ఆడుకుంటూ భారతాంబకు
హాయి నిండించెన్......
ప్రాకృతమ్మ మాటలకునూ
ప్రాకృతమ్మ పాటలకునూ
భారతాంబకు ప్రేమ ఇంకా
గాట మయ్యిందీ!
చక్కనీ చుక్కనూ చూసీ
అందముల కుప్పనూ గాంచీ
ద్రావిడమ్మ మనసులోనే
ఉడికిపోయిందీ.
ద్రావిడమ్మ తల్లి చెవులో
ప్రాకృతమ్మమీద ఏవో
లేనిపోనివి చెప్పి, ఈనూ
వెళ్ళబెడుతుందీ.
ప్రాకృతమ్మ అందమునకూ
ప్రాకృతమ్మ డెందమునకూ
మెచ్చుకుంటూ భారతాంబా
మోజు చూపేదీ......
కాలచక్రం నిలవకుండా
కదులుతూనే ఉంది - ఎన్నో
వసంతమ్ములు వయారంగా
వచ్చిపోయాయీ.
ద్రావిడమ్మ, ప్రాకృతమ్మ
పెద్దవాళ్ళయ్యారు చాలా-
ఇద్దరికినీ నిక్కు నీటూ
ఎంత వచ్చిందీ!?
చిన్ననాటి ఈసు ఇంకా
తన్నుకుని వచ్చింది పైటికి.
సూటిపోటి మాటలాతో
పోటు లేగిందీ.
ఇంతకాలం భారతాంబా
ద్రావిడమ్మను కడుపుతీపున
ఏమి అనగా లేకనూ గా
రాము చూపిందీ.
ప్రాకృతమ్మను గాదనీ తా
నేమి చేసినగాని భారతి
ద్రావిడమ్మను బుద్ధి లేదని
కసిరికొడుతుందీ!?
కోపమునకూ విరిగి, ద్రావిడ
మాత పాపం చెప్పకుండా
ఒంటిగానే అడివిలోకీ
వచ్చివేసిందీ!
దిక్కులన్నీ ఆలకిన్నూ
చుక్కలెన్నో లెక్కవేస్తూ
ద్రావిడమ్మ అడివిలోనే
కూలిపోయిందీ!
భారతాంబా ప్రాకృతమ్మ
నొచ్చుకుంటూ అడివినంతా
వేయికళ్ళతో గుచ్చిగుచ్చీ
వెతికి చూశారూ! -
'కన్నబిడ్డను తరిమి వేసీ
కంకణాయిని తెచ్చుకుం' దని
భారతాంబను అందరూ తూ
ర్పార బట్టారూ!
'గాలి కొచ్చిన మాలపిల్లా
తల్లిబిడ్డల వేరుచేసెను' -
ప్రాకృతమ్మను చాటు మాటుగ
పాడిపోశారూ -
ద్రావిడమ్మ దక్షిణాదికి
తిన్నగా చేరింది పాపం -
కృష్ణ గోదావరీ పెన్నలు
కోరి పిలిచారూ -
గంగ యమునల సంగమంలో
భారతాంబా ప్రాకృతమ్మ
వలవలా ఏడుస్తు అక్కడే
నిలిచిపోయ్యారూ......
ద్రావిడమ్మ కడుపుపండీ
కన్నదీ నలుగురీ పిల్లల -
వంశ మిదిగో తీగె నని తా
సంతసించిందీ!
అగవపిల్లా కన్నడమ్మ
తెలుగుతల్లీ అనే పేర్లూ
మొదటి ముగ్గురు పిల్లలకునూ
పెట్టుకున్నాదీ.
చివరిపిల్లా చిన్నదానిని
ముద్దులా మురిపాల బాలను
'మలైయాళమ్మ'నుచు పిలిచీ
మురిసిపొయ్యేదీ.
అందులో, మన "తెనుగుతల్లీ"
అంద చందా లొలికిపోతూ,
ద్రావిడమ్మ మనసు కెక్కి
తనిపి వేసిందీ!
తెలుగుతల్లీ పుట్టినపుడు
వెలుగు రేఖలు నించె భానుడు -
ఆరు బుతువులు ఒక్కసారిగ
అవతరించాయీ! -
చందమామా వన్నెలంతా
అందమైనా తెలుగుతల్లీ
చిన్ని జడలో పూలకుచ్చై
చెన్ను మీరిందీ.

(సశేషం)

పరిష్కారం

(10-వ పేజీ తరువాయి)

గ్రామాలకి తక్కువగా బ్రతకదు తన గ్రామం.

"రెడ్డీ! పోదామా ఇండ్లకు" అన్నారు రెడ్డిపార్టీ వాళ్ళు.

"పోక ఇక్కడే ఎంతకాలం వుంటాం?" ఆయాసంగా అని "మీరంతా నా మాట వింటారా" అడిగాడు.

"అదేందయ్యా! ఎప్పుడైనా నీ మాట కాదని చెప్పామా?" ఏడుగ్రామాల పెద్దలు వెళ్ళిపోయారు నీచంగా అనుకుంటూ. వాళ్ళంతా గేలిచేస్తారు. నేనొకటి మిమ్మల్ని అడుగుతా దేవుడు వంకంటిపోతే ఏం? వీధంటిపోతే ఏం? మనం శుభ్రంగా వెళ్దామంటుంటే వాళ్ళు గబ్బులో వంకలో పోవాలంటున్నారు. వాళ్ళ గొప్పగా వుండిపోనీ; వాళ్ళదే పౌరుషంగా వుండిపోనీ.

"అయితే ఏమంటావ్?"

"వంకంటి వెళ్ళనీ ప్రభ. వాళ్ళకే లేని అసహ్యం అపరిశుభ్రం మనకు మాత్రమేం? దేవుడు శిక్షిస్తే వాళ్ళే అనుభవిస్తారు. మామూలు మామూలనని. వదిలేయండి. కొంత పట్టుపట్టి ఓడిపోయాం అనే అనుకుందాం. ఇందులో తగ్గేది హెచ్చేదీ ఏదీ లేదు. ఇప్పుడు కాకపోతే ఏనాటికైనా ఈ తత్త్వాన్ని తెల్సుకుంటారు. వీళ్ళ తరం కాకపోయినా వచ్చే తరమైనా తెలుసుకోని. బాగుపడితే పడని లేకపోతే పోనీ. చిన్న విషయానికే ఇంత రగడలా?"

"ఆ...ఆ...వాళ్ళకు లొంగడమేనా?"

"లొంగినట్టు కాదు. ఏడూళ్ల తీర్పు మనపైన్నే వుంది. అది చాలదా? ఓడిపోయామనుకోండి. ఇందులో రావడం పోవడం లేదు కీర్తి. ఇంకొకటి జ్ఞాపకముంచుకోండి. మన మెన్నాళ్లు పోరాడినా మన సంఖ్య తక్కువే. పోనీలే వాళ్ళే గొప్పగా వుండనీ గాక మనం తక్కువే అనుకుందాం......

"అయితే ఇన్నాళ్ళు పోరాడి

"ప్రయోజనం లేదంటారు. ఇప్పుడు చూశారా? తీర్పు వినలేదా? ఎప్పుడూ ఒకటిగా వుండినవూరు వేరైంది, బలహీనమైంది. మన తాతల కాలంలో ప్రాంతానికే పేరుతో బ్రతికిందీ గ్రామం. చెల్లాచెదరైందీనాడు? నా మాట వినండి. ఇప్పటికైనా మించిపోయిందేమీ లేదు".

ఎంతెంతో వాదించినా రెడ్డి సరైన సమాధానంతో చప్పున చల్లబడిపోయారు. సరేనని తలలాడించారు. మునుపటి రోషాలు విడనాడాలనీ అంతా ఒకటిగా వుండాలని, ఒకవేళ వాళ్ళేమైనా చెప్పినా ఓర్పుతో సహించాలని రెడ్డి ఒప్పించి మరి వదిలాడు.

మనస్సునుగురించి చెప్పలేం. ఏదో స్థిరమైన మహాత్ములకు తప్పితే కొద్ది కాలానికే మార్పు వచ్చేస్తుంది. రెడ్డి మారిపోలేదు. సరళత్వానే వుంచేవాడు. ఇంకా సరళత్వానికొచ్చాడు.

రెడ్డి మరికొందరుతో నాయకుని మిషను వైపు పోయారు. మిషను మంచంపై కూర్చుని వున్నాడు నాయకుడు. కొట్టడానికొస్తున్నారా అని అనుమానించాడు. ఇంతలోనే రెడ్డి ముందొచ్చి

"రంగానాయకుడా! మీరూ మేము అనే భేద మెందుకు? మన మొకటిగా ఉంటే ఇతర గ్రామ పెద్దలు కాని మరెవ్వరు కాని మన విషయంలో తలదూర్చేందుకు వీల్లేదు. మనిద్దరమే చాలదా? వంకంటి దేవుడు వెళ్ళేదనేగా మీ ఆక్షేపం. పోనీలే వంకంటే మాకదే సమ్మతం" అన్నాడు మెల్లగా.

"ఆఁ నిజంగానా" కన్నులు పెద్దవిచేసి ఆశ్చర్యపోయాడు. "నిజమే! వంకవైపే తీసికొని వెళ్దాం. అంతా కలసి ఉత్సవం జరిపిస్తే గ్రామ కళంకం అప్పుడు పోగు. తిరునాళ్ళు ఉమ్మడిగా చేసి మీరు మేము అనే భేదం లేక ఒకటిగా వుందాం సరేనా?"

"నిజమేనా? నవ్వులాటకి చెప్తున్నావా రెడ్డీ?"

"రాత్రంతా యోచించే తీర్మానానికి వచ్చాను. ఇక మనం వేరనే భావన వుండకూడదు. చూడు దేవుని విషయంలో నా ఈ విభేదాలు? వీధులు వేరయినా గ్రామమొకటే. భావాలు వేర్లయినా గ్రామ నడక ఒకటే. వూరుని ముందుకు తేవడం వదిలి వూరికే గిల్లికజ్జాలు తెచ్చుకుని కొట్లాడుకోవడమా? నన్ను వీళ్ళంతా పిరికివాణ్ణని అంటున్నారు. నువ్వే చెప్పు నేను పిరికివాణ్ణా. నమ్ము, నమ్మకపో మనిద్దరితో ఈ కక్షలు సమసి పోవాలి. ఈ తరంతోనే దీన్ని మరపించాలి. ఇది ఒక అంటువ్యాధి. దీనికి మందేలేదు. వ్యాపించిందంటే నరబలులు కావాలంటుంది. గ్రామాలు నాశనమవ్వడానికి మూలకారణం మనలో మనం ద్వేషించుకోవడం,కొట్టుకోడం. ఈర్ష్యతో క్రుంగిపోయే రైతులకు ఇకదారే లేదు. కాబట్టి ఇంతటితో ఈ ద్వేషానలాన్ని ఆర్పినట్టేనా?"

"వంకంటి అంటే ఈ బేజారు కోపాలుండేవి కావు. పద వంక (రెడ్డీ! వూళ్ళోకి. ఉత్సవపు ప్లాను తయారుచేద్దాం.

చేతులు చేతులు కూర్చుకుని రెడ్డి నాయకుడు పోతుంటే ఇరుపార్టీలవాళ్లు ముక్కుపై వేలుంచుకున్నారు. అటువైపే చూస్తున్నారు.

పౌర్ణమినాడు బ్రహ్మాండంగా వుత్సవం జరిగేందుకు సన్నాహాలు చేస్తున్నారు. అంతా కలసితిరుగుతున్నారు. రెడ్డి - నాయకుడు ఇద్దరు ఎక్కడికి వెళ్ళినా ఇద్దరుంటున్నారు, శ్రీకృష్ణ అర్జునుల్లాగా.

నాలుగురోజులుంది తిరునాళ్లు. ఏదో పనుండి వంకనుండి వస్తున్నారు. నాయకుడు ముక్కుమూసుకుని "ఛ ఛ" అని విరవిరా నడచి వీధికొచ్చేశాడు.

"చూశావా రంగానాయకుడూ చెడ్డ వాసన. ఆ వైపు వెళ్లాలంటున్నావు. నీకే సహించలేకపోయావే"

"దుర్గంధమాత్రం విపరీతంగా వుంది. వంకంటిపోవాలి. ఇది పోవడం యోచిద్దాం"

"రాత్రికి పంచాయతి చేర్పించి"

"జరిపించి" అన్నాడు నిలిచి ఆత్రంగా.

జరిపించి వంకలో మలమూత్రం వదలకూడదని వుత్సవం జరిగేంతవరకు కట్టుమానం (ఖండితంగా) చేద్దాం. మలమూత్రం వదిలితే అపరాధం వేస్తామా? ఎవరి ఇంటిముందు వుంటే వారికి అపరాధం తప్పదు.

"అదికూడా బాగాలేదు రెడ్డీ"

ఆలోచనలో పడిపోయాడు రెడ్డి. తటుక్కున ఓ మంచి ఆలోచన తట్టింది.

"ఇటు చేద్దాం. వంకపైన మిట్టభూములున్నాయి. వాటిలో వేరుశెనగ, కంది, పెసర వగైరా చల్లుతారు. మిగత కాలాల్లో ఊరికే వుంటాయి. మిగిలిన కాలాల్లో ఉత్సవం పెట్టుకుని వంకలో కాక వంకపైన చేనగుండా పోవడం ఊరుదాటి వంకలోకే తీసుకెళ్ళడం ప్రభని. ఇలాచేస్తే వంకలోపోయినట్టూ, శుభ్రంగా వెళ్ళినట్టు ఉంటుంది. మైదానంనుండి రావడంలో కూడా అనే విశంగా. సరిగ్గా ఉందా."

"అవును రెడ్డీ. ఆ వాసన లేక దూరంగా ఊరు వెళ్ళేంతవరకు వంకపైన తర్వాత శుభ్రమైన వంకలో. ఇది అందరికీ బాగుంటుంది." సంతోషాన్ని వ్యక్తపరచాడు నాయకుడు.

అందరీ ఆలోచన విని బాగన్నారు. సరే అంటే సరి అన్నారు.

పౌర్ణమిరోజున అందమైన ప్రభతో సంతోషంగా ఉత్సవం జరిగింది. కోలాహలంతో గుమిగూడి ఊరావాడూ ఏకమైంది.

పార్టీలు అంతరించాయి. ★

ఉపాధ్యాయుడు—కృష్ణుడు ఏ యుద్ధంలో మరణించాడో చెప్పు.

విద్యార్థి—ఆఖరి యుద్ధంలోనండి.

—ఎల్. వి. కె. శర్మ (గుంటూరు)

* * *

లెక్కల మాస్టారు—పది మధ్య సున్నా పెట్టితే ఏమవుతుందిరా?

విద్యార్థి—'వంద' సార్.

—కళా సత్యనారాయణ మూర్తి (హైదరాబాదు)

నువ్వు నిశ్చింతగా వెళ్ళు తమ్ముడూ' అంది అన్నపూర్ణ.

బండి కదిలింది!! అతని కనుకొలకుల్లో ఒక కన్నీటి బొట్టు తళుక్కుమని మెరిసింది.

* * *

మల్లిబాబు వెళ్ళిన అయిదోనాటికల్లా నాలుగు వందల రూపాయల మనిఆర్డరు విశాఖపట్నంనించి వచ్చింది.

'ఇక్కడ నువ్వూ నేను అనే రెండు మాటలులేవు. వున్నదల్లా 'మనం' అన్న దొక్కటే. ఈ డబ్బు ఉంచు' అని రవణ ఆ మొత్తాన్ని అన్నపూర్ణకే ఇచ్చింది.

రెండు రోజుల్లో పిల్లలు నలుగురూ, కలిసి పోయారు.

ఒక నాడు రవణమ్మ పేర ఒక ఉత్తరం వచ్చింది. ఆతృతగా కవరు చింపి చూస్తే శాంత అని సంతకం చేసి ఉంది. అన్నపూర్ణ రవణ చేతిలోంచి ఉత్తరం లాక్కుని చదవ సాగింది.

అక్కయ్యా,

నువ్వు రాసిన ఉత్తరం అందింది. కొద్ది అలస్యంగానే సమాధానం ఇస్తున్నాను క్షమించు. ఈ మధ్యలో ఇక్కడ చాలా గొడవలు జరిగాయి. ఆ చికాకుల్లో ఉండి పోయాం. మా కుటుంబ గాథ యావత్తూ మల్లిబాబుగారి ద్వారా వినే ఉంటారు. సుగుణమ్మని ఇదివరకు నేను రాసినట్టుగా

జీవనగంగ

(47-వ పేజీ తరువాయి)

అక్కడ చేర్పించాం. ఆమె కొత్తలో ఇబ్బందిగా ఫీలయినా ఇప్పుడిప్పుడు అలవాటు పడుతోంది. అక్కయ్య జానకమ్మ కూడా వెళ్తోంది. ఇలాంటి రోజుల్లో సుగుణమ్మ అత్తవారి గ్రామం నించి రెండు ఆకాశరామన్న ఉత్తరాలు వచ్చాయి. ఒక ఉత్తరంలో సుగుణమ్మ భర్త తనకి కలలో కనిపించినట్టూ భార్య తన పరువు తీసే పని చేస్తోందని గుండెబాదుకుని ఏడ్చాడనీ ఆ కలని వర్ణిస్తూ రెండు పేజీల సోది రాశాడొకాయన. ఆయన సలహా అభిప్రాయం మార్చుకోమనీ, భర్త పరువు మర్యాదలు కాపాడమనీను. ఇంకో ఆయన నిందాగర్భితమైన ధోరణిలో సుగుణమ్మ భర్తగారి వంశం యొక్క గౌరవమర్యాదలగురించి ఎత్తుకొస్తూ అయిదు పేజీల గ్రంథం రాశాడు. వీటన్నిటికీ నేను ఒకే సమాధానం రాశాను. 'మా బావ పోయినప్పుడు, మీరంతా దూరంగా తప్పుకున్నప్పుడు అన్నయ్యగాని మేముగాని అభిమానం చంపుకుని ఊరుకుంటే ఈ పరువు మర్యాదలు ఏమయిపోయేవి? మీరు ఏపాటి మర్యాదా మానవత్వం చూపించారు ఆనాడు. ఇవాళ ఏ ముఖం పెట్టుకుని ఈ ఉత్తరాలు రాస్తున్నారో నాకు బోధపట్టం లేదు. మీకు మానాభిమానాలు ఉన్నాయా అని అడుగుతున్నాను. వీధిలో కుక్కలు మీ కంటే నయం' అని జవాబు రాశాను. సుగుణమ్మ భయపడింది. భయపడుతూండటం ఆమెకు అలవాటయిపోయింది. మళ్ళీ వాళ్ళ దగ్గర్నించి సమాధానం వస్తే ఒట్టు. ఇదిగో సంఘం ఇలాంటిదయిపోయింది. సంఘ బలం ఇలా దుర్వినియోగమయిపోతూంది. పచ్చగా ఉంటే అంతా ఆప్తులే, అయిన వాళ్ళే అవుతారు. నలిగిపోతే దూరదూరంగా తప్పుకుని నాలుగురాళ్ళు విసురుతూంటారు. ఇలాంటి స్త్రీ సమస్యలు ఇంచుమించు ప్రతి కుటుంబంలోనూ ఉంటూనే ఉంటాయి. చాలా వరకూ పరాధీనపు బ్రతుకులే! వాళ్లు గౌరవంగా బ్రతుకుతున్నారనీ వంశప్రతిష్ఠ నిలబెడుతున్నారనీ అంతా అనుకుంటూంటారు. నేను మీ లాంటివాళ్ళను చూసి గర్వపడుతూంటాను. మల్లిబాబు మీ గురించి చెప్పారు. సంతోషించాను. స్త్రీ దేశానికి నాయకత్వం వహించటం, పెద్దపెద్ద పదవులు నిర్వహించటం ఆ సంగతి అలా ఉంచండి. ముందు జీవించే అర్హత ఒకటి సంపాదించుకోవాలంటాను. ఈ భూమ్మీద బ్రతికే ఆస్కారం చూసుకోమంటున్నాను. దాని సంగతి ముందు ఆలోచించండి. ఈ రోజుల్లో ఒకళ్ళ మీద ఒకరు ఆధారపడి జీవించటమంటే ఒకరికి ఒకరు భారం కావటం అనుకోవాలి.

భగవంతుడు మీకు దృఢమైన మనస్సునిచ్చి కాపాడతాడని ఆశిస్తూ ఇంతటితో విరమిస్తున్నాను.

అన్నపూర్ణ ఉత్తరం మడిచి రవణ చేతిలో పెట్టింది. ఆమె మళ్ళీ ఉత్తరం ఓమారు ఆద్యంతం చదువుకుని పెట్లో పెట్టుకుంది.

రెండురోజుల తర్వాత ఓ ఉదయం పార్వతమ్మగారు చేతిసంచీతో వీధిలో గుమ్మం దగ్గర నిలబడే 'రవణా' అని కేకేశారు.

అన్నపూర్ణ ఇవతలికివచ్చి 'లోపలికి రండి' అంది.

పార్వతమ్మగారు ముఖం ముడుచుకునే 'ఆమెను పిలు' అంది.

ఈ ఏకవచన సంబోధనలోనే అంతా అర్థం చేసుకుని రవణని పిలిచింది.

రవణ పెరట్లో బట్టలు ఉతుక్కుంటూన్న దల్లా ఆదుర్దాగా ఇవతలికి వచ్చి వీధిలోనే నిలబడి ఉన్న తల్లిని సమీపించి 'లోపలికి రా అమ్మా' అంది.

పార్వతమ్మగారు అడుగు ముందుకు వెయ్యకుండానే 'అయితే నువ్వు చేసిన పని ఏమయినా బాగుందా?' అంది సూటిగా.

"ఏం చేశాను?"

పార్వతమ్మగారు కుడిచేతిని రవణ ముఖం మీదికి పెట్టి "గతిలేకపోతే భావిలోపడి చావనన్నా చస్తారుగాని పరువూ మర్యాదా ఉన్న ఆడది ఇలాంటి పనిచేస్తుందా అని అడుగుతున్నాను. మొగుణ్ని వదిలి బరి తెగించి బతుకుతూన్న దాని పంచను చేరతావా? నేను చిలక్కి చెప్పినట్టు చెబితే వాణ్ని ఇంట్లోంచి పంపించేసి ఈ పని చేస్తావా? ఛీ! ఇకనైనా బుద్ధి తెచ్చుకుని ఆ సామాను పట్టుకుని ఇవతలికి రా. ఊఁ కదులు..." అంటూ అరవసాగింది.

"అయితే ఈ మాటలు చెప్పటానికే ఇంత దూరం వచ్చావా" అంది రవణ.

"నాకేం తెలుసు...మామూలుగా చూసి పోదామని వస్తే ఇంటాయన చెప్పాడు. నా ప్రాణం చచ్చిపోయింది. ఇంకా కదల వేం?" అంటూ ఆమె హుంకరించింది.

"కదల దల్చుకోలేదు. నాలుగు రోజులు ఉండదల్చుకుంటే ఉండిపో. కాని అనవసరంగా మాటలు మీరకు. లేదా నీ దారిన నువ్వు వెళ్ళిపో. ఇక ఒక్కమాట మాట్లాడినా నేను లోపలికి వెళ్లి తలుపులు వేసుకుంటాను. ఇక్కడ నీ గోడు వినేవారు ఎవరూ లేరు" అంది రవణ.

దారినపోయేవాళ్ళు దూరంగా నిలబడి వినసాగారు.

పార్వతమ్మగారు తల మొత్తుకుని ఏదో అనబోతుంటే గిరుక్కున వెనక్కి తిరిగి వెళ్లి పోయింది రవణ.

తిట్టుకుంటూ శాపనార్థాలు కురిపిస్తూ పార్వతమ్మగారు అక్కడినుంచి వెనక్కి వెళ్ళిపోయారు.

సమాధానమయితే గట్టిగా చెప్పగలిగింది గాని రవణమ్మ దుఃఖాన్ని ఆపుకోలేక పోయింది. మంచంమీద పడి ఏడుస్తూ కూచుంది.

అన్నపూర్ణ దగ్గరగావచ్చి "ఇంతమాత్రాన బేలపడిపోతే ఎలా? రాధ ఏమని ఉత్తరం రాసింది. అప్పుడే మర్చిపోయావా." అంటూ అనునయించింది.

"అది కాదు అక్కా...నా మూలాన నువ్వింత మాట పడాల్సి వచ్చిందే" అంటూ రవణ కళ్ళు వత్తుకోసాగింది.

"ఫర్వాలేదులే రవణా. ఇలాంటి మాటలు వినటం పడటం ఇవాళేమీ కొత్తకాదు."

రవణ కొత్త అనుభవాన్ని ఎదుర్కొంది. కొత్త దృష్టిలో జీవితాన్ని అర్థంచేసుకుని ముందుకు పోవాలంటే పాతవాళ్ళు ఇలాగే అట్టుపెడుతూంటారని అన్నపూర్ణ ఆమెకు నచ్చచెప్పింది. రాధ ఉత్తరం మళ్ళీ మళ్ళీ చదవమంది. త్యాగరాజకృతులు ఇంపుగా పాడింది. పుస్తకం తెరిచి పాటలు వినిపించింది. రవణ ఈ బీభత్సంనుంచి కోలుకుందుకు ఏమిచెయ్యాలో అంతా చేసింది. అన్నం సయించటంలేదంటే గిన్నెలో మజ్జిగా అన్నం కలిపి దగ్గర ఉండి తినిపించింది.

రవణమ్మ ఈ సంఘటనతో కొంత కంగారు పడిపోయింది.

నడివేసవి అయినా విశాఖపట్నం ఎప్పుడూ చల్లటి గాలులతో హాయిగా ఉండే వేసవి విడిది. సాయంత్రం నాలుగు దాటేసరికి అందరూ బయటపడి బీచికి పోతారు. వేసవికాలంలో బీచి షికారు ఒక ప్రత్యేకమైంది. రకరకాల ముఖాలు కనిపిస్తాయి. ఊరుఊరంతా అక్కడనే చేరిందా అనిపిస్తుంది. మనసుకి ఉల్లాసంగా ఉంటుంది.

ఒకనాటి సాయంత్రం మల్లిబాబు లక్ష్మణరావు బీచిలో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నారు.

లక్ష్మణరావుగారి యిల్లు చాలావరకు పూర్తయిపోయింది. 'అనుకున్న దానికంటే కొద్ది ఎక్కువగానే అయింది.' అన్నాడు లక్ష్మణరావు.

"ఇల్లు కట్టటం విషయంలోనూ, పెళ్లి చెయ్యటం విషయంలోనూ అంచనాలకంటే కొద్ది ఎక్కువగానే అవుతూంటుంది" అన్నాడు మల్లిబాబు.

'ఇవ్వాళ మధుసూదనం దగ్గర్నుంచి ఈ ఉత్తరం వచ్చింది.' అని జేబులోంచి ఈ ఉత్తరంతీసి మల్లిబాబు చేతికిచ్చాడు.

అతను చదివి తిరిగి ఇస్తూ 'పాపం' అని నిట్టూర్చాడు.

లక్ష్మణరావు దగ్గరగా జరిగి "ఒక సుగుణం ఏమిటంటే ఆ భార్యాభర్తలిద్దరూ కూడా యోగ్యులు. ఒక్క మాటమీద నడిచేవాళ్లు తెలివైనవాళ్ళునూ. ఏది నా చెప్పినా ఇట్టే గ్రహించగలరు. అదికూడా లేక నాశనం అయిపోతున్న సంసారాలు ఎన్ని లేవు."

"రామచంద్రంగారికి సంబంధాలు వస్తున్నాయట. కట్నాలు బాగా ఇస్తామంటున్నారట" అన్నాడు మల్లిబాబు.

"అవును. అదీ రాకాడనుకో. ఒకవిషయం చెబుతాను విను. మనకి డబ్బు అవసరం గదా అని గడ్డి కరుస్తామా? అది తప్పంటాను. ఒక సంబంధం నా మనసులో ఉంది. పేదవాడు పాపం. చాలామంది పిల్లలున్నారు. అడగ లేక అడిగాడు. అతనికి హామీ ఇచ్చాను."

మల్లిబాబు ఆశ్చర్యంగా "కట్నం లేకుండానే పెళ్ళి జరిపిస్తారా?" అన్నాడు.

"నువ్వు ఆశ్చర్యపోతుంటే నాకు ఆశ్చర్యంగా ఉంది. ఎందుకు చెయ్యలేను"

"మరి డబ్బు కావద్దూ?"

"ఎందుకు?"

"వచ్చిన బంధువులందరికీ భోజనాలు, బట్టలు...ఇదంతా మామూలేగా"

"భోజనాలా? ఇది మరీ బాగుంది. భోజనాలూ లేవు, వస్త్రదానాలూ లేవు, ఇవ్వటాలూ లేవు, పుచ్చుకోటాలూ లేవు. పెళ్ళి 'సింపిల్'గా అయిపోతుంది. మనం నలుగురం పెళ్ళిపెద్దలం.

"తమాషాగా ఉంటుంది."

లక్ష్మణరావు మల్లిబాబు భుజంమీద చెయ్యివేసి "చూడగా చూడగా నీకు కట్నాలమీద మోజు ఎక్కువగా వున్నట్టుందే?" అన్నాడు.

"అసలు పెళ్ళిసంగతే ఆలోచన లేనపుడు ఇక కట్నాలగురించి ఆలోచన యేలా వస్తుంది."

"పోనీ కట్నాల గురించి నీ అభిప్రాయం చెప్పు."

"అలా అడిగారు బాగుంది. కట్నాలు పోవాలి అని కోరేవాళ్ళు పెళ్ళిళ్ళు ఇప్పుడు మీరు చెప్పిన పద్ధతిలో జరగటానికి కూడా ఒప్పుకోవాలి. వివాహం జరిగే పద్ధతుల్లో కూడ చాలామార్పు రావాల్సిఉంటుంది. దానికి మన వాళ్ళు ఒప్పుకుంటారా అన్నది ప్రశ్న. కట్నాలుపోయినతర్వాత ఈసమస్య ఉత్పన్నమయిందని నే చెప్పడం లేదు. ఇప్పుడూ వుంది. పిల్లతరఫువారు తమ ఖర్చులూ ఎదుటివారి ఖర్చులూ కూడా భరించి పైగానే ముట్టజెబుతున్నారు. పెళ్ళికి ఇంతఆడంబరం అనవసరంఅని మనవాళ్ళు బాధపడకుండా అనుకుంటారా? పాతిక ముప్పయి రూపాయల్లో పెళ్లి జరిగి పోవటానికి మనవాళ్లు ఒప్పుకుంటారా? మనవాళ్లు హడావుడిమీదా ఆడంబరం మీదా మోజెక్కువపడతారు. ఏదయినా మామూలుగాని వివాహపద్ధతి మార్చుకోమంటే మార్చుకోరు. అలా మార్చుకోనంతకాలం కట్నాలు పోయే అవకాశం లేదు."

బీచిలో జనసందడి సముద్రపు హోరు ముందు అణిగిపోతూంది.

ఏ విషయం కదపాలని లక్ష్మణరావు మనసులో అనుకుంటున్నాడో ఆ విషయం ప్రస్తావించలేకపోతున్నాడు.

"అవునుగాని మీ ఊరు వెళ్లావు గదా. నీ పెళ్ళి విషయం ఎవరూ కదపలా?"

"అదృష్టవశాత్తూ అటువంటి పరిస్థితి రాలేదు."

"అది కాదులే అసలు విషయం. పక్కన రవణమ్మ ఉందికదూ. అందుకని సాహసించలేకపోయారు."

కొద్ది దూరంలో పెద్ద గుంపులో ఉన్న ఒక వ్యక్తి మల్లిబాబుని చేయెత్తి పిలవసాగాడు. తన్ని కానట్లుగా మొదట్లో కదలక పోయినా ఆ వ్యక్తి కొద్ది ముందుకు వచ్చి మీరేనన్నట్లుగా వేలుతో చూపిస్తూ 'మిస్టర్ మల్లీ!' అంటూ కేకేశాడు. గుర్తుపట్టటానికి వీల్లేకుండా కళ్ళకి నల్లకళ్ళజోడు తగిలించాడు.

సంశయిస్తూనే మల్లిబాబు దగ్గరకివెళ్లాడు. కళ్ళజోడు తీసి మల్లిబాబు భుజం తడుతూ "పోనీ ఇప్పుడు గుర్తుపట్టావా?" అన్నాడు. ఒకమారు తీసి మళ్ళీ కళ్ళజోడు వెంటనే తగిలించేసుకున్నాడు.

మల్లిబాబు మనస్సంతా అసహ్యంతో నిండిపోయింది. ఈ పాపిష్టి ముఖం ముందు నిలబడి మాటలు పొడిగించటానికి ఇష్టంలేక 'విషయం ఏమిటో చెప్పు' అన్నాడు సీరియస్‌గానే.

(ఇంకా ఉంది)

సినిమా

వార్తాభరణం

మద్రాసు

డి. బి. యస్ ప్రొడక్షన్సువారు నిర్మిస్తున్న 'పెండ్లిపిలుపు' పారమౌంట్ స్టూడియోస్‌లో శరవేగంతో తయారవుతూంది. నిర్మాత శ్రీ డి బి నారాయణ, దర్శకుడు శ్రీ అమంచర్ల శేషగిరిరావు, సంగీతం శ్రీ కె. ప్రసాదరావు, కళ కృష్ణారావు, కెమెరా మాధవబుల్ బులే నిర్వహిస్తున్నారు. నటీనటులు దేవిక, గిరిజ, హేమలత, ఎన్. టి. రామారావు, రేలంగి, సి యస్. ఆర్, కె. వి. యస్, శర్మ, పేకేటి, బాలతార సీత.

* * *

శోనాఫిలింస్ వారి 'తల్లి-బిడ్డ' యువకుల కృషితో శరవేగంతో నిర్మితమౌతున్నది ఈ చిత్రనిర్మాణంలో కృషి చేసేవారంతా యువకులే. నిర్మాత, రచయిత శ్రీ యడవల్లి. నాగయ్య, లింగమూర్తి, బాలయ్య, వారనాథ్, కృష్ణకుమారి, హేమలత, పేకేటి నటిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం మెజిస్టిక్‌లో తయారవుతూంది.

* * *

బి. ఎ. ఎస్ (రాణీరత్నప్రభ) ప్రొడక్షన్సువారు మరో పౌరాణిక చిత్రం నిర్మిస్తున్నారు. 'భీష్మ కర్ణ చరిత్ర' అని చిత్రానికి నామకరణం చేసినట్లు వినికిడి. భీష్మపాత్ర ఎన్ టి. రామారావు ధరిస్తారు ఈ చిత్రంలో కురుక్షేత్ర సంగ్రామానికి చెందిన చివరి భాగాలు కలర్‌లో నిర్మిస్తారు.

* * *

సంగీత దర్శకుడు శ్రీ పెండ్యాల నాగేశ్వరరావు తన పుత్రిక చి॥ సౌ॥ నిర్మలకు వైభవంగా ఆగస్టు 11 న వివాహం జరిపించారు. వరుడు చి॥ గుండాభొట్ల వేంకట సుబ్రహ్మణ్య శర్మ. పుర ప్రముఖులు, చలన చిత్ర పారిశ్రామికులూ, కళాకారులూ పలువురు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు.

* * *

బొంబాయి

మొగల్. ఇ. ఆజాం నిర్మాత, దర్శకుడు కె. అసిఫ్ టెక్నికలర్, టెక్నిరమాలో 'రామాయణం' 'తాజ్ మహల్' చిత్రాలు రూపొందిస్తామని ప్రకటించారు. ఇందుకు ముందుగా కథాసంబంధమైన పరిశోధన కూడా జరుగుతున్నదని ఆయన వెల్లడించారు.

* * *

తెలుగుతార జానకి, సుదేష్ కుమార్ నటిస్తున్న హిందీ చిత్రం రామన్ స్టూడియోస్‌లో తయారవుతున్నది. డేవిడ్, అంబిక, లలితా పవార్, అరవింద్ పాండ్యా నటించే ఈ చిత్రం 'అంగారీ'. సంగీతం రవి.

* * *

'పెళ్లి కానుక' హిందీ చిత్రంలో వైజయంతిమాల, ఉషాకిరణ్, రాజకపూర్ నటిస్తున్నారు. దర్శకుడు శ్రీధర్. ★



హోమియో వాడియా తెలుగుచిత్రం 'జంబో నగరప్రవేశం'లో చిత్రా.



డి. బి. యన్. ప్రొడక్షన్సు వారి 'పెండ్లిపిలుపు'లో రామారావు, దేవిక.

వగైరా వగైరా...

నిర్మాతృ సత్రకం

"అనేక అవాంతరాలు చుట్టుముట్టి అయోమయం అయిపోయినా నా మానవ ప్రయత్నం నేనెందుకు మానాలి? తేపేమిటో అనే ఆలోచన పెట్టుకుని ఇవాళ కాళ్ళు వార్చ జాపడం నా వల్ల కాదు. గమ్యం ఏమిటో - ఏదైనా సరే చేసేపని ఒకర్ని ఉద్ధరిస్తున్నాననే దృష్టితో కాక గుండెమీద చెయ్యి వేసుకుని 'మనకోసం' అనుకుని చేయడం నా ప్రవృత్తి—ఆ ప్రవృత్తి నా వృత్తికి చాలా తోడ్పడింది" అన్నారు డి. బి. యన్. ప్రొడక్షన్సు అధిపతి శ్రీ డి. బి. నారాయణ.

"కళకోసం" అంటూ కబుర్లు చెప్పడం తనకు అసహ్యమనీ - కళకోసం పాటుబడే వారు అసలు కళవల్ల లాభం సంపాదించాలను కోరనీ, ఈ స్టూడియో ద్యానాల్లో విహరించనే విహరించరనీ శ్రీ డి. బి. యన్. నమ్మకం.

కాగా "నేను నాకోసం చేసుకునేపని నలుగురికి పని కల్పించి కడుపు నింపగలిగితే సహజంగా నేనూ ఆనందిస్తాను అంతా ఇతరులకోసం - పరోపకారార్థమిదం... ఇలాటి మాటలు చెప్పడం నా మతం కాదు" అన్నారాయన.

తన అనుభవంలో చిత్రవిజయానికి తోడ్పడేది ఒక్కగానొక్కటేననీ అది 'కథ' అనీ ఆయన సోదాహరణంగా చెప్పారు. తారలు, సాంకేతిక సంపద, ఇవి కథాబలానికి అలంకారాలు మాత్రమేనని ఆయన అన్నారు.

కొత్తవారికి అవకాశం కల్పించడం-వారి భవిష్యత్తు తిలకించడం తన హాబీ అంటూ డి. బి. ఇలా అన్నారు.

"ఆదుర్తి సుబ్బారావు, సంగీత దర్శకుడు ప్రసాదరావు ఇద్దరి భవిష్యత్తూ ఆనందకరంగా ఉంది. ఇప్పుడు మరో నవయువకుడు శ్రీ ఆమంచర్ల శేషగిరిరావుకు ప్రప్రథమంగా దర్శకత్వం అప్పగించాను. అతని భవిష్యత్తు సరదాలో గమనిస్తున్నాను" అన్నారు ఆయన.

దర్శకుడి మాతృత్వం

'దర్శకుడు తల్లిలాంటివాడు. అంతే! మూలాలు అయిన ఇల్లాలు అన్నమాట. తీసే చిత్రం గర్భస్థ శిశువులాంటిది' అన్నారు యువదర్శకుడు సి. యస్. రావు.

'ఒకేసారి రెండుమూడు చిత్రాలు తీయడం నాకు యిష్టంలేదు. పైగా ఆపద్ధతిలో నాకు విశ్వాసమూలేదు. తడవకు ఒక్కచిత్రమే తల్లిలాటి దర్శకుడు తీయాలి. తల్లి ఒక్క శిశువును తప్ప ధరించలేదుకదా' అనికూడా ఆయన అన్నారు.

"అయితే కవలపిల్లలను కనేవారూ, ఒక్కొక్కచోట నలుగురైదుగురిని కనే తల్లులుకూడా ఉన్నారు కదా" అని ప్రశ్నించగా, "కావచ్చు, కాని ఆ ఒక్క పిల్లవాడంత ఆరోగ్యంగానూ వాళ్లు ఉండరని మాకు తెలుసు" అన్నారు ఆయన.

శ్రీ సి. పుల్లయ్య, ఎస్. ఎస్. వాసన్, వేదాంతం రాఘవయ్య తనకు మార్గదర్శకులని కూడా ఈ సందర్భంలో ఆయన చెప్పారు.

లిటిల్ జాన్ తెరనాథ్-!

తెరకు పరిచయమైన అచిరకాలంలోనే



ఉద్రిక్తుడైన పరాశరుని శాంతివచనాలతో సమాధాన పరుస్తున్న పద్మావతీదేవి—
లలితకళా నికేతన్ వారి "భక్త జయదేవ"లో అంజలి, రేలంగి.

రచయితలకు సి.యస్. రావు విందు

ఆంధ్ర సచిత్ర వారపత్రికలో 'X' వ నిర్వహించిన ఫిలింబాలెట్‌లో ఉత్తమదర్శకుడుగా ఎన్నికయిన శ్రీ సి. ఎస్. రావు- తన పురోభివృద్ధికీ, ప్రసిద్ధికీ కారకమైన తెలుగుపత్రికలకు కృతజ్ఞత తెలియచేశారు. ఇందుకుగాను ఆగస్టు 10 వ తేదీని మౌంట్ రోడ్డులోని 'క్వాలిటీ'లో ఆయన పత్రికా రచయితలకు తేనీటివిందు చేశారు. ఆంధ్ర సచిత్రవార పత్రిక పక్షాన, ఇతర పత్రికల తరఫున పలువురు రచయితలు విందులో పాల్గొన్నారు.


"ఆంధ్ర సచిత్ర వారపత్రిక నిర్వహించిన ఫిలింబాలెట్‌లో యువకుడను, ఇంకా ఎంతో అనుభవం పొందవలసిన వాడను, నేను ఈ ఉత్తమ దర్శకుడుగా ఎన్నికయినందుకు సంతోషం. అందుకు నేను ఆ పత్రికకు నా కృతజ్ఞత తెలుపుకుంటున్నాను. నా పురోభివృద్ధికి తగు సలహాలు, ప్రోత్సాహమూ యిచ్చి నేటి వరకు పత్రికలు నాకు తోడ్పడ్డాయి. ఆసంగతి నాకెప్పుడూ జ్ఞాపకంవుంటుంది" అన్నారు శ్రీ సి. యస్. రావు.

కేవలం వ్యాపారాత్మకంగానే విజయవంతమైన చిత్రాలవల్ల దేశానికి లాభం లేదని, జన ప్రయోజనకరమయిన చిత్రాలు కూడా నిర్మించ డానికి కృషి చేయమని ఈ సందర్భంలో కొందరు శ్రీ సి. యస్ రావుకు సూచించారు. ★

ఉంచిచేసి చెప్పుకుంటున్న ఈ రేఖా చిత్ర 'అభిప్రాయం ప్రకటించే ప్రాయం' తనకు రాలేదనే నమ్రతకలవాడు. "ఇది నాకు అభిప్రాయాలు ఏర్పరచుకునే సమయం— తెలుసుకునే సమయం. అంతేకాని ప్రకటనలకు తగుసమయం కాదు" అన్నాడు.

పట్టభద్రుడూ, పట్టుదని పాటిస్తూ కూడా లేని హరనాథ్ రంగస్థల నటనానుభవం గలవాడు. అది తనకు తెరమీద గొప్ప యోగ్యత అయిందని, వాచిక, ఆంగికాభినయాలకు దోహదంచేసిందని అన్నాడు. మీకు రాబిన్‌హుడ్‌లో లిటిల్ జాన్ వేషం వేసితే బాగుంటుంది. నిలువునా మీ నా వేషం చరిపోతుంది' అనగానే ఆరడుగుల పొడుగునా దోరగా నవ్వుతూ— 'అవునండీ ఈ పొడుగు ఒక చిన్న పిడుగులా తయారైంది. నాతో నటించే నాయికలు మంచి పొడుగ్గా వుంటేగాని నాకు జోడీగా ఉండరు. అని విషాదచ్ఛాయా మానవవిగ్రహుడై పోయాడు.

మంచి పట్టుదల, తెలివితేటలు, కార్యకౌశల్యం గల హరనాథ్ త్వరలో తెరనాథ్ కావాలనే ఆశ చిత్రలోకులకు చాలామందికి ఉంది.



వీనస్‌వారి గుళ్లోపెళ్లిలో సూర్యకళ, రమణారెడ్డి.

సీతారాపథంలో....

శ్రవ్యం

"నాలోని ఆశరాగమంతా
లోలోన అణగారెనే"...

గాఢకంఠం హృదయభారంతో ఒకచల్లని సాయంత్రవేళ — ఆషాఢమేఘాల అంతిమ యాత్రాసమయంలో వీడ్కోలుగా పలికింది. ఆరాగం హిందోళానికి చేరుతగా, అందోళన చెరువుగావుంది. అబాధ ఎందుకో చెప్పకుండా హృదయంలో ప్రతిధ్వనించింది. అస్వర బాధాతరంగిణి పొరలివస్తున్న దిక అడుగులు వడ్డాయి.

తెలియని భయంతో అంబరం, చెట్టు చేమలతో ప్రకృతి, అలల గలగలతో ఒక కోనేరు, నిశ్శబ్దం గడ్డకట్టిన కొండలు— చుట్టూ వున్నాయి. ఎండిపోయిన కొండ జాలు ఒకటి ఆ గాయకుని కంఠనిర్వేదంలా పట్టిపోయివుంది.

ఆ బాధావ్యక్తమూర్తి ఎవరో అని ఉత్సాహముంటే కలయ తిరగగా ఒకచోట నాకు పాటే పాటలో భాగంలా బాధగా ఉన్న అతను కనుపించాడు.

దృశ్యం

పాట అయిపోయింది. పాట అయిపోగానే ఇటో అమ్మాయి వచ్చింది. ఏమిటో ఆ అబ్బాయిని అడిగింది. విశాల కంఠంతో ఆ అబ్బాయి "అతను చిన్నతనంలో ఒక పొరపాటు చేశాడు. అది ఆమె హృదయంలో మాయని గాయమైంది........." ఇలా ఏదో చెప్పబోతున్నాడు.

అలా చెప్పనీయకుండా ఇలా విలేక ఆపేసింది ఆ అమ్మాయి. 'ఏమైనా ఆమె మనస్సు నొప్పించకూడదు!'

ఆడవాళ్ళ స్వార్థం, ఆత్మాభిమానం ఒక్క పాటే మనస్సులో కదులుతున్నమంది. మగనా కేమైనా, ఆడవాళ్ళ ఏ అనంతమైనా వంత కలత రాదని ఆడవాళ్లే అంటారు!

దృశ్య కావ్యం

ఆ స్త్రీజాతి ప్రతినిధి దేవిక. ఆ యువకుడు ఎన్. టి. రామారావు. ఆ మాటలు, అంతకుముందు పాటా అతనివే. సందర్భం, డి. బి. యస్. ప్రొడక్షన్సువారి 'పెండ్లిపిలుపులో' ఒక సన్నివేశం. దర్శకుడు శ్రీ అమంచర్ల శేషగిరిరావు చాకచక్యంతో ఆ దృశ్యం చిత్రీకరిస్తున్నారు. ఇరవై రెండువేల ఖర్చుతో బ్రహ్మాండమయిన సెట్టు మెజస్టిక్ స్టూడియోలో వేశారు. తూర్పు గోదావరి జిల్లా జానపదుల యాసభాషతో డైలాగులు కొన్ని రక్తికట్టేలా చిత్రిస్తున్నారు. కథను విడచి సాముచేయడం చేతకాక, కథని ముందు చక్కగా తీర్చిదిద్దాలనికూడా వెల్లడించారు నిర్మాత డి. బి. యస్. ★

కాలక్షేపం ఖరాకో 'కాలాంతకుడు'

స్వరవ్ ఫిలిమ్స్ వారు నిర్మించిన 'కాలాంతకుడు' 'ది ఇన్‌విజిబుల్ మాన్', 'మిస్టర్ ఎక్స్' చిత్రాల పద్ధతులలో నడచిన ఒక కథకు తెలిగింపు.

శ్రీరామ్, అశోక్, చంద్రకాంత, షకీల కాలక్ మున్నగువారు పాల్గొన్న ఈ 'కాలాంతకుడు' కాలక్షేపానికి మారుపేరు. రచన పాలగుమ్మి పద్మరాజు, పాటలు వడ్డాది, కొసరాజు. సంగీతం దివాకర్. నృత్యం చోప్రా. పాటలు, పాటలబాణీలు సరసంగా ఉన్నాయి. దర్శకత్వం టి. పి. సుందరం.

బ్రెయిన్‌లో బ్రెన్ గన్

ది టైం మెషీన్'

కాలంటూ ఆదికాలానికి కర్తెం ఎంత అపరూపమో, కాలానికి గమ్యం, కాలానికి ధ్యేయం ఏమిటో అంత అవిదితం. కాలం పరిణామంగా పర్యవసించే కర్త, అప్రమేయమూ, ప్రవర్తకమూ, భయంకరమూ అయిన కాలానికి కట్టుకున్న భార్య సర్వప్రకృతిని. కాలంతో ముడిపడ్డది ప్రకృతి భవితవ్యం. ప్రకృతి భవితవ్యమే మానవుడి జాతకమూను.

ఈ సంగతి తార్కికంగా తెలుసుకుని అనుభవంగా అనుభవించుకున్న భావుకుడు, శాస్త్రజ్ఞుడు, చరిత్రకారుడు, తపస్వి శ్రీ హెచ్. జి. వెల్స్. ఆయన కాలజ్ఞానం కేవలం ఊహాగానం కాదు. అవ్యక్తాన్ని వ్యక్తంచేసే కర్త అయిన శాస్త్రం ఆయన నేస్తం. ఆయన ఆలోచనకు మార్గదర్శి. ఆయన పరిశోధనకు సాధన. ఆయన రచనకు ఆధారభూతం. ఆయన జీవితకాలక్షేపం! 'ది టైం మెషీన్' ఆ శాస్త్రవిదుని అమూల్య రచన. ఆయన ఊహాగణిత నివేదిక. దీనిని జార్జిపాల్ అత్యంత సూక్ష్మ దర్శకత్వంలో ప్రదర్శించారు. మెట్రోకలర్ మెరుగులతో మెట్రో గోల్డ్విన్ మేయర్ వారు దీనిని తెరకు అనువదించారు.


ఇప్పటినుంచీ మూడుకోట్ల సంవత్సరాల అవ్యక్త భవితవ్యం కావ్యంలా రచించగలిగే నేర్పు వెల్స్ సంపాదించారు. ఆ కావ్యంలో రసపుష్టికన్న శాస్త్ర దృష్టి ముఖ్యం. కావ్యం వాస్తవాన్ని ప్రకటించగలదా? ప్రకటించకుండా ఉండగలదా? ఈ ప్రశ్నలకు ఇక్కడ స్థానంలేదు. ఇది వైజ్ఞానిక కిరణజన్య సంయోగక్రియలో అరవిచ్చిన కావ్యకుసుమం. కాలంలోకి, అనాగతంలోకి అమాంతం ఒక ఊహాపథవిహారి సశరీరంగా పయనిస్తాడు.

అతడు వెల్స్ నాటివాడు. రెండు ప్రపంచ యుద్ధాలూ దర్శిస్తాడు. 1966 లో అణు ప్రజ్వలనం చూసి మళ్ళీ 'కేవు'లోకి పారిపోతాడు. ఆ అమానుషంనుంచి అపారంగా దూరంగా భావిలోకి పయనిస్తాడు. క్రీ. శ. 802,00 సంవత్సరానికి చేరుకుంటాడు. అక్కడా అమానుషం మానుషం రెండూ ఉంటాయి. చిరంజీవి అమానుషం జీవజర-రుజారహిత, అక్కడి మానుషాన్ని జయించే యత్నంలో మానుషాన్ని అనుభవించలేక పోతాడు. అమానుషం అసురజీవం. మానుషం మనసిచ్చిన మగువ.

మళ్ళీ ప్రస్తుతంలోకి వచ్చేస్తాడు. భవితవ్యం కావ్యం. కనుక కావ్యం



శ్రీ ప్రొడక్షన్స్ వారి అభిమానంలో రేలంగి, యస్. వరలక్ష్మి.



అశ్వరాజ్ వారి 'దీపావళి'లో ఒక దృశ్యం

కాని అనుభూతం కాదు అనుకుంటాడు ప్రస్తుతంతో మచ్చిక అయిన మందకొడి జీవితం చాలనుకుంటాడు. భవితవ్యంలోంచి వెల్స్ నాటి మనిషి మళ్ళీ ఆనాటికి చేరుకుంటాడు. మళ్ళీ తన ముందు గడియారంతో ప్రతి కలిపే తన తండ్రినాటి గడియారాల మధ్యలోకి, ఇంటిగదిలోకి వచ్చి పడతాడు. అతనికి హాయిగా, నిశ్చింతగా చలికాలంలో ఉన్ని రగ్గులా తృప్తిగా ఉంటుంది ప్రస్తుతం.

చిత్రవిచిత్ర కాలచిత్రణ, దర్శకత్వం, చిత్రవిచిత్ర ప్రకాశాలు ప్రేక్షకులమీద కలిగిస్తాయి. ఈ వైజ్ఞానిక కావ్యం కథలా, వైజ్ఞానికంలా యిరువురూ చూడాలి. ఇరువురూ 'ఏకరూ' కాకపోయినా చూడాలి. వైజ్ఞానిక యుగంలో జగంయావత్తూ దోబూచులాడే ఈరోజుల్లో ఈ చిత్రాలు భావప్రేరకాలు. చిత్రనిర్వేద, శోధనాకారకాలు. [illegible] దృశ్యాలు సమర్థంగా సమ్మదంగా ఉన్నాయి.

రాడ్ టేలర్ కాలగమనాగమన ప్రవీణుడుగా సహజంగా నటించాడు. భవితవ్యంలో బాలగా వైవెట్ మిమియక్స్ సెబాస్టియన్ కాబట్ అలాన్ యంగ్ టామ్ హెల్మోర్ నటించారు ★


అతితేలిక! ప్రకాశం! పరిశుభ్రం!
రంగులతో కళకళలాడే గృహపరికరాలు
ఎన్నటికీ పగులని
"అల్కాథిన్"తో
తయారుచేయబడినవి
"అల్కాథిన్" గృహ పరికరాలు మీ గృహానికి విచిత్ర కళను చేకూర్చగలవు. అతి-తేలికగా ఉండే వంటలు బజారులో మీరు కొనుక్కోగల అన్ని వస్తువులను తెచ్చుకోడానికి గట్టిగా వివిధ ఉపయోగపడగలవు ఆకర్షణీయమైన (రమ్యమైన) మేజా పెత్తలు మీ పేటలుకు గీతలు, మరకలు పడకుండా కాపాడగలవు. ప్రత్యేకంగా తయారుచేయబడిన రిఫ్రిజిరేటర్ బాటిల్స్, అమర్చినట్లు రిఫ్రిజిరేటర్లలో చక్కనంగా సరిపోగలవు. నలుచదరంగా వుండే టిఫిన్ బాక్సులను అనేక రకాలుగా ఉపయోగించుకోవచ్చు.
గుర్తుంచుకోండి:
"అల్కాథిన్" పూర్తిగా ఆరోగ్యకరమైనదేగాక నిరపాయమైనది.
"అల్కాథిన్"ను గోరువెచ్చని సబ్బునీళ్ళతో కడగాలి.
పిల్లలకు బెల్టులు, బీడ్స్, ఇతర ఆటవస్తువులు కూడ కలవు
"అల్కాథిన్" ఐ.సి.ఐ. వారి పోలిథీన్
1ST IN THE WORLD IN INDIA
I.C.I. DISCOVERED POLYTHENE, AND I.C.I.'s SUBSIDIARY, THE ALKALI & CHEMICAL CORPORATION OF INDIA LTD., ARE THE FIRST TO MAKE POLYTHENE IN INDIA.
ICI
ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ కలకత్తా బొంబాయి మద్రాసు న్యూ ఢిల్లీ

మహారాజ యోగం

(87-వ పేజీ తరువాయి)

కేస్ విశాఖపట్నం నడిబొడ్డుమీదుగా వెళ్లి పోర్టువారి రోడ్డు చేరుకొంది.

అక్కడ ట్రాఫిక్ అంతా ఆగిపోయింది.

ఇప్పుడు సిటీ బస్సు మూసుకు వెళ్ళిపోలేదు, రోడ్డు సెంటర్లో-చలనం లేకుండా ఉండిపోయింది.

జనం చుట్టూ చేరిపోయేరు. పోలీసులు జనసమూహాన్ని కంట్రోల్ చేస్తూ మధ్య నిలుచున్నారు.

"చక్కలాటి బొట్టెడు"

"నిక్కరు తొడుక్కున్న కుర్రోడు."

"మూకెళ్లాయంపు నిండిపోసాది."

"కాళ్లూ, బస్సులా తోకటోడికి కళ్లుండవు."

"ఎలా పుట్టించేసినాడో"

"అయ్యబ్బాయి సుఖం కూడు, ఎంత కళకళలాడతంది."

"అరంతరం పావు. అందుకే ఆ కళ పోవలేదు" అని ఎవరికి తోచినట్టు వాళ్లు విచారిస్తున్నారు.

సిటీబస్సుకింద పడి నలిగిపోయిన నాగులు జేబులో చిన్న పాకెట్ పుస్తకం దొరికింది.

ఇనస్పెక్టర్ ఆ పుస్తకం రాజా చేతికిచ్చేడు.

పుస్తకంమీద రాజా పేరు, మెస్సు అడ్రస్ ఉన్నాయి.

ఇనస్పెక్టర్ నాగుల్ని చూపుతూ "ఈ అబ్బాయి మీ కేమౌతాడు" అని అడుగుతున్నాడు.

అవును!

ఏమౌతాడు!!

రాజా పుస్తకం తెరచి చూసేడు. దాని నిండా గజిబిజిగా ఏవేవో అక్షరాలు; చేపలు, మాంసం, దుంపలు, కోళ్ళు, టమొటాలు, గుడ్లు, పాలవాడికి, సిగరెట్టు టిన్నులు, బంగాళా కిల్లీలు, మెస్సుకోసం కొన్న ప్రతివస్తువూ వివరంగా రాశాడు నాగులు.

చిట్టచివరి అట్టమీద మాత్రం "మహా యోగం" అని నాగులు స్వయంగా రాసుకొన్న అక్షరాలు స్పష్టంగా కనుపిస్తోన్నయ్— నాగులు తనంతట తానే మెస్సుకి రావడం; వచ్చిన నాలుగు రోజుల్లో, మెస్సుజీవితానికే గాక తమ జీవితాలను సయితం పూల పందిరలా అల్లుకుపోవడం, యింతలోనే— మళ్ళీ తనంతట తానే మెస్సు వదలిపెట్టి ఇలా పోవడం! ఏమిటిదికి అర్థం కాలే దెవరికీను.


నాగులుమీద నాగరాజు పడగవిప్పి గొడుగు పట్టిన, ఆనాటిదృశ్యం రాజా కనులముందు మెరిసింది.

"నాగులు మనమధ్యకు మెరుపులా వచ్చేడు మెరుపులాగే వెళిపోయేడు" అన్నాడు గాద్గదికంగా."

పుస్తకం అందుకొంటూ మన మెస్సుకి వాడు రాకపోయినా బాగుండును. ఇప్పుడు మన జీవితం మెస్సుచేసి వెళ్ళిపోయేడు" అన్నాడు శాస్త్రి.

అవును;

జీవితమే ఒక మెస్సు!— ★



చిత్రకారుడు—శ్రీ ఎస్. సోమశేఖర శర్మ (అదవాని)

న్యూఢిల్లీ లేఖ

(11-వ పేజీ తరువాయి)

విస్తృతంగా కలిస్తున్నారు. ఇవి ఇతర భాషలవారికి లేవు. ఒక్కమాటలో చెప్పాలంటే హిందీ మాట్లాడే ఉత్తరప్రదేశ్, బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు తక్కిన రాష్ట్రాలు చెల్లించే పన్నుల రాబడి మీద తమ నిరుద్యోగం నిర్మూలించుకుంటున్నాయన్నమాట!! అటువంటప్పుడు తక్కిన రాష్ట్రాలలో హిందీ వ్యతిరేక భావాలు ఉండడంలో ఆశ్చర్యం ఏముంది?

ఈ హిందీ వ్యామోహంవల్ల ఫలితం ఏమిటి? ఈ విధానం ఎందుకు దారితీసుంది? తక్కిన రాష్ట్రాలన్నీ తమ ప్రాంతీయభాషను అధికారభాషగా చేసుకున్నారు.

అచిరకాలంలో కేంద్రంలో జరిగే అఖిల భారత సమావేశాలన్నీ ఐక్యరాజ్యసమితి సమావేశాలుగా తయారుకానున్నాయి. ఎవరి ప్రాంతీయభాష వారు మాట్లాడగా, దుబాసీలు కూడా అవసరమౌతారు. ఇంగ్లీషును రద్దుచేయడంద్వారా భారత ప్రభుత్వం ఇక ఒక అనువాదకుల పటాలాన్ని తయారు చేయవలసిఉంది. తర్జుమాల తర్జనభర్జనతో సరిపోతుంది ప్రభుత్వానికి. చతుర్థ పంచవర్ష ప్రణాళికకు ఇక వేరే పథకాలు అనవసరం. హిందీవల్ల అనేకులకు పని దొరుకుతుంది.

* * *

అధికమైన పొదుపు పద్ధతుల కన్న ఆదర్శవాదానికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం మనకు ఆచారమైపోయింది. ఇది ప్రభుత్వోద్యోగులు ధరించే యూనిఫారమ్ దుస్తులను తిలకిస్తే తెలుస్తుంది. రెట్టింపు ధరలు, సగం మన్నిక, ముడతలుపడి వుండడం ఖాదీ లక్షణాలు. అయినా మిల్లుగుడ్డలు పనికిరావనీ ప్రభుత్వోద్యోగులు ఖాదీయే ధరించాలనీ నిబంధనలు వచ్చాయి. ఎయిర్ కండిషన్డ్ పెట్టెలలో ప్రయాణించేవారికి ఖాదీ దుప్పట్లు ఉపయోగించాలని మరో నిబంధన. టూరిస్టు జట్టుల ప్రయాణాల రద్దీ పెంచడానికి మరో యాత్రికాల సరికొత్త ఎయిర్ కండిషన్ కారులు దిగుమతి అవుతున్నాయి. 1959 లో యాత్రికార్లు అలాగే దిగుమతి అయాయి. మరికొన్ని అమెరికన్ కారులు గవర్నర్లుగా ఉన్న కాంగ్రెసువారి కోసం రప్పింపబడుతున్నాయి.

* * *

అరువేల అయిదువందలకు 'జనతా కార్లు' ను మార్కెట్లో విక్రయించే వీలు ఎంతవరకు వుందో పరిశీలించడానికి ఒక విదేశీయుడు కూడా ఉండే త్రిసభ్య సాంకేతిక సంఘం ఒకటి ఏర్పాటు కాగలదని తెలుస్తున్నది. అది వీలు అయ్యేపక్షంలో ఈ తయారీకి కావలసిన 10 కోట్లు ఎలా రాబట్టాలో కూడా ఈ సంఘం సూచిస్తుంది. దీనివల్ల 5 కోట్లు విదేశీ మారకంలో ఖర్చు కాకుండా మిగులుతాయని కూడా అంచనా. ★

చదరంగం:

అనాలోచితమైన ఎత్తులు ఆటకు అనర్థం

అనాలోచితమైన ఎత్తులవల్ల ఆటలో అనుకూలమైన స్థితి పోవడమే కాదు ఓటమి చెందడం కూడా సంభవం. ఇందుకు ఈ పర్యాయం సమీక్షించిన ఆట తార్కాణం. ఈ పోటీలో పాల్గొన్న ఇద్దరు ఆటగాళ్ళూ విద్యార్థులే. ఎత్తులకు పైఎత్తులు బాగా ఆలోచించిన మీదటనే వేయడం వారి అభివృద్ధికి దోహదమిస్తుంది.

ఈ పోటీ ఇటీవల మద్రాసులో జరిగిన కస్తూరి కప్ టూర్నమెంటులోనిది.

తెలుపు—ఎ. వి. సుందరం (మద్రాసు లయోలా కళాశాల విద్యార్థి). నలుపు ఎస్. వేణుగోపాల్ (ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థి; ఆంధ్ర విద్యార్థుల ఛాంపియన్‌షిప్ గెలిచినవాడు).

ఈ పోటీ సాగిన క్రమం ఇది:

ఫ్రెంచి రక్షణ పద్ధతి

1. బ-రా 4; బ-రా 3.
2. బ-మ 4; బ-మ 4.
3. గు-మశ 3; బ-మశ 4 (అ)
4. గు-శ 3; మ-గు 3? (ఆ)
5. బ × మబ; శబ × మబ.
6. శ-గు 5 షా; గు-మ 2 (ఇ)
7. బ × బ (ఈ); మ × బ షా.
8. గు-రా 2; శ-గు 5 షా.
9. శ-మ 2; శ-శ 4.
10. 0-0 (రాజు వైపు కోట) మ-మగు 3
11. శ × గుషా; శ × శ.
12. బ-మగు 3? (ఉ); గు-శ 3.
13. గు-గు 3? (ఊ); 0-0 (రాజువైపు కోట)
14. శ-శ 1; మఏ-మ 1.
15. బ-మఏ 4; బ-మఏ 4.
16. శ-గు 2; శ-శ 3.
17. మ-మ 3; బ-రా ఏ 3 (ఋ).
18. గు-రా 5; గు-మ 4.
19. గు × శ; మ × గు.
20. గు-రా 2 (ౠ); రాఏ-రా 1.
21. మఏ-మ 1; గు-రా 6? (ఎ)
22. బ × గు; ఏ × రాబ.
23. మ-శ 4? (ఏ); ఏ × గు 1.
24. మ × శబషా (ఒ); రా-ఏ 1.
25. మ-శ 3; మ × మ.
26. ఏ × మ; ఏ × శబ.
27. శ-ఏ 1; బ-మ 6 తెరచిరాజు.
28. రా-శ 1; బ-మ 7.
29. రా-రా 2; రా-గు 1.
30. బ-ఏ 4; శ-గు 5.
31. బ-గు 3; ఏ-శ 3.
32. శ-గు 2? (ఓ); ఏ-రా 1 షా.

ఏనుగు పోగొట్టుకున్న తరువాత కొన్ని ఎత్తులకు తెల్ల బలం ఓటమి అంగీకరించినది.

(అ) 3—శ-గు 5. 4. బ-రా 5; బ-మశ 4. 5. బ-మ ఏ 3; శ-ఏ 4. 6. బ-మగు 4. ఇది సాధారణమైన పద్ధతి.

(ఆ) ఈ ఎత్తు మూలంగా తెల్ల బలం ఒక బంటును పోగొట్టుకుంటుంది.

(ఇ) 6. శ-మ 2 ఇంతకన్న మంచిది.

(ఈ) 7. గు × మబ అయితే తెలుపు ఆట గొప్పగా ఉండేది.

7. బ × బ; బ × గు 8. బ × గుషా తో నలుపు ఆట పోతుంది.

(ఉ) ఇంకా తెలుపుదే పైచేయి. నల్ల బలం 'ఓపెనింగు' తప్పుగా ఆడి బంటు పోగొట్టుకొనే స్థితిలో ఉన్నది. అయినా ఆ బంటు తీసుకోనడానికి తెలుపు ఇష్టపడడం లేదు!

(ఊ) మరొక అనాలోచితమైన ఎత్తు. 13. శ-శ 1 అయితే కూడా నలుపు మంత్రి బంటు పోతుంది.

(ఋ) గు-గు 5 ఎత్తు పడకుండా చేయడం అవసరం.

(ౠ) 20. శ × మబ; గు-గు 5. తో తెలుపు శకటు పోతుంది.

(ఎ) నిరర్థకంగా ఒక బంటును చంపుకొనడం.

(ఏ) 23. మ × ఏ!; బ × మ. 24. ఏ × ఏషాతో కొలది ఎత్తులలో నలుపు ఆట పోతుంది.

23. మ × ఏ; బ-మ 6. 24. గు-మ 4. బ × శబ. 25. ఏ-మ 2; మ-మ 4. 26. రా-ఏ1;—27. మ-మశ3;—28. గు-శ3; అయితే తెలుపు ఆట చాలాబాగా ఉండేది.

అక్కడక్కడ చక్కటి ఎత్తులు వేసినా తెలుపు వరుసగా పొరపాటుగా ఆడి ఓటమి చెందినది.

(ఒ) 24. మ × ఏ?; బ-మ 6 (తెరచి రాజు) అయితే తెలుపు మంత్రి పోతుంది.

(ఓ) 32. ఏ (3)-శ1; ఏ-రా1 షా. 33. రా మ 3; ఏ-రా 3. 34. ఏ (శ1) × ఏ; బ × ఏ = మంత్రి. 35. ఏ × మ; ఏ × ఏ కూడా లాభం లేదు.

—బాగంటి బాపిరాజు

ఉపాధ్యాయుడు—భూగోళం పెద్దదా, చిన్నదా?

గోపీ— పెద్దదే నండి

ఉపా— దాని చుట్టూ తిరిగి రాగలవా?

గోపీ— రాలే నండి.


ఉపా— కారణం చెప్పు.

గోపీ— చిన్న నా కాలు బెణికిందండి.

—బి. రఘురామి రెడ్డి (గురిజాల)

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

గళ్ల నుడికట్టు-15



అడ్డము

(1) సామ్యము.
(3) ప్రేరితము అయిన వానిలో కళేబరము.
(5) అది ఒక తడత కుంభకు పడకండి.
(7) కరణం ముందు ప్రత్యయం కలిపి విభాగం చెయ్యాలి.
(9) గద్దపాం.
* (12) నాగుల చవితిలో స్త్రీ.
(13) ఇది చిన్న తర్వాత ద్వీపం.
(15) తువ్వాళ్ళ చేరములో దాచిన డబ్బు.
(17) దాడి గుణం ఏమిటి?
(19) నాదస్వరం ఊరిలోనే ఉన్నా మరకా!
(20) తీగలలో చిక్కుకున్న ఉత్తమాంగము.
(21) చిన్న.
(23) ఆకలి మిక్కిలి సంపదలో తెలియాలి మరి.
(25) మాట, నీరు నుండి మెచ్చు తృప్తి.
(28) కన్నడు మిక్కిలి గుణం కలవాడు.
(30) ఏమి, దాయి!
(31) నిప్పుకోసం వాకే రాయి వినరు.
(34) ఆ సంతోషము మాకు.
(38) కష్టము.
(39) రెండుకై తులా నాశిన్యం.
(40) తల్లక్రిందు అయిన శరీరం—ఆకను ముందు ఉంటాడా!

నిలువు

(1) అర్థంలోని గమనం!
(2) ఇవాలిట—కొన్ని కోట్ల ఉదయం కోటలో కనుపిస్తుంది.
(3) యుద్ధం ఉన్న ప్రదేశము.
(4) పరవా.
(5) తర్వాత!
(6) తడిగల నేల.
* (7) ఒక్కొక్క దానితో సమానము.
(8) కాలు కాని కాలు.
(10) ఈగ మకాంలో నా చెరువులు తీరుస్తుంది.
(11) సంకలితము.
(12) కొత్తగా ప్రారంభం చేసిన పదము.
(14) విరిగిన తుత్తు.
(15) కడపటి చక్కలో...
(16) తిరగబడినతో తెలియబడినది.
(17) తొక్క తొక్క మాట అభ్యుంటా!
(18) కలగాపులగమైన సముదాయము.
(22) మాణిక్యములో సంతు.
(24) ప్రాణికది—అంటే పూయబడినది అని అర్థము.
(26) సుత్తము, రూపాంతరము.
(27) —తెన్నులు.
(29) తిప్పి వేసిన సుందరి కాదు.
(30) ప్రతము.
(32) ఎండిన కొబ్బరి.
(33) కనుక, ఒక చిన్న గది ఇస్త్రీ కోపం.
(34) అసలట తరువాత!
(35) తాడిచెట్టు.
(36) చిక్కు.
(37) తెలుసూ పడితే చెట్టు తొలగుతుంది.


ఆధారాల పోటీ

గళ్ళ నుడికట్టు—15 లో 7 నిలువు మాటను, 12 అడ్డం మాటను మేము ఇచ్చిన ఆధారాల కన్నా ఉత్తమమైనవి పంపేవారికి మా కలం బహుమతిఇస్తాము. ఆధారాలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ ఆగస్టు 27, 1960.

గొలుసుకట్టు జవాబులు

(అ) తెగలు; (ఆ) ఆగడాలు; (ఇ) పున్నమి; (ఈ) ప్రదేశం; (ఉ) అంటు; (ఊ) బిందెలు; (ఎ) గేహము; (ఏ) మనుకలు; (ఐ) అందెలు; (ఒ) వెలుగు; (ఓ) కవల పిల్లలు; (ఔ) విధుండు; (అం) బావుడు; (అః) వెనలు; (క) గొల్ల; (ఖ) కలకండ; (గ) దొల్లలు; (ఘ) నృప పుత్రులు; (చ) గొలుసు; (ఛ) పదిరు; (జ) మలుంగు; (ఝ) ముగచే; (ట) జారసాల; (ఠ) వాడి; (డ) సందేశము; (ఢ) భావి విషయం; (ణ) కలం; (త) ఉదురు; (థ) తెన్నులు; (ద) గువ్వ; (ధ) పాలెము; (న) లెస్స.

"తెలుగదేల యన్న దేశంబు తెలుగు, ఏను తెలుగు వల్లభుండ తెలుగొకండ, యెల్ల నృపులు గొలువ నెరుగవే బాసాడి దేశభాషలందు తెలుగు లెస్స."



పొట్టి కథలు

ఇంటియజమాని తలుపు తాళంవేసిపొరుగూరికి వెళ్ళాడు. ఒకరాత్రివేళ ఒక దొంగవచ్చి మారు తాళంచెవితో తలుపు తియడానికి ప్రయత్నిస్తూన్నాడు.

అంతలో ఒక పోలీసు కానిస్టేబుల్ అక్కడికి వచ్చి "ఏం చేస్తున్నావు, అబ్బీ" అని ప్రశ్నించాడు.

దొంగ—తాళం చెవి ఒకటి దొరికిందండి. ఈ కప్పకు సరిపోతుందేమో చూసి ఇంటివారికి ఇచ్చి పోదామని వచ్చానండి.

—బి. రఘురామిరెడ్డి (గురిజాల)

* * *

ఆమె—ఏమండి, ఇంకా ఆఫీసుకు వెళ్ళరేమీ?

అతడు—నీకు తెలియదా ఏమిటీ ఇంకా! మా క్రింద ప్రభుత్వోద్యోగులం అంతా కలిసి ఈవేళనుంచి సమ్మె చేస్తున్నాం.

ఆమె—ఎందుకో?

అతడు—జీతం పెంచాలని.

ఆమె—అవసరమే కానీ, సమ్మె చేస్తే ఏమాత్రం పెంచుతారండీ?

అతడు—ఇంకో పదో, పదిహేనో పెంచుతారు.

ఆమె—ఇంతేకదా! ఈ మాత్రానికి ఈ సమ్మె ఎందుకు, ఉద్యోగం పోవడమెందుకు? నెలకు పదో పదిహేనో పంపమని మా నాన్నకు రాయండి వెంటనే.

అతడు—గవర్నమెంటు ఇవ్వాల్సిన దాన్ని మీ నాన్న దగ్గర వసూలు చేయడం ఎందుకే పిచ్చిదానా?

ఆమె—ఆయనకే లాభం కదాండి.

అతడు—ఎలా?

ఆమె—రేపు మీ ఉద్యోగం పోతే మన అందరినీ పోషించడం కన్న ఈ మాత్రం పంపడమే మేలుకదా!

—గోటేటి సీతామహాలక్ష్మి (బొంబాయి.)


* * *

ఉపాధ్యాయుడు—'సర్ప' ఏ లింగంరా?

విద్యార్థి—చూస్తే గాని చెప్పలేమండి.

—జి. వి. ఎస్. రామారావు (చోడవరం)

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd,. by S. Radha Krishna at The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1 Editor S. Sambhu Prasad



రోజంతా తాజాగా ఉండుటకు
పాండ్స్
డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్
వాడండి!
రోజూ స్నానానంతరము
తేలికైన పరిమళముగల
పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్
ఒళ్లంతా జల్లుకోండి. అది
చెమటను పీలుస్తుంది మరియు
మిమ్మల్ని రోజంతా హాయిగా,
తాజాగా ఉండేలా ఉంచుతుంది!
ప్రపంచమంతటా సౌందర్యవతులు
దీనినే ఎన్నుకొంటారు
POND'S
DREAMFLOWER TALC
DREAMFLOWER TALC
చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఏ. లో సంస్థాపితము)


మీకు క్యాడ్‌బరీస్‌తోగల సంబంధం



"తల్లికి రోజల్లా తీరిక వుండదు —
వంటచేయడం, ఇంట్లోకి కావలసిన
సరకులు కొనుక్కోవడం, పిల్లలను
సమర్థించుకోవడం—ఒకటేమిటి వేళకు
భోంచేయ వీలుండదు నాకు. ఆకలివేసి
అలసిపోతూ వుండేదాన్ని ఇంక దారితో
చక రెండు క్యాడ్‌బరీస్ చాక్‌లెట్
ప్యాకెట్‌లను దగ్గిరుంచుకో నారంభించాను.
అవి భోజన వేళల మధ్య నిజంగా
సంతృప్తి కరమైన ఆహారమే—
పిల్లలకు మరీ యిష్టం కూడాను!"

క్యాడ్‌బరీస్ చాక్‌లెట్ – మిఠాయిని మించినది – ఆహారము





క్యాడ్‌బరీ అనగా శ్రేష్ఠమైనది